

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 123 పేజీలు: 12 వెల: 8.00


నేడు మళ్లీ జైలుకు వెళ్లనున్న కేజ్రీవాల్ 9లో

రెండు బస్సులు ఢీ: ముగ్గురు దుర్మరణం

## అధికార పార్టీ, విపక్ష కూటమి
# సమ ఉజ్జీ పోటీ!

### స్పష్టత ఇవ్వని ఎగ్జిట్ పోల్స్

వైఎస్సార్సీకి కొన్ని సంస్థలు అగ్రస్థానం ఇస్తే, టిడిపి కూటమికి మెజారిటీ మరికొన్ని

మహిళా ఓట్లు అధికశాతం అధికార పార్టీకే పడ్డాయంటున్న ఎగ్జిట్ పోల్స్

విపక్షంలో చంద్రబాబు, పవన్ గెలుపు ఖాయం

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఫలితాలపై ముందస్తు అంచనాలు (ఎగ్జిట్‌ఫోల్స్) వెలవడ్డాయి. ఈ ఫలితాలు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోరు నువ్వా? నేనా ! అన్నట్లుగా సాగినట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసాయి. ఈ ఉత్కంఠ పోరులో మేజార్టీ అంచనా సంస్థలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీ పార్టీ అధికారంలోకి వస్తుందని అభిప్రాయ పడ్డాయి. మరి కొన్ని సంస్థలు ఎన్డీఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి పూర్తి అవకాశాలున్నట్లు వెల్లడించాయి. మేజారిటీ సంస్థలు ఈ ఎన్నికల్లో 52 నుంచి 56 శాతం >>2

| సంస్థ | వైఎస్సార్సీ | విపక్ష కూటమి |
|---|---|---|
| ఆపరేషన్ చాణక్య | 95-102 | 64-68 |
| చాణక్య పార్థదాస్ | 110-120 | 55-65 |
| పోల్ స్ట్రాటజీ గ్రూప్ | 115-125 | 50- 60 |
| జన్‌మత్ | 95-103 | 67-75 |
| ఎబిపి-సీ ఓటరు | 97-108 | 67- 78 |
| పయనీర్ సంస్థ | 31 | 144 |
| పీపుల్స్ పల్స్ | 45- 60 | 111-135 |

# లోక్‌సభకు మళ్లీ ఎన్డీయె!

బిజెపి ప్లస్ 350-390
ఇండియా కూటమి 120-160
ఇతరులు 40-50

### మూడోసారి మోడీయే ప్రధాని అంటున్న ఎగ్జిట్ పోల్స్

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశవ్యాప్తంగా ఏడుదశల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీల బలాబలాలపై అంతర్జాతీయ స్థాయిలో అంచనాలుపెరిగిపోయాయి. ప్రపంచ దేశాలు కూడా ఈసారి భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలపై ఎక్కువ ఆసక్తిచూపించాయి. పొరుగుననే ఉన్న పాకిస్తాన్‌నుంచి చైనా, రష్యా, అమెరికా వంటి అగ్రరాజ్యాలు భారత్‌లో ఎన్నికలపై తమతమ సొంత అంచనాలు కూడా వెల్లడించాయి. ఇక భారత్‌లో అయితే ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఏడో విడత పోలింగ్ ముగిసిన ఆరు గంటల తర్వాత నుంచే >>2

## ముగిసిన 'ధ్యానయోగం'

### తిరిగి ఢిల్లీ వెళ్లిన ప్రధాని



శనివారం కన్యాకుమారిలోని వివేకానంద విగ్రహం సమీపంలో ప్రధాని మోడీ

**కన్యాకుమారి, జూన్ 1:** సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రధాని మోడీ ప్రతిసారి నిర్వహించే ధ్యానముద్రను ఈసారి కన్యాకుమారిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. 45 గంటల దీక్షను విరమించిన మోడీ ఢిల్లీకి తిరుగుపయనం అయ్యారు. 30వ తేదీనుంచి మూడురోజుల పాటు అంటే 45 గంటలపాటు ధ్యానమండపంలోనే గడి పారు. ధ్యానంతర్వాత ప్రధాని వివేకానంద మెమోరియల్‌వద్ద >>2

# మళ్లీ విజయం మనదే

### అధికారం చేపడతాం: సిఎం జగన్ ఆశాభావం



విదేశాలనుంచి తిరిగి వచ్చిన సిఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలు మనపై అత్యంత విశ్వసతనీయ తను చూపించారని, కచ్చితంగా భారీ మేజార్టీతో అధికారాన్ని చేజిక్కించుకుంటామని సిఎం జగన్ వ్యాఖ్యానించారు, సిఎం జగన్ శనివారం రాత్రి అందుబాటులో ఉన్న మంత్రులు, కీలకనేతలతో సమావేశమయ్యారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలపై ఆయన స్పందిస్తూ ఎవ్వరి అంచనాలు వారివన్నారు. మన అంచనా మనది. మేజార్టీ సంస్థలు మన గెలుపును ఖాయం చేసిన నేపథ్యంలో మనం భారీ విజయంపై పెట్టుకున్న నమ్మకం ఒమ్ముకాదన్నారు. గత ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పిన దాని కన్నా అనుహ్యంగా సీట్లు సాధించామన్నారు. మూడు పార్టీలు కలిసికట్టుగా వచ్చినా ప్రజలు మనవైపు నిలిచారంటే, అంతకన్నా ఏమీ కావాలన్నారు. 2019లో 151 అసెంబ్లీ సీట్లు, 22 ఎంపి సీట్లు గెలిచామన్నారు. ఈ సారి అంతకంటే ఎక్కువ సీట్లే గెలుస్తామన్నారు. ఫలితాల తరువాత దేశం మొత్తం మన వైపు చూస్తుందన్నారు. ఏ అంచనా సంస్థ ఊహాకు అందని సీట్లు మనకు వస్తున్నాయి. వచ్చే అయిదేళ్లలో మనం ఇంత కన్నా ప్రజలకు మనం మేలు చేస్తామన్నారు. చంద్రబాబులో ఓటమి భయం పట్టుకుందన్నారు. ఉద్దేశపూర్వకం హింసాత్మక ఘటనలను ప్రోత్స హిస్తున్నాడన్నారు. ఎన్నికల ప్రచార సమయం లోను ఆయన హింసను ప్రేరేపించారన్నారు. అధికారం కోసం ఎంతగా చంద్రబాబు, పవన్ ఆరాట పడుతున్నారో ప్రజలు గ్రహించారన్నారు. ప్రజలకు సంక్షేమపథకాలు వర్తించకుండా చంద్రబాబు చేయాలను కున్నాడన్నారు. న్యాయస్థానం ఆయన ప్రయత్నాలను అడ్డుకుందన్నారు. గత అయి >>2

# డయేరియాతో విలవిల



సిపిఎం కార్యాలయంలో డయేరియా బాధితుల శిబిరం

రోజురోజుకు పెరుగుతున్న బాధితులు

ఇప్పటికే 12 మంది మృతి

అధికారులు తగినట్లుగా స్పందించాలి: చంద్రబాబు

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో డయేరియా ముదురు తుంది. కలుషిత నీటి తాగడం వలన ఈ పరిస్థితి తలెత్తిన నేపథ్యంలో సమస్య పరిష్కారం దిశలో ప్రజారోగ్యశాఖ తగిన రీతిలో స్పందించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. విజయవాడ నగరంలో మొగల్రాజపురం, సున్నపుబట్టీల ప్రాంతంలో అయిదురోజులకు పైగా డయేరియా సమస్య తలెత్తింది. ఈ ప్రాంతానికి కుళాయి పైపుల్లో వచ్చిన నీరు తాగిన వారంతా అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 150 మంది వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడ్డారు. వీరికి ఆస్పత్రుల్లో చికిత్స అందుతుంది. ఈ ప్రాంతంలో తొమ్మిది మంది డయే రియా సమస్యతో మృతి చెందినట్లు నివాశితులు స్పష్టం చేసారు. అయితే వారు డయేరియా కారణంగా మృతి చెందలేదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఖండించారు. ఈ పరిణామాల నడుమ కలుషిత నీటిని తాగి ఇతర ప్రాంతాల వారు అస్వస్థతకు గురై ఆస్పత్రులు పాలవుతున్నారు.
వందల సంఖ్యలో డయేరియా బాధితులు రోజు, రోజుకు గుర్తింపులోకివస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ క్యాంపులు నిర్వహిస్తున్నా, బాధితులు ఆస్పత్రిలో చేరాల్సిన పరిస్థితులే అధి కంగా ఉన్నాయి. ఇక ప్రజారోగ్య శాఖ డయేరియా

## కొత్త వైద్య కళాశాలల్లో 380 పోస్టులకు ఓకే

### ఆయా కాలేజీలకు జారీ అయిన ఆదేశాలు

**విజయవాడ, జూన్1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కొత్త వైద్య కళాశాలల్లోని 21 విభాగాలకు 380 పోస్టులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ కానున్నది. ఏపీ వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అన్ని వైద్యకళాశాలకు ఈ విషయమపై ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రంలో 17 కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేసే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వీటిలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో మచిలీపట్టణం, నంద్యాల, ఏలూరు, రాజమండ్రి, విజయనగరం వైద్య కళా శాలలను ప్రారంభించారు.
2024-25 విద్యా సంవత్సరంలో పాడేరు, పులివెందుల, మదనపల్లె, మార్కాపురం ఆదోని కళాశాలలను ప్రారంభిస్తాయి. కళాశాలకు 222, బోధన ఆస్పత్రికి 484 చొప్పున గతంలోనే కొత్త పోస్టులను మంజూరు చేసారు. నేషనల్ మెడికల్ కమీషన్(ఎన్‌ఎంసీ) నిబంధనలకు అనుగుణంగా వైద్యులు, టీచింగ్ ఫ్యాక్టలీ అందుబాటులో ఉంచడంలో భాగంగా తాజాగా మరో 380 పోస్టులను మంజూరు చేసారు.
60 ప్రొపెసర్, 85 అసోషియేట్ ప్రొపెసర్, 75 అసిస్టెంట్ ప్రొపెసర్, 160 ఎస్ఆర్/ట్యూటర్ పోస్టులకు కొత్తగా మంజూరు చేసిన వాటిలో ఉన్నాయి. 2025-25 విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తున్న వైద్య కళాశాలల్లో పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా 130మంది ట్యూటర్, 37 మంది అసిస్టెంట్ ప్రొపెసెర్‌లకు డైరెక్టర్ ఆఫ్ మెడికలన ఎడ్యుకేషన్ (డీఎంఈ) నియామక ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటికే నూతన వైద్య కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బందిని నియమించారు,

## 3,4,5 తేదీల్లో మద్యం దుకాణాలు బంద్

**విజయవాడ, జూన్1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ నెల 3,4,5 తేదిలో మద్యం దుకాణాలను బంద్ చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మూడు రోజు మద్యం బార్‌లు కుడా మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేందుకు. అల్లర్లు చెలరేగకుండా ముందు జాగ్రత్త చర్యగా మూడు రోజుల పాటు లిక్కరు షాపులను బంద్ చేస్తున్నట్లు డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తాకుడా ఒక ప్రకటనల్లో స్పష్టం చేసారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అందువలన అవాంఛ నీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఓట్లు లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటనలో వివరించారు. అదే విధంగా హోటళ్ళు, లాడ్జిలలో తనిఖీలు చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని జిల్లాలకు చెందిన పోలీసు యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసామన్నారు. తప్పుడు ప్రచారం వ్యాప్తికాకుండా సోషల్ మీడి యాపై నిఘా పెట్టామన్నారు. తప్పుడు సమా చారం వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించామన్నారు.



## విచారణలో ఉన్న వివేకా హత్యకేసుపై వ్యాఖ్య తగదు

### - ఎబి వెంకటేశ్వర రావు

**విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వివేకానందరెడ్డి హత్య కేసు ఇంకా న్యాయస్థానంలో నడుస్తున్నందున తాను మాట్లాడటం సరి కాదని సీనియర్ మాజీ ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆయన ఈ అంశంపై కోర్టు విచారణదశలో సూచనలు చేయడం సరికాదన్నారు. ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాలు చాలా కీలకమన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసులో అన్ని కోణాల్లో శోదించాలని తాను ఆదేశించానన్నారు. అన్ని రకాల సాక్ష్యాలు సేకరించాలని దర్యాప్తు అధికారులకు తెలిపానన్నారు. అప్పుడగు అన్ని రకాల సాక్ష్యాలు అధికారులు పూర్తి ఆధారాలు సేకరించలేదన్నారు. ఇక్కడో విషయం స్పష్టం చేయాలన్నారు. >>2

# ఏడోవిడతలో బెంగాల్ ఉద్రిక్తం



చెరువులోకి వివిపాట్, ఇవిఎంలు

ఎఐఎస్ఎఫ్ కార్యకర్తలపై దాడులు

**కోల్‌కత్తా, జూన్ 1:** సార్వత్రిక ఎన్నికల్లో చిట్టచివరి విడత ఎన్నికలు బెంగాల్‌లో ఉద్రిక్తతలు, ఘర్షణలమధ్య ముగిసాయి. వివిధ ప్రాంతాల్లో జరిగిన అల్లర్లు, దాడుల్లో పలువురు గాయపడినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారు. మొత్తం 140కిపైగా ఫిర్యాదులు అందాయని ఎన్నికల అధికారులు ప్రకటించారు. 1.63 కోట్లమంది ఓటర్లు ఏడో విడత పోలింగ్‌లో ఓటుహక్కు కోసం బారులు తీరి నిలుచున్నారు. కోల్‌కత్తా, ముర్షిదా బాద్ ప్రాంతాల్లో నాటు బాంబులను పోలీసులు రికవరీచేసారు. తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గాలకు శనివారం జరిగిన పోలింగ్ మొత్తం ఘర్షణల మయంగా మారింది. శాతులియా ప్రాంతంలో ఐఎస్ఎఫ్, సిపిఎం మద్దతుదారుల మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగింది.
భంగార్, జాదవ్‌పూర్ నియోజకవర్గంలో పలుచోట్ల ఈ దాడులు జరిగాయి. కొన్ని చోట్ల అయితే ఇవిఎం, వివిపాట్ మెషిన్లను ఎత్తుకెళ్లి సమీపంలోని చెరువులో పడేసారు. దక్షిణ 24 పరగణాల జిల్లాల్లోని కుల్తాలిలో కోపోద్రిక్తులైన అల్లరిమూకలు పోలింగ్‌కేంద్రంలోకి వెళ్లి మొత్తం ఇవిఎం, వివిపాట్‌లను ఎత్తుకుపోయారు. కొందరు పోలింగ్ ఏజెంట్లను బూత్‌లోకి అనుమతించకపోవడంతో స్థానికులు కోపోద్రిక్తులయ్యారు. దీనితో ఇవిఎం, వివిపాట్‌లను పీకేసి పట్టుకుపోయి చెరువులో పడేసారు. శనివారం ఉదయం 6.40 గంటలకు రిజర్వు వివిఎంలు, పేపర్లు కూడా అల్లరి మాబ్ పట్టుకుపోయారు. బేనిమాధవ్‌పూర్ >>2

## ఎగ్జిట్‌పోల్స్ చర్చల్లో పాల్గొంటాం

### - ఇండియా కూటమి నేతల నిర్ణయం

9లో



శనివారం అస్వస్థతకు గురైన కార్మికులను హాస్పిటల్‌లో పరామర్శిస్తున్న ఎంపి గురుమూర్తి

# అల్యూమినియం ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్

30 మంది కార్మికులకు తీవ్ర అస్వస్థత

బాధితులను పరామర్శించిన ఎంపి గురుమూర్తి

**ఏర్పేడు, జూన్ 1 ప్రభాతవార్త:** కర్మాగార యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా గ్యాస్‌లీక్ అయి ప్రమాదం చోటు చేసుకుంది 30మంది కార్మికులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన తిరుపతి జిల్లా ఏర్పేడు- వెంకటగిరి రహదారిలోని రాజులపాళ్యం వద్ద శనివారం చోటు చేసుకుంది. ఏర్పేడు సిఐ శ్రీరామ శ్రీనివాస్ కథనం మేరకు సిఎంఆర్ అల్యూమినియం కర్మాగారంలో గ్యాస్ లీక్ కారణంగా 30మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు, అస్వస్థతకు గురైన వారిని చికిత్స నిమిత్తం విమానాశ్రయం సమీపంలోని బాలాజి హాస్పిటల్‌కి తరలించినట్లు ఆయన తెలిపారు. ప్రమాదానికిగల కారణాలను అన్వేషిస్తున్నట్లు తెలి >>2

02-6pg2exHMNWJQE.qxd:02-6pg2exHMNWJQE.qxd 01/01/01 8:13 AM Page 1





శనివారం గన్నవరం విమానాశ్రయంలో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# లోక్‌సభకు మళ్లీ ఎన్డీయె!

>> ఎగ్జిట్ పోల్ సర్వేలు ఒక్కసారిగా తెరపైకి వచ్చాయి. సుమారు పదినుంచి 15కిపైగా సర్వేసంస్థలు తమతమ సర్వేల వివరాలను వెల్లడించాయి. అత్యధికశాతం బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికే ఎక్కువ సీట్లు వస్తాయని బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా లోక్‌సభలో అవతరిస్తుందన్న అంచనాలు పెరిగిపోయాయి. 543 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 350నుంచి 392వరకూ కూడా స్థానాలు వస్తాయనివివిధ సర్వేలు అంచనాలు వెల్లడించాయి. అంటే మెజార్టీమార్కు 272 స్థానాలను బిజెపి కూటమి దాటేస్తుందని అంచనావేసాయి. అదే ఇండియా కూటమికి 141 నుంచి 169 వరకూ స్థానాలు రావచ్చని విశ్లేషించాయి. ఇక ఇతరులపరంగా గరిష్టంగా 48 స్థానాలకు మించి రాకపోవచ్చని తమతమ అంచనాలు తెలిపాయి. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో దక్షిణాదినుంచి బిజెపికి ఎక్కువస్థానాలు అంచనాల్లో తేలింది. దక్షిణ రాష్ట్రాలతోపాటు పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో కూడా బిజెపి పాదంమోపుతోందని సర్వే సంస్థలు తమతమ విశ్లేషణల్లో తెలిపాయి. మోడీ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం ఖాయంఅన్న రీతిలో అంచనాలు వచ్చాయి. బిజెపి ఈసారి కూడా గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, దేశరాజధానిల్లో తన సత్తా చూపిస్తుందన్న అంచనాలు సర్వేలో తేలింది. అరవింద్‌కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ మిత్రపక్షం కాంగ్రెస్ పార్టీలు ఈసారికూడా ఢిల్లీపరిధిలోని ఏడు స్థానాల్లో ఒక్కసీటు కూడా గెలుచుకోవడం కష్టమేనని సర్వేలు చెపుతున్నాయి. బీహార్‌లోని 40 స్థానాల్లో ఆర్జేడి ఏడుసీట్లుసాధిస్తుందని, హర్యానాలో పదిసీట్లలో మూడు స్థానాలు విపక్షానికి వస్తాయని, రాజస్థాన్‌లో కూడా గతం కంటే కొంత మెరుగుపడుతుందని సర్వేల్లో తేలింది. దక్షిణాదిలో కేరళలో ఒకస్థానం, తమిళనాడులో రెండు స్థానాలు గెలుచుకోవడం ద్వారా ఈరెండురాష్ట్రాల్లో కాలుమోపినట్లవుతుంది. ఇక పోటాపోటీగా హింసాత్మక వాతావరణంలో జరిగిన బెంగాల్‌లోని మొత్తం 42 స్థానాల్లో ఈసారి మమతా బెనర్జీ టీఎంసీకి 19 స్థానాలకు మించి రాకపోవచ్చన్న అంచనాలు సర్వేల్లో తేలింది. అదేవిధంగా కాంగ్రెస్ పాలనలో ఉన్న కర్ణాటకలో కూడా బిజెపి ఆధిక్యంతో వస్తుందని అంచనా. మొత్తం 28 స్థానాల్లో 50శాతానికిపైగా విజయం సాధిస్తుందని అంచనా. ప్రస్తుతం తెలంగాణలో కూడా అదేపరిస్థితి 17 సీట్లలో 50శాతానికిపైగా గెలుస్తుందన్న ధీమాతో బిజెపి ఉంది.

| సర్వేసంస్థపేరు | ఎన్డీయే | ఇండియా కూటమి | ఇతరులు |
|---|---|---|---|
| దైనిక్‌భాస్కర్ | 281-350 | 145-201 | 33-49 |
| ఇండియా న్యూస్ డి డైనమిక్స్ | 371 | 125 | 47 |
| జన్‌కీబాత్ | 362-392 | 141-161 | 10-20 |
| న్యూస్ నేషన్ | 342-378 | 153-169 | 21-23 |
| రిపబ్లిక్‌టివి పిమార్క్ | 359 | 154 | 30 |
| రిపబ్లిక్ భారత్‌మాట్రైజ్ | 353-368 | 118-133 | 43-48 |
| ఎన్డీటీవీపోల్ ఆఫ్ పోల్స్ | 358 | 148 | 37 |

# మళ్లీ విజయం మనదే

>>దేళ్లలో రాష్ట్రంలో విద్యా,ఉపాధి అవకాశాలు పెంచామన్నారు.భారీ పారిశ్రామిక పెట్టుబడులు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెచ్చామన్నారు. ఇప్పటికే మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థలోనే రెండు లక్షల ఉద్యోగాలు,వైద్య రంగంలో 53వేల ఉద్యోగాలు, అధ్యాపకరంగంలో ,గ్రూప్ సర్వీస్సు లో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏ విషయంలోనైనా మనం ఇచ్చిన వాగ్దానం తప్పలేదన్నారు. ఎన్నికల ప్రణాళికలో లేకుండా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.మనం రూపొందించిన నవరత్నాలు ప్లస్ ఎన్నికల ప్రణాళికలను ప్రజలు దగ్గరకు తీసుకుని వెళ్లామన్నారు. ప్రజలు మన ఎన్నికల ప్రణాళికను నమ్మారు కాబట్టే ఓట్లు వేసారన్నారు. నవరత్నాలు ప్లస్‌లో మనం అమలులోఉన్న సంక్షేమపథకాలను అమలు చేస్తూ, వాటి లబ్ధి మొత్తాన్ని పెంచుతామన్నారు.

**విదేశ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్న సిఎం జగన్**

సిఎం రోజుల విదేశీపర్యటను ముగించుకుని శనివారం ఉదయం రాష్ట్రానికి చేరుకున్నారు. లండన్‌నుంచి ప్రత్యేక విమానం(గన్నవరం) ఎయిర్ పోర్టుకు చేరుకున్న సిఎం జగన్ ఆయన సతీమణ భారతీకి రాష్ట్రమంత్రులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు,పార్టీనేతలు ఘన స్వాగతం పలికారు. ఎంపీలు విజయసాయిరెడ్డి.,నందిగం సురేష్, మంత్రులు జోగి రమేష్. చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కారుమూరి నాగేశ్వరరావు, మెరుగ నాగార్జున.కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, వెల్లంపల్లి శ్రీనివాస్,కైలే అనిల్‌కుమార్, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, టీజె సుధాకర్‌బాబు, కోన రఘుపతి.,ముదునూరి ప్రసాదరాజు, శిల్పా చక్రపాణిరెడ్డి,ఎమ్మెల్సీలు తలశిల రఘురామ్,రుహుల్లా, మొండితోక అరుణ్‌కుమార్, మైలవరం ఎమ్మెలే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు.విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అసిఫ్, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూర్ ఫాతిమా, ఏలూరు పార్లమెంటు అభ్యర్థి కారుమూరు సునీల్‌లు ఘన స్వాగతం పలికారు.

# వివేకా హత్యకేసుపై వ్యాఖ్య తగదు

>>ఏ కేసు విషయంలోనైనా తమ కింద సిబ్బందికి విచారణలో సూచనలు చేయడం సాధారణమన్నారు.తనపై కొన్ని రాజకీయ అపోహాలున్నాయన్నారు.తాను బాధ్యత కలిగిన పోలీసు అధికారిగానే వ్యవహరించానన్నారు.టీడీపీ హయంలో 23 మంది ఎంఎల్‌ఏలు టీడీపీలోకి రావడానికి తాను కారణమనడం సరికాదనానఓనరు.ఇది రాజకీయ కోణంలో జరిగిందన్నారు.అది రాజకీయాంశం అన్నారు.2019లో పరిపాలనా విధానంలో స్పష్టమైన మార్పు కన్పించిందన్నారు. తప విషయంలో అనుహ్య మార్పులు చోటు చేసుకున్నాయన్నారు.చేయని తప్పుకు సస్పెండ్ అయ్యానన్నారు.దీనిలో తన తప్పు లేదు కాబట్టే సుదీర్ఘ పోరాటం చేసానన్నారు.తాను ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ రిటైర్ అయ్యానన్నారు. తనపై కేసులు న్యాయస్థానంలో ఉన్నాయన్నారు. అధికారులు ఎన్నో చెబుతారు.నాయకులు వాటిని విశ్లేషణ చేసుకునే దిశలో ఉండాలన్నారు.తాను ఏం తప్పు చేసానో తెలియకుండా నాయకులు వ్యవహరించారు.అందరి జీవితాలు ఒకే విధంగా ఉండవు.అయిదేళ్ళు నేను న్యాయం కోసం పోరాటం చేసానన్నారు.ఇది తన ఉద్యోగం అనుకున్నానన్నారు.నేను సమాజ హితం కోసం నా పనినేను చేసుకుని పోతాను.శేషజీవితం ప్రశాంతంగా గడుపుతానన్నారు.నేను ప్రజల మంచిని కోరుకుంటునే ఉంటానన్నారు.

# ఏడోవిడత పోలింగ్ 59.45%

## 57 నియోజకవర్గాల్లో 904 మంది పోటీ

**న్యూఢిల్లీ, జూన్ 1:** సార్వత్రిక ఎన్నికల్లో చిట్టచివరి అంకం ఏడో విడత పోలింగ్‌లో రాత్రి 8.45 గంటలకు 59.45శాతం పోలింగ్ నమోదయిందని ఎన్నికల సంఘంప్రకటించింది. సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లోని అసెంబ్లీలకు కూడా ఎన్నికలు పూర్తిఅయ్యాయి. ఓటర్లు ఎంతో సంయమనం పాటించి పెద్ద ఎత్తున పోలింగ్‌కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా నిర్భయంగా ఓటువేసారని సిఇసి రాజీవ్‌కుమార్ అభినందనలు తెలిపారు. ఏడో విడతలో ఎనిమిది రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాల్లో 57 నియోజకవర్గాలకు పోలింగ్ పూర్తి అయింది. మొత్తం 904 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఈ ఏడో విడతతో మొత్తం పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్‌ప్రక్రియ పూర్తి అయిందని, ఓట్లలెక్కింపు జూన్ నాల్గవ తేదీ జరుగుతుందనిఎ న్నికల సంఘంప్రకటించింది.



శనివారం కోల్‌కతాలో ఓటు వేసిన అనంతరం విక్టరీ మార్కును చూపుతున్న సిఎం మమతా బెనర్జీ

# సమ ఉజ్జీ పోటీ!

>> మహిళా ఓటర్లు అధికార వైకాంగ్రెస్‌కు ఓటు వేసినట్లు వెల్లడించాయి.50 నుంచి 51.5శాతం వరకు పురుషులు టిడిపికి మద్దతుగా నిలిపినట్లు తెలిపాయి.ఇదే సందర్భంలో లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్డీఏ కూటమి,వైకాంగ్రెస్ పార్టీ పోటాపోటీగా ఎంపి స్థానాలు సాధిస్తాయని స్పష్టం చేసాయి.సంక్షేమాభివృద్ధి పథకాలు,సుపరిపాలనతో విప్లవాత్మక మార్పులు తెచ్చిన సిఎం జగన్ ప్రభుత్వానికి జైకొట్టారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తుంటే, ల్యాండ్ టైలింగ్ యాక్ట్, ఉద్యోగులు నిరసనగా,ప్రధాని నరేంద్రమోడీ ఇమేజ్ టిడిపి (ఎన్డీఏ కూటమి)కి లాభించే దిశలో ఉన్నాయని కొందరంటున్నారు.కౌంటింగ్ రోజు మాత్రమే ఈ అంచనాలు ఎంత వరకు ఫలిస్తాయో వెల్లడవుతుంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌కు సంబంధించి ప్రజలు ఎక్కువ ఆసక్తి కన్పరిచిన ఆరా మస్తాన్ సంస్థ మాత్రం ఎపిలో తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పింది.ఈ సంస్థ వైకాంగ్రెస్ మరో సారి అధికారంలోకి వస్తుందని అసెంబ్లీ స్థానాల్లో 94 నుంచి 104 స్థానాల్లో గెలవబోతుందని తెలిపింది.13-15 నుంచి లోక్‌సభ స్థానాల్లో వైకాంగ్రెస్ గెలుస్తుందని తెలిపింది.లోక్‌సభ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు డిపాజిట్లు రావనే విషయాన్ని స్పష్టం చేసింది. ఎపి అసెంబ్లీ ఎన్నికల్లో వైకాంగ్రెస్‌పార్టీ 98 నుంచి 116 వరకు,. టీడీపీ 59-77 వరకు సీట్లు వస్తాయని ఆత్మసాక్షి సంస్థ అంచనా వేసింది.వైకాంగ్రెస్‌కు 117 నుంచి 120,టిడిపికి 46 నుంచి 50 సీట్లు దక్కవచ్చని రెస్ సంస్థ తెలిపింది.ఏపీలో 175 అసెంబ్లీ స్దానాలకు,25 పార్లమెంటు స్దానాలకు ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికలో అధికార వైకాంగ్రెస్ పార్టీ ఒంటరిగా, టిడిపి, జనసేన.బిజెపి కూటమిగా.కాంగ్రెస్. సిపిఐ, సిపిఎం కూటమిగా పోటీ చేసాయి.కుప్పం నుంచి టిడిపి అధినేత చంద్రబాబు,పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్,పులివెందుల నుంచి సిఎం జగన్ పోటీ చేసారు.

# గ్యాస్ లీక్

>> పారు. కర్మాగారం ట్రైలర్ దశలోనే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏదైనా ప్రాణాపాయం సంభవించినట్లు ఐతే కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో 25మంది అమ్మాయిలు ఉన్నారు. ఏకో అల్యూమినియం కర్మాగారంలో గ్యాస్‌లీక్ అయిన ప్రమాదంలో సుమారు 30మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న తిరుపతి ఎంపీ గురుమూర్తి హుటాహుటిన రేణిగుంట బాలాజీ హస్పిటల్‌కి వెళ్లి బాధితులను పరామర్శించారు. అస్వస్థతకు గురైన వారందరికి మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. అనంతరం సిఎంఆర్ కర్మాగారం ప్రతినిధులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పొల్యూషన్ బోర్డు వారు నిర్లక్ష్యంగా అనుమతులు ఇవ్వడం వల్లనే ఇలాంటి ప్రమాదాలకు చవిచూడాల్సి వస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 'ధ్యానయోగం'

>> ఉన్న తమిళకవి తిరువళ్ళువార్‌కు నివాళులర్పించారు.వివేకానంద శిలాస్మారకం పక్కనే చిన్న దీవిపై ఏర్పాటుచేసిన 133 అడుగుల ఎత్తయిన ఈభారీ విగ్రహం వద్దకు ఆయన పడవలో చేరుకున్నారు. మళ్లీ తిరిగి కన్యాకుమారి తీరానికి వచ్చేసారు. ప్రధాన ధ్యానసమయంలో కేవలం ద్రాక్షరసం,నారికేళ జలం మాత్రమే సేవించారు. గురువారం సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభించిన ధ్యానం శనివారం సాయంత్రం విరమించారు. శనివారం ఉదయం కూడా సూర్యునికి అర్ఘ్యం వదిలారు. సుమారు 131 ఏళ్లక్రితం స్వామి వివేకాంద ఇక్కడ ధ్యానం చేసారు.

# బెంగాల్ ఉద్రిక్తం

>> కేంద్రంలో ఒక సియు, ఒక బియు, రెండు వివిపాట్‌మెషిన్లను తీసుకెళ్లి చెరువులో వేసారు. అయితే అన్ని కేంద్రాల్లోను పోలింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగింది. కొత్తగా ఇవిఎంలు, పత్రాలను సెక్టార్ అధికారికి క్షణాల్లో అందచేసినట్లు బెంగాల్ సిఇఒ చెప్పారు. ఈ సంఘటనలపై ఎఫ్‌ఐఆర్ నమోదుచేసినట్లు తెలిపారు. ఇక బసీర్హట్ నియోజకవర్గంపై అన్ని పార్టీలు ఫోకస్ పెంచాయి. సందేశ్‌ఖలి బాధితురాలిని ఇక్కడ బిజెపి అభ్యర్థిగా పోటీకి దించారు. దీనితో టిఎంసికి కూడా ఈ నియోజకవర్గం ప్రతిష్టాత్మకంగా మారింది. స్థానిక మహిళలు కర్రలు చేతపట్టుకుని టిఎంసి కార్యకర్తలు, రాష్ట్రపోలీసులను ఎదిరించారు. టిఎంసి సస్పెండ్ చేసిన షాజహాన్ మద్దతుదారులు తమను భయపెడుతున్నారని వారు చెపుతున్నారు. అయితే రాష్ట్రపోలీసులు మాత్రం స్థానిక బిజెపి మద్దతుదారులు ఓటర్లపై దాడిచేయడంతోనే ఘర్షణ మొదలయిందన్నారు. టిఎంసి జాతీయ కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పోటీచేస్తున్న డైమండ్ హార్బర్‌లో టిఎంసి, బిజెపి మద్దతుదారులమధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. బిజెపి అభ్యర్థి అభిజిత్‌దాస్ టిఎంసి అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిస్తే టిఎంసివాటిని తిప్పికొట్టింది. చాదవ్‌పూర్‌లోని గంగూలీ బగాన్ వద్ద సిపిఎం కార్యకర్తలపై టిఎంసి కార్యకర్తలు దాడికి దిగారని, వారి క్యాంపు కార్యాలయాలను దగ్ధంచేసారని పరస్పరం ఆరోపణలుచేసుకున్నారు. సిపిఎం ఓటర్లను భయపెడుతోందని టిఎంసి ఆరోపించింది. ఇక దక్షిణ 24 పరగణాల జిల్లాలోకూడా టిఎంసి బిజెపి కార్యకర్తలమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు జరిగాయి. ఇట్‌కోలా పంచాయితీపరిధిలో రాళ్లురువ్విన సంఘటనలు నమోదయ్యాయి. బెంగాల్ అసెంబ్లీ విపక్షనేత సువేందు అధికారి, బిజెపి ఐటిసెల్ చీఫ్ అమిత్‌మాలవీయ నిరసనల విడియోలను సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పార్టీ గూండాలను రాష్ట్రపోలీసులతో ఓటర్లను భయపెడుతోందన్నారు. ఇక భంగార్‌లో టిఎంసి, ఎఐఎస్‌ఎఫ్ కార్యకర్తల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఎఐఎస్‌ఎఫ్ మహిలా కార్యకర్తపై దాడులు జరిగాయని ఇరుపార్టీలు రాళ్లరువ్వుకున్నాయి. అభ్యర్థి నూర్ ఆలమ్‌ఖాన్ వాహనాన్ని ధ్వంసంచేసారు. బెంగాల్‌లోని తొమ్మిది స్థానాల్లో అంటే దండమ్, బరసాత్, బసీర్హట్; జయ్‌నగర్; మథురాపూర్, డైమండ్ హార్బర్; జాదవ్‌పూర్, కోల్‌కత్తా దక్షిణ్, కోల్‌కత్తా ఉత్తర్‌లలో పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభం అయి సాయంత్రం ఆరుగంటలవరకూ కొనసాగింది. ఈసారి పోటీలోప్రముఖులు అభిషేక్ బెనర్జీ డైమండ్ హార్బర్, బిజెపి రేఖాపాత్ర బసీర్హట్, సిపిఎం సుజన్‌చక్రవర్తి దమ్‌దమ్ నియోజకవర్గాల నుంచి పోటీలో ఉన్నారు. మొత్తం 1020 కంపెనీల సిఎపిఎఫ్ బలగాలు వచ్చాయి. 978 బృందాలు పోలింగ్ డ్యూటీలో ఉన్నాయి. 1960 క్యూఆర్‌టి టీమ్‌లు కూడా రాష్ట్ర వ్యాప్తంగా నియమించారు.

# డయేరియాతో విలవిల

>> తీవ్రతకు తగినట్లు ఆయా ప్రాంతాల్లో శానిటేషన్,ఇతర చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం, సుందరయ్య నగర్ ప్రాంతాల్లో డయేరియా వ్యాధితో ఇద్దరు మహిళలు, బాలుడు మృతి చెందినట్లు సమాచారం. ఇక మొగల్రాజపురం ఆయుర్వేద క్లినిక్, సిపిఎం భవనాల్లో ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ఇతర ప్రాంతాల్లో అర్బన్ క్లినిక్‌లో సేవలు అందిస్తున్నామని వెల్లడించింది. డయేరియా ప్రబలివుందని చెబుతున్న ప్రతి ప్రాంతంలో ఆరోగ్యకార్యకర్తలు ఇంటింటికి తిరుగుతున్నారని తెలిపారు. మరో పక్క డయేరియా బాధితులకు సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్‌బాబురావు నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు ప్రత్యేక వైద్యశిబిరాలకు తరలించి చికిత్స ఇపిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో డయేరియా బారిన పడిన వారి నుంచి రక్త పరీక్షలకు శాంపిల్స్‌ను వైద్య ఆరోగ్య శాఖ సేకరించింది.ఈ ఫలితాలు వెల్లడించాల్సి వుంది. మెగల్రాజపురం, అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతాల్లో మంచి నీటి పైపు లైన్లు డ్రైనేజీలు మీదుగా వెళ్లడం,ట్యాంకులు కడిగిన తరువాత ఆ నీటిని వేరే మార్గంలో బయటకు విడుదల చేయకుండా కుళాయిలకు వదలడం వంటి నిర్లక్షపు పనులు కారణంగా నీరు కలుషితమై ఉండవచ్చని ప్రజలు భావిస్తున్నారు.

**అధికారులు స్పందించాలి: విపక్షనేత చంద్రబాబు**

విజయవాడలో విజృంభిస్తున్న డయేరియా అంశాన్ని అధికారులు దృష్టిపెట్టి నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని విపక్షనేత నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేసారు.వారం రోజులు వివిధ ప్రాంతాల్లో డయేరియా రోగులు రోజుకు పెరుగుతుండటం.తొమ్మిది మంది ఈ వ్యాధి లక్షణాలతో మరణించడం ఆందోళకరం అన్నారు.కలుషిత నీరు సరఫరా కారణంగానే ప్రజలు ప్రాణాలు పోయే పరిస్ధితి వచ్చిందన్నారు.దీనిపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.డయేరియాతో కాకుండా ఇతర అనారోగ్య కారణాలతో వీరంతా చనిపోయారనడం సరికాదన్నారు.

కలుషిత నీటిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేసారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. సిపిఎం నాయకుడు చిగురుపాటి బాబురావు విజయవాడలో డయేరియా పెరుగుతున్న పూర్తి అలసత్వంతో అధికార యంత్రాంగం వ్యవహరి స్తోందని ఆరోపించారు.

## వారం - వర్జ్యం

తేది : 02-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ఏకాదశి రా. 2.42,
రేవతి రా. 1.40,
వర్జ్యం ప,2,27-3.57,
దు.సా. 4.58-5.50,
శుభసమయం ఉ. 7.45-8.30,
రా. 11.20-12.00
రాహుకాలం - సా. 4.30-6.00

## వారాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు, దూరంగా వుండండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాలనుండి విలువైన సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** ఆరోగ్య సమస్యలు, కొంత వరకు తీరుతాయి. సంతానం నుండి శుభవార్తలు వింటారు.

**సింహం :** ఆర్థిక లావాదేవీలు సంతృప్తి కరంగా ఉంటాయి. అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి.

**కన్య :** ఇంటర్వ్యూలు,పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. కార్యజయం కలుగుతుంది.

**తుల :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా జీవిత భాగస్వామి సలహాలు తీసు కుంటారు. సన్నిహితుల నుండి ఆహ్వానాలు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** వివాహ, యత్నాలకు అనుకూలమైన కాలం ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:**పనుల్లో విజయం సాధిస్తారు. ఆర్థిక వ్యవహారాలున ఆశాజనకంగా సాగుతాయి.

**కుంభం :** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్యం, వాహనాలు విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మీనం :** పనుల్లో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:01/06/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 521168
2nd Prize Rs.7000/- 93373
3rd Prize Rs.3500/-
00270 03028 23005 31524 39768
51905 65221 77495 90875 98155
4th Prize Rs.200/-
0666 1574 2673 4548 4761 5087 5726
6127 6459 6925
5th Prize Rs.100/-
0500 2657 2974 3193 3365 4182 5227
7065 8344 9580
6th Prize Rs.50/-
0073 1240 2346 4303 5575 6878 9047
0090 1366 2361 4588 5638 7147 9294
0132 1371 2396 4728 5700 7177 9328
0200 1431 2580 4785 5798 7397 9426
0303 1466 2780 4854 5844 7475 9454
0542 1489 2818 4985 5908 7671 9561
0574 1693 3383 5052 5953 7865 9582
0578 1794 3689 5079 6011 7869 9639
0579 1851 3708 5086 6073 7994 9840
0782 1870 3792 5144 6164 8091 9986
0925 1930 4000 5162 6497 8326
0983 1989 4017 5222 6502 8633
0995 2057 4044 5255 6574 8912
1116 2131 4108 5260 6590 8998
1201 2283 4196 5267 6688 9031

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 346699
2nd Prize Rs.7000/- 81171
3rd Prize Rs.3500/-
03426 10020 17299 24239 32751
51442 73604 75214 78268 91425
4th Prize Rs.200/-
0592 2997 3621 5486 6214 7379 8574
8838 9495 9718
5th Prize Rs.100/-
1654 2662 3155 4300 5003 5197 7275
8184 9443 9841
6th Prize Rs.50/-
0005 1775 2970 4433 5839 7301 8616
0323 1809 3066 4477 5856 7409 8932
0388 1820 3098 4670 5872 7467 9077
0389 1905 3233 4689 5943 7962 9220
0662 1977 3568 5119 6005 8045 9505
0848 1987 3650 5167 6253 8183 9539
0865 2024 3693 5198 6358 8240 9559
0879 2088 3738 5229 6417 8352 9594
1011 2251 3750 5339 6460 8369 9868
1334 2253 3814 5395 6701 8389 9959
1417 2272 3836 5396 6872 8400
1440 2284 3997 5498 6929 8474
1527 2351 4190 5631 6972 8519
1547 2593 4397 5728 6997 8542
1721 2739 4399 5752 7248 8565

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:01/06/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 151220
2nd Prize Rs.7000/- 23756
3rd Prize Rs.3500/-
04229 09236 21337 27641 32148
72389 89043 90106 96244 99649
4th Prize Rs.200/-
0334 0383 0422 2125 2301 5026 5352
6117 6297 7791
5th Prize Rs.100/-
0167 1603 2110 2675 2835 3273 5217
7144 8063 8990
6th Prize Rs.50/-
0151 1249 2508 4129 5422 7672 9058
0180 1289 2517 4157 5511 7711 9095
0367 1536 2607 4251 5518 7771 9249
0386 1789 2745 4350 5689 7808 9339
0483 1797 2966 4379 5959 7994 9535
0487 1981 3012 4470 6477 8082 9536
0503 2026 3022 4481 6505 8153 9643
0518 2105 3037 4670 6878 8177 9818
0537 2127 3081 4770 6926 8339 9837
0691 2142 3468 4782 6962 8455 9843
0695 2157 3494 5019 6991 8465
0886 2167 3566 5099 7025 8701
1107 2302 3924 5222 7251 8770
1141 2477 3983 5256 7322 8808
1206 2478 4127 5343 7418 8869

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 678493
2nd Prize Rs.7000/- 78851
3rd Prize Rs.3500/-
01445 01680 24913 45757 59079
63536 70172 76505 77938 95569
4th Prize Rs.200/-
1190 1630 1823 2874 3431 3464 5804
6821 9336 9465
5th Prize Rs.100/-
1378 2631 3583 4457 4478 4823 4908
6640 8321 8799
6th Prize Rs.50/-
0528 1849 3203 5311 6658 7958 9091
0757 1936 3336 5327 6710 7959 9245
0776 1973 3524 5350 6819 8062 9344
0799 2063 3555 5441 7198 8102 9353
0826 2280 3882 5494 7205 8138 9401
0849 2338 3951 5603 7210 8195 9428
1109 2411 3953 5619 7225 8280 9489
1159 2423 4315 5647 7353 8301 9775
1175 2470 4403 5777 7382 8312 9832
1276 2509 4646 5914 7487 8350 9944
1377 2569 4683 5973 7535 8390
1411 2576 4690 6116 7565 8720
1504 2731 4902 6207 7705 8746
1609 2991 5217 6373 7863 8784
1663 3067 5253 6375 7897 9017

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:01/06/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 375137
2nd Prize Rs.7000/- 66972
3rd Prize Rs.3500/-
21218 23897 28323 29131 31827
38981 41440 55738 84740 93368
4th Prize Rs.200/-
0393 1810 2863 3182 3473 3880 4451
4475 6730 7598
5th Prize Rs.100/-
0690 0878 2950 4042 4082 5903 6029
6254 6288 8978
6th Prize Rs.50/-
0124 2066 3682 4700 6173 7437 9452
0538 2177 3705 4877 6205 7683 9638
0611 2222 3848 4986 6463 7809 9662
0925 2249 3949 5131 6521 8149 9666
1084 2411 4006 5371 6659 8235 9751
1117 2678 4007 5376 6715 8590 9771
1199 2951 4119 5437 6881 8753 9887
1482 3091 4162 5551 6958 9047 9907
1522 3198 4206 5616 7134 9050 9927
1542 3397 4290 5651 7223 9094 9932
1632 3484 4293 5719 7261 9121
1750 3489 4462 5737 7338 9126
1784 3543 4607 5797 7373 9169
1878 3578 4631 5838 7419 9302
2059 3656 4634 6056 7435 9402

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 719396
2nd Prize Rs.7000/- 19141
3rd Prize Rs.3500/-
06269 29556 49352 55038 63927
67366 80191 81868 96636 99816
4th Prize Rs.200/-
0721 0826 0961 2247 2934 5829 6430
6605 6935 8345
5th Prize Rs.100/-
1011 1567 1821 2554 3017 3841 3847
5062 7993 8272
6th Prize Rs.50/-
0044 1570 2754 4446 6109 7149 8526
0049 1754 2799 4523 6191 7204 8752
0056 1794 3167 4563 6326 7293 9148
0236 1834 3285 4565 6333 7302 9165
0391 1909 3457 4608 6440 7330 9185
0444 1910 3525 4719 6451 7464 9302
0445 2029 3561 4988 6486 7546 9672
0512 2036 3700 5321 6523 7628 9708
0539 2164 3757 5472 6654 7789 9885
0588 2416 3827 5473 6798 7877 9927
0675 2429 3971 5581 6868 7938
1031 2430 4036 5670 6917 8078
1123 2448 4275 5918 6946 8290
1339 2485 4392 5961 6988 8417
1372 2516 4430 5985 7032 8446

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:01/06/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 195943
2nd Prize Rs.7000/- 34515
3rd Prize Rs.3500/-
00098 08743 13755 35600 40594
82092 89259 93934 96109 96400
4th Prize Rs.200/-
0356 1655 2245 2434 3091 7791 8124
8417 9404 9700
5th Prize Rs.100/-
0957 1053 1281 1401 4172 4186 4732
6064 7401 9919
6th Prize Rs.50/-
0230 1796 3348 5358 6550 7484 9088
0337 1886 3468 5417 6601 7536 9115
0388 1939 3581 5430 6641 7757 9310
0547 2003 3877 5467 6814 7845 9571
0551 2049 3922 5985 6936 7867 9590
0557 2106 4434 6022 6977 7996 9650
0689 2126 4763 6036 7141 8094 9778
1015 2146 4808 6046 7147 8112 9863
1023 2800 4868 6098 7262 8273 9916
1055 2860 4987 6158 7309 8552 9943
1268 2877 5105 6218 7351 8844
1310 2986 5114 6290 7363 8849
1393 3126 5155 6392 7370 8955
1456 3164 5236 6495 7384 9023
1772 3343 5318 6543 7418 9046

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 657873
2nd Prize Rs.7000/- 45902
3rd Prize Rs.3500/-
02426 02970 25714 28340 43399
51266 70207 70365 75018 80965
4th Prize Rs.200/-
2108 2282 3180 4955 6004 6723 6939
8407 8431 9026
5th Prize Rs.100/-
0796 1842 5485 6070 6871 7127 8555
9261 9353 9956
6th Prize Rs.50/-
0014 1306 2646 3982 5925 6985 8675
0054 1374 2757 4196 5948 6995 8913
0265 1410 2882 4247 6181 7033 8948
0388 1443 3050 4604 6240 7310 9168
0451 1525 3074 4740 6400 7459 9235
0462 1532 3114 4766 6470 7568 9247
0482 1902 3323 4775 6539 7787 9258
0490 2040 3361 5131 6563 7831 9428
0541 2071 3481 5271 6582 7874 9518
0615 2170 3519 5442 6592 8216 9649
0752 2185 3573 5488 6739 8470
1031 2353 3625 5607 6907 8553
1120 2354 3825 5661 6919 8568
1127 2603 3903 5884 6938 8618
1279 2645 3926 5924 6944 8658

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:01/06/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 957761
2nd Prize Rs.7000/- 43494
3rd Prize Rs.3500/-
01084 06871 13481 25905 31354
41930 45432 49983 86120 91793
4th Prize Rs.200/-
0404 2589 3510 4618 4865 5093 5997
6492 7195 8545
5th Prize Rs.100/-
0136 1753 2923 4485 4574 4627 6066
6325 6465 8727
6th Prize Rs.50/-
0157 1416 2709 4199 6306 7869 9282
0255 1448 2789 4312 6535 7999 9293
0556 1460 2989 4316 6790 8025 9333
0578 1468 3141 4708 7129 8121 9534
0583 1635 3313 4731 7136 8217 9546
0615 1669 3317 4756 7192 8243 9560
0630 1717 3399 4849 7357 8362 9660
0660 1819 3560 5174 7414 8388 9736
0719 1886 3611 5201 7524 8504 9856
0843 1901 3633 5544 7628 8521 9947
0926 2049 3779 5691 7731 8572
0989 2089 3787 5744 7751 8789
1072 2108 3820 6032 7759 9003
1275 2182 3836 6176 7818 9065
1299 2519 4187 6206 7851 9202

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 285243
2nd Prize Rs.7000/- 63941
3rd Prize Rs.3500/-
19591 32611 50925 52582 58345
61647 86843 90858 91864 95981
4th Prize Rs.200/-
3176 5454 5931 6654 6781 7772 8255
8456 9088 9778
5th Prize Rs.100/-
1913 2007 2851 4757 5806 6768 7258
7298 8356 9000
6th Prize Rs.50/-
0242 1097 1935 3609 5441 7059 9265
0332 1139 2121 3864 5675 7174 9330
0358 1193 2124 3879 5721 7315 9377
0367 1262 2201 3933 5855 7408 9379
0380 1387 2230 4079 5873 7496 9592
0496 1401 2246 4148 5970 7505 9631
0517 1476 2388 4364 6111 7571 9794
0521 1623 2483 4505 6177 7723 9804
0529 1624 2619 4550 6257 7737 9828
0714 1724 2862 4799 6400 7831 9874
0735 1730 2980 4868 6445 8250
0783 1766 3158 4891 6477 8546
0790 1790 3217 4973 6509 8727
0930 1849 3257 5075 6579 8893
1080 1914 3397 5370 6722 8930

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:01/06/24

SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 546434
2nd Prize Rs.7000/- 79828
3rd Prize Rs.3500/-
13549 24216 24678 35405 46777
57855 68847 79278 81591 92578
4th Prize Rs.200/-
0950 1685 2732 3559 4372 5958 6109
6826 8587 9798
5th Prize Rs.100/-
0348 1417 2997 4908 5080 5293 5985
6623 7096 7277
6th Prize Rs.50/-
0004 1306 2858 4345 6361 8156 9125
0038 1388 2967 4888 6397 8169 9301
0060 1584 3140 4938 6415 8171 9434
0333 1585 3424 5022 6461 8238 9519
0385 1921 3457 5122 6616 8388 9662
0396 2079 3599 5408 6700 8452 9688
0446 2100 3630 5427 6741 8632 9769
0482 2183 3807 5526 6860 8689 9801
0503 2240 3914 5609 7182 8741 9802
0850 2395 4001 5617 7438 8853 9982
0934 2459 4106 5675 7452 8906
1108 2568 4201 5971 7490 8908
1192 2642 4218 6172 7748 9055
1266 2682 4227 6209 7944 9071
1302 2725 4270 6347 7997 9080

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 612929
2nd Prize Rs.7000/- 45973
3rd Prize Rs.3500/-
12170 23830 34143 34818 45560
56359 67796 78531 89286 91339
4th Prize Rs.200/-
2587 2866 3478 4423 5990 6511 7181
7469 7485 7882
5th Prize Rs.100/-
0320 1025 1289 2983 3192 6531 7263
7394 7487 9020
6th Prize Rs.50/-
0146 1673 3212 5202 6423 7216 9291
0180 1764 3238 5223 6495 7251 9375
0378 2011 3295 5456 6544 7433 9428
0408 2038 3471 5486 6591 7569 9434
0436 2076 3592 5684 6601 7575 9494
0548 2092 3647 5822 6674 7597 9546
0572 2142 3816 5849 6684 7856 9631
0577 2342 3925 5884 6706 7978 9775
0794 2459 4045 5887 6718 8179 9927
0815 2472 4140 5951 6810 8201 9942
1049 2602 4216 6148 6958 8482
1089 2645 5057 6186 6974 8543
1183 2975 5089 6237 7165 8630
1368 3072 5155 6395 7169 8685
1661 3199 5196 6421 7205 8789

2-6Pg3exHMNWJQE.qxd:2-6Pg3exHMNWJQE.qxd 01/01/01 6:25 AM Page 1



# బిసిలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న రాజకీయపార్టీలు



హనుమంతుని ఆలయంలో పూజల్లో పాల్గొన్న కేసన శంకరరావు తదితరులు

- సామాజిక న్యాయసాధనే లక్ష్యంగా ఉద్యమం
- రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన'

**అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అణగారిన వర్గాలకు చెందిన బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు తమ జనాభా దామాషా ప్రకారం వాటాల, కోటాలను కేటాయించి ఉన్నత వర్గాలతో సమానస్థాయిలో అభివృద్ధి చెందేలా అన్నివర్గాల సాధికారతకు కృషిచేయటమే సామాజిక న్యాయం అని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏవో కొన్ని పదవులు కొద్దిమంది అట్టడుగువర్గ నాయకులకు ఇచ్చి, కొద్దిపాటి సంక్షేమ పథకాలను అమలు జరిపినంతమాత్రానే అణగారిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించించినట్టుగా భావించరాదన్నారు. పలు ప్రాజెక్టులు, పరిశ్రమలు, పెద్దపెద్ద భవంతులతో మహానగరాలను నిర్మించినంత మాత్రాన పేదలు, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి జరిగినట్టు కాదన్నారు. దేశ జనాభాలో 85శాతంగా ఉన్న బలహీనవర్గాల అందరికీ విద్య, వైద్యం, వర్తక, వాణిజ్య, పారిశ్రామిక రంగాలు, వ్యవసాయం ఇతర సమాజిక వనరులన్నింటిలోనూ, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలన్నింటిలోనూ తమ జనాభా దామాషా మేరకు వాటా కోటాలను కేటాయించి సమగ్ర అభివృద్ధి జరిగినపుడే, సామాజిక న్యాయం అందించినట్లవుతుందని, అదే నిజమైన మానవాభివృద్ధిగా భావించాలని అన్నారు. కానీ నేడు దేశంలోని అణగారిన వర్గాల ప్రజలను ఓటుబ్యాంకుగానే రాజకీయపార్టీలు చూస్తున్నాయి తప్ప, సామాజిక న్యాయానిన మాత్రం అందించటం లేదన్నారు. అధికారంలోఉన్నపుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నపుడు మరోమాటగా అధికార, ప్రతిపక్ష పార్టీలు, అట్టడుగువర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించే విషయంలో మాట మార్చుతున్నారే తప్ప, చిత్తశుద్ధితో అమలుకు పూనుకోవటం లేదని తెలిపారు. ఇటీవల పార్లమెంట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టంలో, అణగారిన వర్గాలకు చెందిన బిసి మహిళలకు సబ్ కోటా ఇచ్చేలా సవరణ ప్రతిపాదనకు గానీ, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుకుగానీ, బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటుకుగానీ, చట్టసభల్ల బిసి రిజర్వేసన్ల గురించిగానీ, ఏ రాజకీయపార్టీ పార్లమెంట్‌లో నిలదీయకపోవటం శోచనీయమన్నారు. అణగారిన వర్గాలకు జనాభా దామాషా ప్రకారం వానికి సముచిత స్థానాన్ని కల్పించినపుడే రాజకీయంగా, సామాజికంగా న్యాయం జరినట్టు అవుతుందన్నారు. అందుకే మహాత్మా పూలే, డాక్టర్ అంబేద్కర్‌ల ఆలోచనలకు మేరకు 'సామాజిక న్యాయ సాధనే లక్ష్యం'గా బిసిలు, మిగతా ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలను కలుపుకుని ఐక్యంగా ఉద్యమిద్దామని కేసన పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే పిన్నెల్లి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ టిడిపి ఎన్నికల ఏజెంట్ సుప్రీంకోర్టులో పిటిషన్

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో టీడీపీ ఏజెంట్‌గా వ్యవహరించిన శేషగిరిరావు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిన్నెల్లికి హైకోర్టు ఇచ్చిన అరెస్ట్ మినహాయింపు ఆదేశాలను రద్దు చేయాలని ఆ పిటిషన్‌లో కోరారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో తనపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ రోజు కూడా హింసకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు, ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనపై శేషగిరిరావు మరో పిటిషన్ కూడా దాఖలు చేసాడు, ఆధారాలు ఉన్నప్పటికి ఎమ్మెల్యే పేరు, అనుచరుల పేర్లు లేకుండా కేసు పెట్టినట్లు పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులంటూ ఎమ్మెల్యేకు అనుకూల రీతిలో వ్యవహరించారన్నాడు, ఈ అంశాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేసినట్లు తెలిపాడు. అంత తీవ్ర ఘటనలు జరిగినప్పటికి బెయిల్ రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

ఈ రెండు పిటిషన్లపై సుప్రీం కోర్టు సోమవారం విచారణ చేపట్టనుంది.

# తిరుమల సమాచారం

## కలియుగవైకుంఠంలో 'జైశ్రీరామ్' నినాదం

- హనుమజ్జయంతిన వేడుకగా అభిషేకాలు



**తిరుమల,జూన్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండల్లో శనివారం ఉదయం నుండి రాత్రి వరకు "జైశ్రీరామ్" నినాదాలు ప్రతిధ్వనించాయి. హనుమజ్జయంతి పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం తిరుమలలో మరో ప్రసిద్ధ క్షేత్రం అంజనాద్రి పర్వతాల్లో జన్మించిన "బాలాంజనేయస్వామి ఆలయంలో బాలాంజనేయునికి, అంజనా దేవికి" విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆంజనేయస్వామి జన్మస్థలంగా ఆకాశగంగ ప్రాంతంలోని అంజనాద్రి పర్వతంపై వందల సంవత్సరాల క్రిందట అంజనాదేవి సమేత బాలాంజనేయస్వామి వెలిసినట్లు చారిత్రక ఆధారాలు, పురాణాల కథనంతో నాలుగేళ్ళ క్రిందట టిటిడిఅధికారులు పునరుద్ధాటించారు. శనివారం ఎంతో విశిష్టమైన రోజు కావడం, హనుమజ్జయంతి పర్వదినం రావడంతో బాలాంజనేయస్వామికి **ఉపచారాలు, పంచామృత :** స్నపన తిరుమంజనం నిర్వహించారు. లోకక్షేమం కోసం స్వామికి ఎంతో ప్రీతిపాత్రమైన మల్లెలతో సహస్ర నామార్చన జరిపించారు. అంతకుముందు ఉదయం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు, ఆలయ పార్‌పత్తేదార్ తులసీప్రసాద్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ సెల్వం, వేదవిజ్ఞానపీఠం పండితులు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. బాలాంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**జపాలి తీర్థంలో...:** తిరుమలగిరుల్లోని పాపవినాశనం మార్గంలో జపాలి తీర్థంలో కొలువైన ఆంజనేయస్వామికి హనుమజ్జయంతి పర్వదినాన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. జపాలి మహర్షి త్రేతాయుగంలో ఆకాశగంగలో స్నానం చేయడంతో హనుమంతుడు ప్రత్యక్షమై వరాలిచ్చారని,అనంతరం ఇక్కడ జాపాలి తీర్థంలో హనుమంతుని విగ్రహాన్ని ప్రతిష్టించారని తెలిపారు. ఇక్కడి స్వామివారిని, స్వామి జన్మస్థలం అంజనాద్రిని భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. అలాగే ఏడుకొండల వెంకన్న ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయాస్వామి ఆలయంలో స్వామివారికి వేదమంత్రోచ్ఛరణలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

**తొలిసారిగా మాల్‌పూరి ప్రసాదం:** తిరుమల జపాలిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు తొలిసారిగా మాల్‌పూరి ప్రసాదాన్ని విక్రయిస్తున్నట్లు హథీరాంజీమఠం పరిపాలన అధికారి రమేష్ తెలిపారు. హనుమంతుని జయంతి సందర్భంగా శనివారం నుండి ప్రతిరోజూ భక్తులకు విక్రయిస్తారు. 20రూపాయలు ఈ మాల్‌పూరి ప్రసాదం ఎంతో రుచికరంగా ఉందని, భక్తుల నుండి విశేష స్పందన లభించింది.

## ఇప్పుడు రాను.. రాలేను..

## మండలి చైర్మన్‌కి వైఎస్సార్సీ ఎమ్మెల్సీ ఇందుకూరి రివర్స్ గేర్‌లో ఆన్సర్



**విజయనగరం, జూన్ 1 ప్రభాతవార్త ప్రతినిధి** మండలి చైర్మన్‌కి వైసీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు రివర్స్ గేర్‌లో ఆన్సర్ ఇచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రఘురాజు స్వంత పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఆయన సతీమణిని కూడా సాక్షాత్తూ లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నట్టు ఆధారాలు కూడా ఉన్నాయి. వీటన్నింటినీ కలగలిపి ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందిగా పార్టీ నేతలు మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తన వద్దకు హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా రఘురాజుకి మండలి చైర్మన్ తాఖీదు పంపారు. కానీ రఘురాజు ఈ తాఖీదును సీరియస్‌గా తీసుకోలేదు. దీంతో మండలి చైర్మన్ మరోసారి రఘురాజుకి నోటీసు పంపారు. దీనికి రఘురాజు రెస్పాండ్ అయ్యారు. తనకు అనారోగ్యంగా ఉందని, ఇప్పుడు రానని, రాలేనని ఆయన చైర్మన్‌కి సమాధానమిచ్చారు. ఈ నేపథ్యంలో రఘురాజు ఎపిసోడ్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆయనపై వేటు తప్పకపోవచ్చని సర్వత్రా చర్చ జరుగుతోంది. మరి మండలి చైర్మన్ రఘురాజు వ్యవహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో, దానిపై రఘురాజు ఎలా రియాక్ట్ అవుతారో వేచి చూడాలి.

# దక్షిణ కైలాసంలో హనుమజ్జయంతి వేడుకలు

## 16కాళ్ల మండపంలో ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16 కాళ్ళ మండపం వద్ద శనివారం హనుమజ్జయంతి వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ధార్మిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఇఓ ఎస్ వి నాగేశ్వరరావు ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఏర్పాట్లును ఆయనే ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఆలయంలోని 16 కాళ్ళ మండపంలో వెలసిన హనుమజ్జయంతి వేడుకలను స్థానిక సంప్రదాయం మేరకు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. శనివారం కావటంతో ఆలయానికి రద్దీ అధికంగా ఉండటంతో జయంతి పూజలు, అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఇక్కడి స్థంభంపై ఉన్న మారుతి విగ్రహానికి ప్రతి మంగళవారం పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ హనుమజ్జయంతి సందర్భంగా కలశం ఏర్పాటు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి నిర్వహించిన చందనాలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంది. తరువాత ధూప దీప నైవేద్యాలను అందించారు. పూర్ణహారతులందించారు. ఈ సందర్భంగా భక్తులు జైహనుమాన్ అంటూ నినాదాలు చేసారు. అభిషేకాలు, హోమాలు, కలశస్థాపన పూజలను అర్చకులు తులసీ నిర్వహించగా వేదపండితులు మారుతీశర్మ, అర్చకులు తులసీ శర్మ, వారి సహచరులు వేద మంత్రాలను పఠించారు. పూజలకు సంబంధించిన ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరి యాదవ్ పర్యవేక్షించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ముత్యాలమ్మగుడి వీధిలో వెలసిన అభయ అంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో వెలసిన హనుమంతుని విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఉదయం 11 ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. కాగా మధ్యాహ్నం భక్తులకు నిత్యాన్న ప్రసాదం, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ



సందర్భంగా ముత్యాలమ్మగుడి వీధి అంతా కాషాయ జెండాలతో ముస్తాబు చేసారు. ఆలయం వద్ద భక్తులు భారీ ఎత్తున రావటంతో నిర్వాహకులుచక్కటి ఏర్పాట్లు చేసారు. అభిషేకం తిలకించుటకు వీలుగా ఏర్పాట్లు చేసారు.

## అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జూన్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు నిరంతరాయంగా....లేదనే మాట వినిపించకుండా అక్షయపాత్రలా అందిస్తున్న అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళా లిస్తున్నారు. శనివారం ఉదయం తమిళనాడు చెన్నైకి చెందిన కిరోరిమల్ కాశీరామ్ మార్కెటింగ్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 10లక్షల రూపాయలు చెక్కును అందించింది. ఈ విరాళాలను తిరుపతిలో ప్రతినిధి రాఘవేంద్ర తిరుమలలో ఆలయం ముందు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.



# 'సజ్జల'పై ఎఫ్ఐఆర్‌తో వైఎస్సార్సీ నేతలకు షాక్

## టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు

**అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు అవ్వటం, వైఎస్సార్సీ నేతలు షాక్‌లో ఉండటంతో ఎక్కడ కార్యకర్తలు దూరం అవుతారేమోనని, వైఎస్సార్సీ సొంత మీడియాలో చంద్రబాబుపై తప్పుడు రాతలకు పూనుకున్నారని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు మండిపడ్డారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు. నీలి మీడియాలో కథనాలుచూస్తుంటే పూర్తిగా దిగజారిపోయారని అన్పిస్తోందని అన్నారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాత్రిని పగలు. పగలుని రాత్రి అని రాయటం ఎంత అబద్ధమో అలానే రాస్తున్నారని అన్నారు. చీఫ్ ఏజెంట్ల సమావేశానికి చంద్రబాబు రాకుండానే వచ్చినట్టు తప్పుడు రాతలు రాయటం సిగ్గుచేటని అన్నారు. చంద్రబాబు హైదరాబాద్‌లో ఉన్నారని అన్నారు. అచ్చెన్నాయుడు రావాల్సి ఉండగా, అనారోగ్యంతో ఆయన రాలేదన్నారు. మాజీ మంత్రి యనమల, పల్లె రఘునాధరెడ్డి, మాజీ ఐపిఎస్ అధికారి లక్ష్మయ్య, మాజీ సెర్ప్ సిఇఒ కృష్ణమోహన్, శ్రావణ్‌కుమార్, తాను ఆ కార్యక్రమంలో పాల్గొని కౌంటింగ్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేశామని అన్నారు. వారి అనుమానాలను నివృత్తి చేశామని తెలిపారు. అవసరమైతే, తిరగబడమని చెప్పటం సజ్జల అహంకార పూరిత చర్యలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సజ్జల మీద ఎఫ్ఐఆర్ రిజిస్టర్అవ్వటం వైఎస్సార్సీ నేతలకు షాకింగ్ న్యూస్ అని అన్నారు. అది ఓర్వలేక వారి మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇంతకంటే దిగజారుడుతనం లేదన్నారు. సజ్జలకు దమ్ముంటే చంద్రబాబు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడారని పోలీసులకు ఫిర్యాదు చేసుకోవచ్చని అన్నారు. సజ్జల పతనం స్టార్ట్ అయ్యిందని అన్నారు. వైఎస్సార్సీ ఇక ఉండదన్నారు.

## తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లో వినిపించని గోవిందనామం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠం...ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రమైన తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లో గోవింద నామం వినిపించడంలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా తిరుమల-తిరుపతి మధ్య ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా టిటిడి ఉన్నతాశయంతో పలురకాల ప్రణాళికలు అమలుచేస్తున్నా ఇవేమీ ఆర్టీసి అధికారులకు పట్టడం లేదు. తిరుమల నుండి తిరుపతికి,తిరుపతి నుండి తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లో ,విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సుల్లోనూ కనీసం భక్తిపారవశ్యం "గోవింద"నామం వినిపించడంలేదు. ఎంతో భక్తిభావంతో ..ప్రశాంత మనస్సుతో తిరుమలకు వచ్చే భక్తులకు తిరుపతి ఆర్టీసి బస్టాండు,రైల్వే స్టేషన్,విష్ణునివాసం తదితర ప్రాంతాల నుండి ఆర్టీసిబస్సులు గమ్యస్థానం చేరుస్తాయి. భక్తులు వెళ్ళే బస్సుల్లో గోవింద నామం వినిపించడంలేదు. ఘాట్‌లో ప్రయాణం ఎంతో ప్రమాదభరితం. అడుగడుగునా ఆపదమొక్కులవాడు రక్షగా వుండాలని.... తమతో రావాలని భక్తులు ప్రార్థిస్తుంటారు. ప్రయాణం సురక్షితంగా సాగి... నీ దర్శనం చేసుకోవాలని భక్తులు కోరుతుంటారు. ఇప్పటికీ కొంతమంది ఉత్తరాంధ్ర భక్తులు, మహారాష్ట్ర, తమిళనాడు భక్తులు బస్సుల్లో గోవింద నామాలు చేస్తుంటారు. అయితే పూర్తిస్థాయిలో ఇవి ఆచరణకు నోచుకోవడంలేదు. తిరుమల తిరుపతి మధ్య రోజూ 480వరకు బస్సులు నడుస్తున్నాయి. 2వేలవరకు ట్రిప్పులు తిరుగుతున్నాయి. ప్రతిరోజూ 60వేలమంది భక్తులను చేరవేస్తున్నాయి. ఈ బస్సుల్లో గోవిందనామం వినిపింపజేయాలని పలువురు భక్తులు కోరుతున్నా అటు టిటిడి అధికారులు ఇటు ఆర్టీసి అధికారులు పట్టించుకోవడంలేదు.

# వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా

## - మధ్యప్రదేశ్ సిఎం మోహన్‌యాదవ్



**తిరుమల, జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామివారి దీవెనలు అందరిపై ఉండాలని కోరినట్లు మధ్యప్రదేశ్‌సిఎం మోహన్‌యాదవ్ తెలిపారు. శనివారం వేకువజామున ఆయన కుటుంబంతో కలసి సాంప్రదాయదుస్తుల్లో సుప్రభాతసేవలో శ్రీవారిని దర్శించుకున్నారు.

ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో సాంకేతిక పనులు- రైళ్లకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జూన్ 1 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో కొత్తగా నిర్మించిన మూడవ రైలు మార్గం అనుసంధాన పనులు కారణంగా తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైల్వే జోన్ పరిధిలోని గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో సికింద్రాబాద్ డివిజన్, ఖాజీ పేట-బల్హార్షా సెక్షన్ ఆసిఫాబాద్-రెచ్ని రోడ్ స్టేషన్‌ల మధ్య తాజాగా పూర్తి చేసిన మూడవ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేసే సాంకేతిక పనులను ఇరవై రోజులపాటు యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్న కారణంగా ఈ మార్గంలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**రద్దు చేసిన రెగ్యులర్ రైళ్లు :** ఖాజీపేట- షోలాపూర్-బల్హార్షాల-ఖాజీపేట్‌ల మధ్య తిరిగే నెంబర్ 17003/04 డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 17 నుంచి జులై 06 వరకు రద్దు చేశారు. సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 12757/58 డైలీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఈ నెల 23 నుంచి జులై 06 వరకు రద్దు చేశారు. ఈ నెల 23, 25, 30 జులై 02, 07 తేదీల్లో మంగళ, ఆది వారాల్లో చెన్నై నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్ 12967 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 21, 23, 28, 30, జులై 05 తేదీల్లో ప్రతి శుక్ర, ఆదివారాల్లో జైపూర్ నుంచి చెన్నైకు బయల్దేరే నెంబర్ 12968 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27, 29, జులై 04, 06, తేదీల్లో గురు, శనివారాల్లో మైసూర్ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్ 12975 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 24, 26, జులై 01, 03 తేదీల్లో సోమ, బుధశారాల్లో జైపూర్ నుంచి మైసూర్‌కు బయల్దేరకే నెంబర్ 12976 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 26 జులై 03 తేదీల్లో బుధవారాల్లో యశ్వంత్‌పూర్ నుంచి లక్నోకు బయల్దేరే నెంబర్ 12539 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28, జులై 05 తేదీల్లో శుక్రవారాల్లో లక్నో నుంచి యశ్వత్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 12540 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు. ఈ నెల 25, జులై 02 తేదీల్లో మంగళవారాల్లో దర్భాంగ్ నుంచి మైసూర్‌కు బయల్దేరే నెంబర్ 12577 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28, జులై 05 తేదీల్లో శుక్రవారాల్లో మైసూర్ నుంచి దర్భాంగకు బయల్దేరే నెంబర్ 12578 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈనెల 20, 27, జులై 04 తేదీల్లో గురువారాల్లో రాజేంద్ర నగర్ టెర్మినల్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22353 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 23, 30 జులై 07 తేదీల్లో ఆదివారాల్లో బెంగుళూరు నుంచి పాట్నా జంక్షన్‌కు బయల్దేరే నెంబర్ 22354 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 30, తేదీల్లో ఆదివారాల్లో యశ్వంత్‌పూర్ నుంచి జాబల్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 12193 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 22, 29 తేదీల్లో శనివారాల్లో జాబల్‌పూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12194 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 25 జులై 02 తేదీల్లో మంగళవారాల్లో బిలాస్‌పూర్ నుంచి తిరుణవేలికు బయల్దేరే నెంబర్ 22619 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 23, 30 తేదీల్లో ఆదివారాల్లో తిరుణవేలి నుంచి బిలాస్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 22620 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27 జులై 04వ తేదీల్లో గురువారాల్లో భగత్‌కీ కోఠి జోధ్‌పూర్ నుంచి మన్నార్ కోడికు బయల్దేరే నెంబర్ 22673 ఎక్స్‌ప్రెస్‌ను,

ఈ నెల 24 జులై 01 తేదీల్లో సోమవారాల్లో మన్నార్ కోడి నుంచి భగత్ కీ కోఠి జోధ్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 22674 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 30, జులై 07 తేదీల్లో ఆదివారాల్లో ఖాజీపేట నుంచి పూణేకు బయల్దేరే నెంబర్ 23152 ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు.

# భక్తజనసంద్రంగా తిరుమల

## - సర్వదర్శనానికి 30గంటలుపైగానే



**తిరుమల,జూన్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగింపుకు వస్తుండటం... వారాంతం ,వరుససెలవులతో ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. శనివారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడు కిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 30గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే జూన్ 15వరకు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా. శనివారం సాయంత్రానికి 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా మరో 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.

శుక్రవారం రాత్రివరకు 67,873మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. సాధారణంగా శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. తిరుమలేశునికి ఎంతో ముఖ్యమైన శనివారంరోజు స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# జగన్‌రెడ్డి అరాచక పాలనకు సమయం దగ్గరపడింది

## టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండి రాకేష్



**అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారం నుంచి వైదొగలపోగే సమయంలోనే జగన్‌రెడ్డి కరెంట్ బిల్లులు పెంచి జనం నడి విరిచారని టిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షుడు దూండి రాకేష్ దుయ్యబట్టారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెటి ప్రజలసొమ్ముతో విమానాలు, హెలికాప్టర్లలో జగన్ తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. పోతూపోతూ మరోసారి కరెంట్ బిల్లులు పెంచి జనం నడిని విరిచారని అన్నారు. వ్యాపారులను కూడ ఇబ్బంది పెట్టారన్నారు. ప్రజల సొమ్ముతో హెలికాప్టర్లు, విమానాల్లో తిరుగుతూ ప్రజలను అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని జగన్‌రెరడ్డి అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనకు ముగింపు పడిందన్నారు. వైఎస్సార్సీ నేతలుచేసిన తప్పులు వారి కళ్ల ముందు కన్పిస్తున్నాయని అన్నారు. వైఎస్సార్సీ నేతల గుండెలు లబ్‌డబ్ అని కొట్టుకుంటున్నాయని అన్నారు. భవిష్యత్ ఏంటో తెలియక దేవాదాయ శాఖ మాజీ మంత్రి వెల్లంపల్లి గుళ్ల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. విదేశాల నుంచి తిరిగి వచ్చిన జగన్ మొట్టికాయలు వేయటంతో బూడిద రమేష్ మీడియా సమావేశం పెట్టారన్నారు. చంద్రబాబు నాయుడు పర్యటన వివరాలు బయట పెట్టాలంటా? లోకేష్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలంటా? నీవెవరు జోగి రమేష్? నీకేంటి సంబంధం అని ప్రశ్నించారు.. టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్ గురించి మాట్లాడే ముందు మీ నాయకుడు పాస్‌పోర్టులుఎక్కడ ఉన్నాయో చూసుకోండి అని అన్నారు.

విత్తనాల కొరత రైతులను కలవర పెడుతోంది. వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రాష్ట్రంలో విత్తన కొరత మొదలైంది. జీలుగ, జనుము, పిల్లిపెసర తదితర పచ్చి రొట్టతో పాటు, పత్తి విత్తనాల కొరత కూడా ఉంది. వివిధ ప్రాంతాల్లో వ్యాపారులు విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారు. సాధారణ ధరకు పత్తివిత్తనాలు లభించేపరిస్థితి లేకుండాపోయింది. విత్తనాలకోసం షాపులకు వెళితే తాము కోరుకున్న కంపెనీలవి కావాలంటే అధిక ధరలు పెట్టాల్సి వస్తోంది. రైతులు గతంలో తాము సాగుచేసిన కంపెనీల విత్తనాలే అడుగుతున్నారు. ఇతర కంపెనీలవి కొనేందుకు మొగ్గు చూపడం లేదు. ప్రయోగాలు చేసే ఓపికలేక కొన్ని కంపెనీలకు చెందిన విత్తనాల కోసమే ప్రయత్నిస్తుండటంతో పలువురు వ్యాపారులు వాటినే సొమ్ము చేసుకుంటున్నారు. మరికొన్ని జిల్లాల్లో తమకు కావాల్సిన విత్తనాలు అందుబాటులోలేకపోవడంతో సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాలకువెళ్లి అవసరమైనవాటిని అధిక ధరలకు తెచ్చుకుంటున్నారు. కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల తదితర జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. రైతుల నమ్మకాన్ని కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. 860 రూపాయలకు లభించే విత్తనాల ప్యాకెట్ను 1,600 రూపాయలకు అమ్ముతున్నారు.కొన్నిచోట్ల ఈ ధర వివిధ కంపెనీలవి అయితే 2వేల రూపాయల వరకు పలుకుతోంది. రైతులు ఎక్కువ కోరే కంపెనీల విత్తనాలు తమవద్ద లేవని నోస్టాక్ బోర్డులు పెడుతున్నారు. అవే కావాలని ఒత్తిడి తెస్తే అధిక ధర అవుతుందని, వాటిని తెప్పించి ఇస్తామని పలువురు కృత్రిమ కొరతను సృష్టిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారు. అమాయకులైన రైతులకు ఎరవేసి నకిలీ, నాసిరకం విత్తనాలు అంటగడుతున్నాయి. రైతులను లక్కీడ్రాల పేరుతో మోసం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బుకింగ్ చేయడంతోపాటు, బహుమతులు అంటూ బురిడీ కొట్టిస్తున్నారు.

# రైతన్నకు విత్తన కష్టాలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో వానాకాలం సీజనుకు సంబంధించిన విత్తన సమస్యలు రైతులను కలవర పెడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలు కలిపి 1.34 లక్షల ఎకరాల్లో సాగవుతాయని లెక్కవేసింది. ఇందుకు అనుగుణంగా విత్తనాల రైతులకు అందుబాటులో ఉండాలని ప్రైవేటు కంపెనీలకు ప్రభుత్వం స్పష్టం చేసినా క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదు. రైతులకు అవసరమైన జీలుగ, జనుము,పత్తి తదితర విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో ఆందోళనలకు దిగుతున్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేట్లో రైతులు జీలుగ విత్తనాల కోసం క్యూలో పట్టాదారు పాస్పుస్తకాలు పెట్టడంతో పాటు ధర్నాకు దిగారు. పుల్కల్, చౌటకూరు మండల కేంద్రాల్లో రైతులు జీలుగ విత్తనా కోసం బారులు తీరారు. మెదక్ జిల్లా తుప్రాన్, వెల్దుర్తి తదితర మండలాల్లోనూ రైతులు చెప్పులు క్యూలో పెట్టి నిరీక్షించారు. విత్తనాలు అందించాలని రాస్తారోకోలు చేశారు. సిద్దిపేట్ జిల్లా మిరుదొడ్డి, దుబ్బాకలో కూడా రైతులు జీలుగ విత్తనాల కోసం క్యూ కడుతున్నారు. వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయడం,విత్తనాలు అందజేయడంలో తీవ్రజాప్యం చేస్తుండడంతో రైతులు వరుసలో నిలబడలేక పట్టాదారు పాసుపుస్తకాలు, చెప్పులు క్యూలో పెట్టి గంటల తరబడి పెడుతున్నారు. సంగారెడ్డి జిల్లాకు 1981 క్వింటాళ్ల జనుము విత్తనాలు అవసరం కాగా, ఇప్పటివరకు 1,300 క్వింటాళ్లు మాత్రమే సరఫరా చేశారు. జీలుగ విత్తనాలు 3,900క్వింటాళ్లు కావాల్సి ఉండగా, 1,800 క్వింటాళ్లను సరఫరా చేసింది. ఇంకా 2,100 క్వింటాళ్ల విత్తనాలు జిల్లాకు రాలేదు. ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పత్తి, పచ్చిరొట్ట విత్తనాలు సరిపడా లభ్యం కావడం లేదు. పచ్చి రొట్ట విత్తనాలు జీలుగ, పిల్లిపెసర, జనుము అందుబాటులో లేకపోవడంతో విత్తనాల కోసం కేంద్రాల వద్ద బారులు తీరి తమవంతు వచ్చేసరికి అవి అందుతాయో లేదా అనే రైతులు ఆందోళన చెందుతున్నారు. జగిత్యాల, మల్యాల, నూకపల్లిలో పచ్చి రొట్ట విత్తనాల కోసం రైతులు పడరాన్ని పాట్లు పడుతున్నారు. అవసరానికి సరిపడా పచ్చి రొట్ట విత్తనాలు లేకపోవడంతో అధికారులు ఒక్కో రైతుకు30 కేజీల బ్యాగ్ ఒక్కటి మాత్రమే ఇస్తున్నారు. మెదక్, కరీంనగర్, సూర్యాపేట్, కామారెడ్డి,జగిత్యాల, వరంగల్,నిర్మల్, ఖమ్మం తదితర జిల్లాల్లో మండల కేంద్రాల్లో జీలుగ, జనుము విత్తనాల కోసం రైతులు కాపలా కాస్తున్నారు. తెలంగాణ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నేషనల్ సీడ్ కార్పొరేషన్ జీలుగ, జనుము విత్తనాలను సరఫరా చేస్తామని టెండర్లు తీసుకున్నారని, అయితే వాటిని సరఫరా చేయడంలో జాప్యం అవుతోందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. కరీంనగర్ జిల్లాలో జీలుగ విత్తనాలు ఒక్క బ్యాగు మాత్రమే ఇస్తున్నా, ఇవి కూడా మధ్యలోనే అయిపోయి క్యూలో గండల



కొద్దీ ఉన్న రైతులు వెనక్కివెళ్లిపోవాల్సి వస్తోంది. ఆదిలాబాద్‌లో పత్తి విత్తనాల కోసం రైతులు అధిక సంఖ్యలో వస్తున్నారు.ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే ఇస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఒకరినొకరు తోసుకునే పరిస్థితి వరకూ వచ్చింది. తమపై లాఠీ చార్జి చేశారని రైతులు, అవన్నీ తప్పుడు వార్తలని అధికారులు ప్రకటించారు. ఇదే జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పత్తి విత్తనాలు లేవని చెప్పడంతో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఆర్‌సీహెచ్ 659రకానికి చెందిన పత్తి విత్తనాలు కావాలంటున్నా అవి లేవని నోస్టాక్ బోర్డులు పెడుతున్నారు. కొన్నిచోట్ల విత్తనాలను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. విత్తనాలను బ్లాక్‌లో ఎక్కువ ధరలకు అమ్ముతున్నారంటూ ఆగ్రహించిన రైతులు ఆందోళన చేశారు. మరికొన్ని జిల్లాల్లో 475 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్‌ను రూ.864కుగాను వెయ్యి నుండి రూ.1,300 లకు పైబడి అవసరం, అవకాశాన్ని బట్టి అమ్ముతున్నారు. ఇదే అదనుగా కొందరు అక్రమార్జన పరులు మంచి విత్తనాల్లో నాసిరకం కలుపుతూ రైతులకు అంటగడుతున్నారు.ఇక పలు జిల్లాల్లో విత్తన ప్యాకెట్లు మూడు కొంటే చాలు ఎద్దులు జత లేదంటే నగదు, ఇంకా రకరకాల గిఫ్ట్ ప్యాక్‌లంటూ మభ్యపెడుతున్నారు. గతంలో కూడా కొన్ని కంపెనీలు అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడం, గిఫ్టుల పేరుతో దాదాపు 5 వేల మంది రైతుల వద్ద




నుండి ఒక్కొక్కరి వద్ద రూ.200 నుండి రూ.400 వరకూ లక్కీ డ్రా పేరిట వసూలు చేశారు. గిఫ్ట్ మాత్రం ఎవరికి రాలేదు సరికదా, ఇచ్చిన మిరప, పత్తి తదితర విత్తనాలు సైతం కాత, పూత లేక పెట్టుబడి సైతం నష్టపోవాల్సి వచ్చింది.ఇప్పుడు కూడా అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు విత్తనాలు, గిఫ్ట్‌ల పేరుతో మళ్లీవసూలు చేస్తున్నారు. తక్కువ ధరలకు కొనుగోలు చేసి, వాటిలో నకిలీ, నాసిరకం విత్తనాలను కలిపి, బ్యాగ్‌లను మార్చి హైబ్రీడ్‌సీడ్ పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ముఖ్యంగా వరికి సంబంధించి కిలో విత్తనాలు రూ.100కు కొనుగోలు చేసి నాసిరకం విత్తనాలను కలిపి వాటిని రూ. 450కు అమ్ముతున్నారు. ఈ విధంగా బీపీటీ, ఆర్‌ఎస్‌ఆర్, 1001, 1010 రకాలతో పాటు, నోటిఫైడ్ వరి విత్తనాలను అమ్ముతున్నారు. అలాగే నిషేధిత బిటి 3పత్తి విత్తనాలను అంటగడుతున్నారు. మార్కెట్లో దొరక ఇబ్బందులు పడుతున్న పలువురు రైతులు ఈ కల్తీ,నాసిరకం పత్తి విత్తనాల బారిన పడుతున్నారు. కాగా సన్నరకం ధాన్యానికి రూ.500ల చొప్పున బోనస్‌ను రాష్ట్ర సర్కార్ ప్రకటించడంతో రైతాంగం దృష్టి వీటిపై పడింది. అయితే సన్నరకం వరి విత్తనాలకు ఎటువంటి ప్రోత్సాహాన్ని ఇవ్వడం లేదు. గతంలో రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు క్వింటాకు రూ.1,000 మేర సబ్సిడీగా భరించగా, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వందాన్ని పూర్తిగారద్దు చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీన్ని పట్టించుకోలేదు. దీంతో సన్నరకాల విత్తనాలను ప్రైవేటు సంస్థలు ఇష్టా రాజ్యాంగా ధరలను వసూలు చేస్తున్నాయి. మరోపక్క రాష్ట్రంలో ఎక్కడా పత్తి విత్తనాలకు కొరత లేదని వ్యవసాయ శాఖ స్పష్టతనిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 1.26కోట్ల పత్తివిత్తన ప్యాకెట్లకుగాను, 49.71 లక్షల ప్యాకెట్లు సరఫరా చేస్తే ఇప్పటివరకూ 9.20 లక్షల ప్యాకెట్లు విక్రయించినట్లు తెలిపింది. అలాగే 109.15 కోట్ల రూపాయల సబ్సిడీతో 1.95 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీకి ప్రతిపాదించగా, 66.81 కోట్ల రూపాయల సబ్సిడీతో 1.27 లక్షల క్వింటాళ్లు సరఫరా చేసినట్లు స్వయంగా సంబంధి మంత్రి ప్రకటించారు. ఇక స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌లు అక్కడక్కడా దాడులు చేస్తూ నకిలీ, అక్రమ విత్తనాలను పట్టుకుంటున్నారు.కరీంనగర్ జిల్లా రామగుండం ప్రాంతంలో నిషేధిత నకిలీ బిటి3పత్తి విత్తనాలు 5.5 క్వింటాళ్లు పట్టుకున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో 260కిలోల నకిలీ పత్తి విత్తనాలు, శాలిగౌరారంలో ఒక వ్యక్తి నుండి 20కిలోలు, ఆదిలాబాద్‌లోని రాంనగర్‌లో నకిలీవిత్తనాల తయారీ కేంద్రంపై దాడి చేసి వివిధ కంపెనీలకు చెందిన 945 పత్తి విత్తన ప్యాకెట్లతో పాటు, 50 కిలోల విడి విత్తనాలు, 330 బ్యాగుల జొన్న విత్తనాలు, వీటి తయారీకి ఉపయోగించే కలర్,కెమికల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని ఒక ఇంట్లో నిల్వఉంచిన 2.21 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు, మంచిర్యాల జిల్లా తాండూరు మండంలో ఒకఇంట్లో 25కిలోలు, ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలో మరో గ్రామంలో 1.50లక్షల రూపాయల విలువైన 70కిలోల నకిలీపత్తి విత్తనాలు సీజ్ చేశారు. ●

# ‘పల్లకీ’ ఎవరిదో?

ఢిల్లీ

**ఎ.వి.వి ప్రసాద్**

సుదీర్ఘంగా సాగిన ఎన్నికల ప్రచారం, ఏడు విడతలుగా సాగిన పోలింగ్ ప్రక్రియ గతవారం ముగియడంతో 18వ లోక్‌సభ ఎన్నికల తతంగం దాదాపు పూర్తయినట్లే. ఇక ఫలితాలు రావడమే తరువాయి.మరో రెండు రోజుల్లో ఆ తతంగం కూడా పూర్తయి పల్లకీ ఎక్కేదెవరో,దిగేదెవరో తేలిపోతుంది.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 17సార్లు సార్వత్రిక ఎన్నికలు జరిగినా అవన్ని ఒక ఎత్తయితే, ఈ 18వ ఎన్నిక ఒక్కటీ మరో ఎత్తు అనేచెప్పాలి. ఎందుకంటే వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీయె మూడోసారి అదృష్టాన్ని పరీక్షించుకొంటుండగా, కాంగ్రెస్ నాయకత్వంలో దాదాపు 18రాజకీయ పార్టీలు ఒక్కవేదికపైకి వచ్చి ప్రత్యర్థిని బలంగా ఢీకొంటున్నాయి. గతంలో కూడా ప్రతిపక్షాలుకూటమిగా ఏర్పడి పోటీచేయడంకొన్ని సందర్భాలలో జరిగినా,ఇంతపెద్ద విపక్ష కూటమి ఏర్పాటు కాలేదు. ఈ పరిస్థితిలో మళ్లీ ఎన్డీయె ప్రభుత్వమే ఏర్పడి మోడీయే ప్రధాన మంత్రి అయితే నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధాని అయిన రికార్డు ఆయన సొంతమవుతుంది. ఇండియా కూటమి గట్టెక్కితే ప్రధాని ఎవరవుతారన్నది ఇంకా తేలవలసి ఉంది. ప్రజాదరణ తగినంత ఉన్నది రాహుల్‌గాంధీకే గనుక బహుశా ఆయనకే ప్రధానికాగల అవకాశాలు కూడా ఉంటాయి.అయితే ఇండియా కూటమికి విజయావకాశాలున్నాయా అన్నది సందేహమే. మొత్తం లోక్‌సభ సీట్లు 543 అయినందున సాధారణ మెజారిటీకి 272 సీట్లు రావలసి ఉంటుంది.గత రెండుఎన్నికలను చూస్తే,బిజెపి వరుసగా 282, 303స్థానాలను సాధించి కొత్త రికార్డు సృష్టించింది. అసలు బిజెపి ఏ ఎన్నికల్లోనైనా సొంతంగా మెజారిటీ స్థానాలు సాధించగలదా? అనే సందేహం అందరిలో ఉండగానే, తన సామర్థ్యాన్ని ఆపార్టీ నిరూపించుకొంది.దానికి రెండు ఎన్నికల ముందు అంటే 2004,09 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ అధికారంలో ఉన్నా ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు 145,206 మాత్రమే.అంటే సాధారణ మెజారిటీ కూడా కాంగ్రెస్ సాధించలేకపోయింది. మిత్రపక్షాల సీట్లతో కలిసి బొటాబొటి మెజారిటీతో యుపిఎ అధికారంలోకి వచ్చింది. కానీ తరువాత రెండు ఎన్నికల్లోను బిజెపిస్వయంగా పూర్తిమెజారిటీతో అధికారంలోకి వచ్చింది. దానికి ఇంకా ముందు జరిగిన ఎన్నికలను ఒక్కసారి సింహావలోకనం చేస్తే ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన సాధారణ ఎన్నికల్లో అంటే 1984 పార్లమెంటు ఎన్నికల్లో మాత్రమే కాంగ్రెస్ అత్యధికంగా 415స్థానాలు సాధించి అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికల్లో వీచిన సానుభూతిపవనాలు కాంగ్రెస్‌ను శిఖరాగ్రానికి తీసుకువెళ్లాయి. అయితే



పార్లమెంటు భవనం

ఆ తరువాత జరిగిన ఎన్నికలు మళ్లీ కాంగ్రెస్‌ను అధఃపాతాళానికి నెట్టివేశాయి. ఆ తర్వాత వరుసగా 1989, 91, 96, 99, 2004, 09 ఎన్నికల్లో ఏ జాతీయపార్టీకి కూడామేజిక్‌ఫిగర్ నంబర్లు రాలేకపోయాయి.సంకీర్ణాలకు మించిన ప్రత్యామ్నాయం లేకపోయింది. ఈసారి బిజెపి కూటమికి 400సీట్లు దాటుతాయని ఆ కూటమి నేతలు అంటుండగా, అంతకాకపోయినా కనీసం 340దాకా అయినా వస్తాయనిప్రత్యర్థులేఅంచనా వేస్తున్నారు. ఆ లెక్క ప్రకారం చూసినా ఎన్డీయె కూటమికే ప్రభుత్వాకాశాలున్నాయనే విషయం స్పష్టమవుతుంది. అతిపెద్ద కూటమిగా ఏర్పడ్డారు గనుక ఇండియా కూటమికి అదనంగా మరికొన్ని సీట్లువచ్చినా, అవి 100 దాటకపోవచ్చని కూడా వారు పేర్కొంటున్నారు. విపక్షం స్కోరు ఇంతకు మించదనేవారు ఎక్కువగా ఉండడంతో, ప్రత్యామ్నాయంగా బిజెపి కూటమే మళ్లీ కనిపిస్తుంది. ఇక్కడ గమనించవలసిన మరో ముఖ్యవిషయం ఉంది.యుపిఎ పదేళ్ల పాలనలో కొన్నిలక్షల కోట్ల రూపాయల కుంభకోణాలు వెలుగులోకివచ్చాయి. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కుంభకోణాలకు పాల్పడిన వారిని ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలోకి వెళ్లిపోయింది. దానిని బిజెపి తనకు అనుకూలంగా ఉపయోగించుకొని సొంతంగా అధిక మెజారిటీని సాధించగలిగింది.2014 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అనేకానేక అవినీతిఆరోపణలలో చిక్కుకొనడంతో,వాటినే తన బాణాలుగా ఉపయోగించుకొని బిజెపి గట్టెక్కింది. బిజెపికి ప్రధాన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్‌కు ఇప్పుడు ఆ అవకాశం లేదు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా,బిజెపి ప్రతిష్ఠను దిగజార్చేఎటువంటి కుంభకోణం వెలుగులోకి రాలేదు. మోడీ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేసే అవకాశం కాంగ్రెస్‌కు లేకపోయింది.దానితో కాంగ్రెస్‌కూటమి తన ప్రచార పంథాను మార్చుకొని ‘గ్యారంటీ’లపై దృష్టిసారించింది ఇలా డబ్బు ఆశజూపి పార్టీలు ఎన్నాళ్లు అధికారంలోకి వస్తాయనేది పక్కన పెడితే, అసలు ప్రచారసరళే పూర్తిగా మారిపోయే విధంగా పార్టీలు వ్యవహరించాయనిపిస్తుంది. కాంగ్రెస్ అన్నిగ్యారంటీలు ఇస్తున్నప్పుడు తాము ఇవ్వకపోతే ఏం బాగుంటుందని బిజెపి కూడా తనకుతోచిన ‘గ్యారంటీ’లను ప్రకటించేసింది.ఇలా అవినీతిపై బాణాలువేసే ప్రచారం నుంచి ‘గ్యారంటీ’లు ప్రకటించే ప్రచారంగా 18వ లోక్‌సభ ప్రచారం కనిపిస్తుంది.ఈఎన్నికలలో ఇదొక ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ ఎన్నికలకు పోటీచేసిన అభ్యర్థులలో నేరచరితుల సంఖ్య బాగాపెరిగిపోవడం కూడా గమనించవలసిన మరోఅంశం. బరిలో నిలిచిన అభ్యర్థులలో 20 శాతం (1,643) మంది నేరచరితులే అన్నదివింటే రేపుచట్టసభల్లోకి ఎలాంటి వ్యక్తులు ప్రవేశించబోతున్నారో అర్థమవుతుంది. చట్టసభలకు లోపల,వెలుపల నేరచరితులే కనిపిస్తుంటే విలువలగురించి మాట్లాడే వారు ఇక ఎక్కడ ఉంటారనే సందేహం తలెత్తుతుంది.2019లో క్రిమినల్ కేసులున్న అభ్యర్థులు 1500 ఉంటే అది ఇప్పుడు 1643కు పెరిగింది. ఈ ఎన్నికల్లో చెప్పుకోవలసిన మరో ముఖ్య విషయం పోలింగ్ వివిధదశల్లో హింసాత్మకఘటనలు తగ్గడం. నాలుగో విడత, ఆరోవిడతలో ఎపి, బెంగాల్, మరికొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు నమోదైనా, ఎన్నిక రద్దు లేదా వాయిదా వరకు ఏది వెళ్లకపోవడం హర్షించవలసిన అంశం. ●

# ట్రంప్ మెడకు హష్‌మనీ ఉచ్చు!

అమెరికా

**గన్ని మోహన్**

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కేసులు వెంటాడుతున్నాయి. శృంగార తార స్టార్మీ డేనియల్‌తో తాను గడిపిన వైనాన్ని తాను బయటికి చెప్పకుండా ఉండేందుకుగాను తనకు 1.30 లక్షల డాలర్లు తన లాయర్ ద్వారా ముట్టచెప్పారని చెప్పిన ఉదంతం ఇప్పుడు ట్రంప్ మెడకు చుట్టుకుంది. ఈ చెల్లింపులు ప్రైవేటు వ్యక్తిగతమే అయినా ఈ మొత్తాన్ని లాయర్‌కు ఇచ్చిన ఫీజు మొత్తంగా ఆయన రికార్డుల్లో చూపించారని ప్రాసిక్యూటర్లు చేసిన ఆరోపణలను రుజువు చేయడంతో ఇప్పుడు ట్రంప్‌కు జులై 11వ తేదీ శిక్ష ఖరారు చేస్తామని న్యాయస్థానం ప్రకటించింది. రిపబ్లికన్ అభ్యర్థిగా తాను మళ్లీ బరిలో నిలుచుంటానని ప్రకటించినప్పటి నుంచి డొనాల్డ్ ట్రంప్‌ను కేసులు చుట్టుముడుతున్నాయి. గత ఎన్నికల్లో ఓటమి సమయంలో అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్స్‌పై దాడిని ప్రోత్సహించారన్న అభియోగాలు ఆయనపై నమోదయ్యాయి. దీనికితోడు వ్యాపార లెక్కలు తప్పుగా చూపించి పన్నులు ఎగవేతకు పాల్పడ్డారన్న కేసు మరోటి ఉంది. ఇప్పుడు ప్రత్యేకించి స్టార్మీ డేనియల్ ఆరోపణలతోపాటు వ్యాపార రికార్డులు తారుమారు చేసారన్న 34 నేరారోపణలు ఆయనపై నమోదయ్యాయి. కేవలం స్టార్మీయే కాదు మాజీ ప్లేబాయ్ మోడల్ కరేన్ మెక్‌డౌగల్‌కు కూడా ఆయన ఇలాగే సొమ్ములు చెల్లించి తన పేరు బయటపెట్టవద్దని హెచ్చరించినట్లు కూడా ప్రాసిక్యూటర్లు ఆధారాలు చూపించారు. మన హట్టన్‌లోని క్రిమినల్ కోర్టు ఆయనను 34 ఆరోపణల కింద దోషిగా గుర్తించినట్లు ప్రకటించింది అమెరికా చరిత్రలో ఒక క్రిమినల్ కేసులో దోషిగా నిలిచిన మొట్టమొదటి మాజీ అధ్యక్షుడుగా ఇప్పుడు రికార్డులకెక్కుతున్న ట్రంప్‌ను ఈ ఒక్క కేసే కాదు మరిన్ని కేసులు వెంటాడుతున్నాయి. అంతేకాకుండా దోషిగా ఒక ప్రధాన పార్టీకి చెందిన మొదటి నేతగా కూడా ట్రంప్ ఇప్పుడు నిలుస్తుండటంతో రిపబ్లికన్లకు కూడా ఈ ట్రంప్ వ్యవహారం శిరోభారంగా మారింది. ఈ ఒక్క కేసే కాకుండా రహస్య పత్రాలను వాష్‌రూమ్‌లో చించారన్న ఆరోపణలు, అఫ్ఘనిస్థాన్ నుంచి సేనల విరమణ, కాప్ ఒప్పందం నుంచి బయటికి రావడం, ఇరాన్ అణు ఒప్పందం తప్పుకోవడం వంటి తప్పులు చేసారని ప్రత్యర్థులు ఆయనపై దారికాచి మరీ ఎన్నికల సమయంలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఇప్పుడు ఈ స్టార్మీ కేసులో జడ్జిమెర్చాన్ నాయకత్వంలోని 12 మంది న్యాయమూర్తుల బృందం తీర్పును వెలువరించింది. శిక్షను కూడా ఖరారు చేస్తామని చెప్పడంతో ఇప్పుడు ట్రంప్ రాజకీయ భవిష్యత్తు మరోసారి అంధకారంలోకి వెళుతున్నట్లుగా ఉంది.



డొనాల్డ్‌ట్రంప్

ఈ కేసులో స్టార్మీ డేనియల్ కేవలం సాక్షిగా మాత్రమే వచ్చారు. మొత్తం 22 మంది సాక్షుల్లో హష్‌మనీ అందుకున్నట్లు చెప్పిన సాక్షి ఈ శృంగార తార. డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది మొదట్లోనే రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా నామినేట్ అయ్యారు. ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌కు ట్రంప్ గట్టిపోటీ ఇస్తారని కూడా ఆయనపై విశ్లేషణలు జోరుగా వచ్చాయి. కానీ ఈ కేసులో ట్రంప్ దోషిగా తేలిపోవడంతో పరిస్థితులు ఇప్పుడు తారుమారయ్యే ప్రమాదం ఉంది. ట్రంప్‌పై నేరం రుజువయితే ఆయనకు ఓటు వేసేదే లేదని ఎగ్జిట్‌పోల్ సర్వేలో పలువురు స్పష్టం చేసారు. ట్రంప్ మద్దతుదారుల్లో కనీసం 16 శాతం మంది ఇప్పుడు ఆయనకు వ్యతిరేకులుగా మారారు. అంతేకాకుండా ట్రంప్ అధ్యక్షుడుగా మళ్లీ ఎన్నికయ్యేందుకు యువ ఓటర్లు విముఖంగా ఉన్నారు. విస్కాన్సిన్, పెన్సిల్వేనియా వంటి ప్రధాన రాష్ట్రాల్లో ట్రంప్‌కు మద్దతిచ్చే వారిలో కొన్ని వేలమంది ఓటర్లు ఇళ్లకే పరిమితం అయ్యే ఛాన్స్‌కూడా ఎక్కువగా ఉంది. కాగా ట్రంప్ వ్యవహారశైలి, పాలనా విధానంపై యువ ఓటర్లు ఆయన అధ్యక్షుడుగా ఉన్న కాలం నుంచే గుర్రుగా ఉన్నారు. శివార్లలో నివసించే విద్యార్థుల్లో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. రిపబ్లికన్ పార్టీవైపు చూసేందుకే ఈ యువ ఓటర్లు ఆసక్తి చూపించడంలేదు. గడచిన ఎనిమిదేళ్లుగా ట్రంప్‌పై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. 2016 ఆయన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కూడా ఆయనపై అనేక కుంభకోణాలకు సంబంధించి ఆరోపణలు వచ్చాయి.ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు జీవితాన్ని తారుమారు చేసే తీవ్రస్థాయి ఆరోపణలు వచ్చినా ట్రంప్ చెక్కు చెదరలేదనే చెప్పాలి. అధ్యక్షుడుగా రెండుసార్లు అభిశంసనలు ఎదుర్కొన్నారు. పదవి చివరి కాలంలో యుఎస్ క్యాపిటల్ భవనంపై గుంపు దాడిచేసినా కూడా రిపబ్లికన్ పార్టీ ఆయన వెన్నంటే నిలిచింది.ఈ కేసులేవీ కూడా ఆయన్ను మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించలేకపోయాయి. కేవలం హష్‌మనీ కేసులోనే దోషిగా తేలడం ఇప్పుడు ఆయన అధ్యక్ష ఎన్నికపై ప్రభావం చూపిస్తుందని చెపుతున్నారు. ఈ కేసులో ట్రంప్ అప్పీలులో విజయవంతం అయితే అధ్యక్షుడుగా ఎన్నికవడం ఖాయం. అలా కాకుండా దోషిగా తేలి జైలుకు వెళ్లాల్సివస్తే ఆయన రాజకీయ జీవితంలో ఒక ప్రధాన మచ్చగా మిగిలిపోతుంది. కానీ ఈ కేసు అమెరికా రాజకీయ చరిత్రలో ఒక అపూర్వసంఘటనగా నమోదవుతుంది. ట్రంప్ దోషిగా తేలడం అన్న అంశంపై నిజమైన తీర్పు నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లు వెలువరిస్తారని, ఆయన ఓటమి పాలయితే హష్‌మనీ కేసులో దోషి అన్న అంశమే రిపబ్లికన్లు ప్రధానంగా తెరమీదికి తెస్తారు. పార్టీకి ఈ అప్రతిష్ట అంటకుండా జాగ్రత్తలు తీసుకుంటారని రిపబ్లికన్లు చెపుతున్నారు. అయితే ఒక్క 1.30 లక్షల డాలర్ల హష్‌మనీ చెల్లింపుతో ట్రంప్ రాజకీయ జీవితం హఠాత్తుగా మలుపులు తిరుగుతున్నదనే చెప్పాలి. ఈ కేసు నుంచి బయటపడి ట్రంప్ తన నిర్దోషిత్వం నిరూపించుకోలేకపోతే భవిష్యత్తులో ఇక ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసే అవకాశామే కోల్పోతారని నిస్సందేహంగా చెప్పగలం. ●

# దేశాభివృద్ధిలో ప్రజారోగ్యం కీలకపాత్ర



డి.జె.మోహనరావు

ఆరోగ్యవంతులైన ప్రజలున్న దేశాలలో అభివృద్ధి ఎక్కువగా ఉంటుంది. దేశాభివృద్ధిలో ప్రజారోగ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఆదాయ అసమానతలు, పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తులు మొదలగు అనేకఅంశాలు ప్రజలఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకారం ఆరోగ్యం అంటే ఏ వ్యాధులు లేకపోవడమే కాదు. ఆరోగ్యం అనేది పూర్తి శారీరక మానసిక సామాజిక శ్రేయస్సు స్థితిని కలిగి ఉండటం. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది ఆరోగ్య హక్కుకు ముప్పు పెరుగుతోంది.శిలాజఇంధనాల దహనం, వాతావరణ సంక్షోభానికి స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే హక్కును దూరం చేస్తోంది. ఇండోర్, అవుట్‌డోర్ వాయు కాలుష్యం ప్రతి ఐదు సెకన్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. ప్రపంచంలో 140 దేశాలు తమ రాజ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి. అయినా కూడా చాలా దేశాలు తమ ప్రజలు ఆరోగ్యసేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం ఆచరణలో పెట్టడం లేదు. 2021లో కనీసం 4.5 బిలియన్ల మంది ప్రజలు ఆరోగ్య హక్కుకు నోచుకోవడం లేదు. నాణ్యమైన ఆరోగ్యసేవలు, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు స్వేచ్ఛను పొందేహక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. మన దేశంలో రాజస్థాన్ ప్రభుత్వం ఆరోగ్యహక్కు బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ అన్ని ప్రజారోగ్య సౌకర్యాలలో ఉచిత సేవలను పొందే హక్కును కల్పించింది. పశ్చిమబంగా ఖేత్ మజ్దూర్ సమితీ కేసులో సుప్రీంకోర్టు సంక్షేమ రాజ్యంలో ప్రజల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని ప్రజలకు తగిన వైద్యసదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంది. పర్మానంద్ కటారా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో ప్రతీ వైద్యుడు ప్రభుత్వ ఆస్పత్రిలో లేదా మరేదైనా ఆస్పత్రిలోనైనా బాధితుడు అమాయకుడైనా లేదా నేరస్థుడైనా ప్రాణాలను రక్షించడానికి తగిన నైపుణ్యంతో తన సేవలను విస్తరించాల్సిన వృత్తిపరమైన బాధ్యతను కలిగి ఉంటాడని తెలిపింది. మెడికల్ ప్రాక్టీషనర్‌గా తమ విధిని నిర్వహించడం బాధ్యతగల వారి విధి అని తెలిపింది. మన రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పించింది. అలాగే ఆర్టికల్స్ 38, 39, 42, 43, 47లలో రాష్ట్రాలుప్రజలకు కల్పించవలసిన ఆరోగ్యానికి సంబంధించిన బాధ్యతలను తెలుపుతున్నాయి. భారత్‌లో దాదాపుగా 10కోట్ల మంది అంటే దేశ జనాభాలో 11.4శాతంమంది మధుమేహంతో జీవిస్తున్నారని ‘లాన్సెట్’లో పబ్లిష్ చేసిన ఒక అధ్యయనం తెలిపింది. కేంద్రఆరోగ్య శాఖ నిర్వహించిన అధ్యయనం ప్రకారం దాదాపు 13.6 (15.3శాతం)కోట్ల మందికి ప్రీడయాబెటిస్ ఉంది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో మధుమేహం ఎక్కువగా ఉంది. మారుతున్న జీవనశైలి, మెరుగైన జీవన ప్రమాణాలు, నగరాలకు వలసలు, అస్తవ్యస్తమైన పనిగంటలు, కూర్చునే అలవాట్లు, ఒత్తిడి, కాలుష్యం, ఆహారపు అలవాట్లలో మార్పు, ఫాస్ట్‌ఫుడ్ సులభంగా అందుబాటులో ఉండటం వంటివి భారతదేశంలో మధుమేహం పెరగడానికి కొన్ని కారణాలు. క్షయవ్యాధి రోగుల సంఖ్య 2022లో 2.42 మిలియన్ల నుండి 2023లో 2.23 మిలియన్లకు స్వల్పంగా తగ్గింది. దేశంలో కేన్సర్ కేసులు 2023లో 1,496,972గా అంచనా వేయగా,2022లో 1,461,427 కేసులు నమోదయ్యాయి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం పొగాకు, మద్యం వినియోగం భారత దేశంలో కేన్సర్ రోగులు పెరగడానికి కారణం. పౌష్టికాహార లోపం మరో సవాలు. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాలను కలిగిస్తుంది. జాతీయ



కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఐదు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లల్లో 35.5 శాతం మంది వయసుకు తగ్గ ఎత్తులేరు. 19.3 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు.32.1 శాతంమంది వారి వయసుకు తగ్గ బరువులేరు. మూడు శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సుగల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహారలోపం ఉంది.రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది. ప్రపంచంలో తలసరి పడకల సంఖ్య తక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రతీ పదివేల జనాభాకు 15 పడకలు అందుబాటులో ఉన్నాయి. జాతీయ ఆరోగ్య విధానం 2017అనేది అన్ని రంగాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వానికి మార్గదర్శకత్వం, మద్దతునిచ్చే ప్రణాళిక. ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం, వ్యాధులను నివారించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకురావడం, ప్రజల నైపుణ్యాలను మెరుగుపరచడం వంటి అనేక పనులను చేయడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలని పాలసీతెలిపింది. ఇది నాణ్యతతో పాటు సరసమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 2025 నాటికి కేన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం, అకాల మరణాలను 25శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023 ప్రకారం భారతదేశం వృద్ధాప్యజనాభా 2050నాటికి మొత్తంజనాభాలో 20.8 శాతానికి రెట్టింపు అవుతుందని అంచనా. ఈ పెరుగుతున్న వృద్ధాప్య జనాభా వయస్సు సంబంధిత ఆరోగ్య సవాళ్లలో పెరుగుదలతో కూడి ఉంటుంది. 2022 ఆర్థిక సర్వేలో ఆరోగ్య సంరక్షణపై భారతదేశం ప్రభుత్వ వ్యయం2021-22లో జిడిపిలో 2.1శాతంగా ఉంది. ఇంతకుముందు 2019-20లో 1.3శాతంగా, 2020-21లో 1.8శాతంగా ఉన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం ప్రతి వెయ్యిమంది జనాభాకు ఒక డాక్టర్ అవసరమని తెలుపగా మనదేశంలో 834 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉన్నారు. జాతీయ వైద్య కమిషన్ ప్రకారం 5.65 లక్షల ఆయూష్ వైద్యులు 13.809 లక్షల అల్లోపతి వైద్యులు ఉన్నారు. అంతేకాక 34 లక్షల నర్సింగ్ సిబ్బంది, 13 లక్షల అనుబంధ ఆరోగ్యసంరక్షణ నిపుణులు ఉన్నారని తెలిపింది.ప్రపంచంలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మనదేశంలోనే ఉన్నారు. ఇందులో 2019, 2021 మధ్య నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదవ రౌండ్ ప్రకారం 15-49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 6.4 శాతం, పురుషులు 4.0శాతం ఊబకాయంతో ఉన్నారు. దేశంలో కేన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6లక్షల నుంచి 2025 నాటికి 15.7లక్షలకు పెరుగుతుందని అంచనా. భారతదేశంలో ప్రస్తుతం దాదాపు 80 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. 2045నాటికి ఈ సంఖ్య 135 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మనదేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు కారణంగా సంభవించే 17.9మిలియన్ల మరణాలలో ఐదవ వంతు భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. అదనంగా రక్తపోటు, అవయవాల జబ్బులు మొదలైనవి అదనం. ఒత్తిడితో కూడిన జీవనశైలి పెద్ద కారణం. క్రమరహిత ఆహారపు అలవాట్లతో మాంసాహారం, జంక్‌ఫుడ్ ఎక్కువగా తీసుకుంటున్నారు. రాత్రులు ఆలస్యంగా నిద్రపోతున్నారు.కనీసం వ్యాయామం చేయడం లేదు. ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. యువతలో నిత్యం పొగాకు, మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతున్నాయి.వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశంఉంది. నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య పెరగడం వలన గాలి కాలుష్యం అవుతుంది. దీనివలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యం వలన పొట్టకు సంబంధించిన వ్యాధులు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి.మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారంభించింది. ●

# ఓటమి భయంతోనే వైఎస్సార్సీ పోస్టల్ బ్యాలట్ వివాదం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్1,ప్రభాతవార్త: ఎన్నికల ఓటమి భయంతోనే అధికార వైకాపా ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్‌పై వివాదాలు రేపేందుకు తంటాలు పడుతోందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. ప్రత్తిపాటి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ ఐదేండ్లుగా ఉపాధ్యయ, ఉద్యోగ వర్గాలను రాచి రంపాన పెట్టి కర్కశంగా అణిచివేసింది చాలక ఇప్పుడు వారి ఓట్ల విషయంలోనూ చిక్కులు పెడుతుండడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. పోస్టల్‌బ్యాలెట్లు జారీ, పోలింగ్ సమయంలోనే సాధ్యమైనంత మందికి ఆ అవకాశం లేకుండా అడ్డుకోవాలని, తమవైపు తిప్పుకోవాలని విఫలయత్నాలు చేసిన వైకాపా ఇప్పుడు ఆ ఓట్లను చెల్లుబాటు కాకుండా చేసేందుకు మోకాలడ్డుతుండటం దారుణమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 4లక్షల44వేల 216 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలింగ్ కావడమే కారణమని అన్నారు. పోలైన మొత్తం పోస్టల్ ఓట్లలో కనిసం 90శాతం తెలుగుదేశం కూటమికే పడ్డాయన్న అంచనాలతో సిఎం జగన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందన్నారు. కీలకమైన స్థానాల్లో అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో ఈ కుట్ర సంఖ్య ఉండటంతో లేనిపోని చిక్కులు పెట్టి ఓటమి నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించిన డిక్లరేషన్‌పై గెజిటెడ్ ఆఫీసర్ స్టాంప్ లేకున్నా బ్యాలెట్ కవరుపై ఓటరు సంతకం లేకపోయినా బ్యాలెట్ పేపర్‌ను తిరస్కరించకూడదని ఎన్నికల సంఘం నిభంధనలు చెపుతున్నా వైకాపా పిర్యాదులు వెనుక మర్మం అంతకంటే మరొకటి లేదని ప్రత్తిపాటి అన్నారు. అయితే అధికార వైకాపాఎంత తల్లకిందులుగా తపస్సు చేసినా వారి దింపుడు కళ్లం ఆశలు ఫలించవని, వైకాపా ఓటమి పోస్టల్ బ్యాలెట్లతోటే ప్రారంభం కానున్నదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ పరిణామాలతో వైకాపా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు శాశ్వతంగా దూరమైపోయిందనే విషయం కూడా స్పష్టం అవుతందని ప్రత్తిపాటి తెలిపారు.

## హెచ్‌ఎం మద్ధాళి శ్రీనివాస్‌కి ఘన సన్మానం

గుంటూరు విద్య,జూన్ 1,ప్రభాతవార్త : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులుగా విశేష సేవలందించి ప్రధానోపాధ్యాయులుగా ఉన్నతమైన విద్యాసేవలను విద్యార్థులకు అందించిన మద్ధాళి శ్రీనివాస్ కి హృదయ పూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



పండిత పరిషత్తు తరుపున తెలియజేస్తున్నామని పండిత పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.సాంబయ్య పేర్కొన్నారు. శ్రీనివాస్ పదవి విరమణ సందర భంగా పండిత పరిషత్ కార్యాలయంలో జరిగిన సన్మాన సత్కార కార్యక్రమంలో సాంబయ్య మాట్లాడారు. ఉమ్మడి గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులుగా మీ సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. రాష్ట్ర రిసోర్సెస్ పర్సన్‌గా మీ సేవలు అమూల్యమైనవని ప్రశంసలు కురిపించారు. ప్రధానోపాధ్యాయులుగా విద్యార్థులకు అత్యుత్తమైన రీతిలోమీరు అందించిన విద్య సేవలు వెలకట్టలేని వని పేర్కొన్నారు. శ్రీనివాస్‌కి ఆ దేవదేవుడైన శ్రీవేంకటేశ్వరుని కరుణతో పదికాలాల పాటు సంతోషంగా హాయిగా ఉండే శక్తి ఇవా వలని భగవంతుని కోరుతున్నాననీ సాంబయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎన్.భాస్కరరావు, బి.బసవలింగయ్య, సిహెచ్ చంద్రమౌళి, పి.శశికిరణ్, కె.సాయిబాబు, కె.సతీష్‌బాబు, తదితర పండిత మిత్రులు, పండిత పరిషత్ జిల్లా, రాష్ట్ర బాధ్యులు పాల్గొని శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు.

## ఎప్పటికీ తెలుగువారి సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణే

గుంటూరు కల్చరల్, జూన్ 1,ప్రభాతవార్త : నిజజీవితంలోనూ మనస్సున మనిషిగా సినీ రంగంలో తనకంటూ ప్రతే్యకతను సంపాదించుకున్న ఘట్టమనేని కృష్ణ ఎప్పటికీ తెలుగువారి సూపరస్టార్‌గా నిలిచిపోతారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగినసినీ నటుడు కృష్ణ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ అభిమానులు పలువురు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో కృష్ణ జయంతి



సందర్భంగా కృష్ణ వీరాభిమాని అవగాహన సంస్థ సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ అధ్యక్షతన జరిగింది. తొలుత కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణ వీరాభిమాని, గాయకుడు శ్యామల కోటిరెడ్డి మాట్లాడుతూ సినీ పరిశ్రమలో మంచి మనిషిగా, నిర్మాతల హీరోగా, నటశేఖరుడిగా, సూపర్‌స్టార్‌గా పిలిపించుకున్న కృష్ణ 340కి పైగా చిత్రాల్లో నటించి తెలుగు ప్రజల మన్ననలు పొందిన విశిష్ట వ్యక్తి అన్నారు. శుభాంజలి కన్వీనర్ మేకల పురుషోత్తమ ప్రసాద్ మాట్లాడుతూ ఈస్టమన్ కలర్, సినిమాస్కోప్, మల్టీకలర్, 70ఎంఎం వంటి మార్పులను తన నిర్మాణ సంస్థ ద్వారా తీసుకొచ్చారన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కేక్ కట్‌చేసి సందడి చేశారు. కార్యక్రమంలో గాయని రజని, కళాంజలి రమేష్, గాయకులు థామస్, బొల్లేపల్లి సుబ్బారావు, రెడ్డిపాలెం కోటిరెడ్డి తదితరులు కృష్ణ సినిమాల్లోని పాటలను ఆలాపించారు.

## ఈసెట్ ఫలితాల్లో జివిఆర్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య, జూన్ 1,ప్రభాతవార్త : మే 8వ తేదిన జరిగిన ఏపి ఈసెట్ ఫలితాల్లో జివిఆర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని సంస్థ డైరెక్టర్ తురకా వీరయ్య తెలిపారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగం నుండి జె.వెంకటేశ్వర్లు 132 మార్కులతో రాష్ట్రస్థాయిలో 60వ



ర్యాంకు, ఎం.దీప్తిక 218, సిహెచ్ సారిక, కె.రోహిణి ప్రియంవద 381, షేక్ వానిష్మా 619, ఎం.లహరి 918, సిహెచ్ రాజశేఖర్‌రెడ్డి 944 ర్యాంకులను సాధించారని పేర్కొన్నారు. కెమికల్ విభాగం నుంచి తెలంగాణా ఈ సెట్లో రాష్ట్రసా థయిలో 51వ ర్యాంకు ఏపిలో 206ర్యాంకును సాధించినట్లు ఆయన తెలిపారు. ఈసీఈ బ్రాంచ్ నుంచి ఎస్.వెంకటరమణ ఏపి రాష్ట్రస్థాయిలో 297, జి.రమ్యశ్రీ 744, షేక్ నాగూర్ భాష 916, జి.హరికృష్ణ 982, కె.భావన 1006ర్యాంకులను సాధించినట్లు ఆయన చెప్పారు. సివిల్ బ్రాంచ్ నుంచి ఎం.జయరాజు 975ర్యాంకును, మెకానికల్ బ్రాంచ్‌నుంచి సూర్య రోహిత్ 712ర్యాంకులను సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులను సాధించి విద్యార్థులను ప్రొఫెసర్ రత్నబాబు, డైరెక్టర్ వీరయ్య, స్ఫూర్తి కాంపిటీషన్ డైరెక్టర్ శివన్నారాయణ, స్పోకెన్ ఇంగ్లీష్ అధ్యాపకులు ఓ.శ్రీనివాస్, ఈసెట్ అధ్యాపకులు వి.అమలదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి రాష్ట్ర జీవవైవిధ్య మండల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

గుంటూరు విద్య, జూన్ 1,ప్రభాతవార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శనివారం గుంటూరులోని పాతగుంటూరు శివారు ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి గుంటూరు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేది వరకు కొనసాగుతుంది. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, ఎరువుల కుంటలు శుభ్రపరచడం, నీటి వనరుల్లో నీటిని నింపుట, స్థానికంగా మొలచిన కొన్ని జాతి మొక్కలను తొలగించడం, ఈ కార్యక్రమాలపై



అవగాహన పెంచి, బయోడైవర్సిటీ మేనేజింగ్ కమిటీల సహకారంతో ఆయా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బయోడైవర్సిటీ గుంటూరు మెంబర్ సెక్రటరీ తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఏపి ఎన్జీసీ డిస్టిక్ కోఆర్డినేటర్ బి.తిరుపతిరెడ్డి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ బి.కొండలరావు, ఆంధ్రక్రైస్తవ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జాన్ వెసీ ్ల, మొక్కలు ఇచ్చిన వేజెండ్ల కు చెందిన నాగిరెడ్డి, ఏపి బయోడైవర్సిటీ కన్సల్టెంట్ షేక్ గాలిబ్, విశ్రాంత ఫారెస్టు రేంజ్ అధికారి రామ్‌కిషోర్, ప్లాస్టిక్ సంస్థ యజమాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ సోంపో బీమా అవగాహన డ్రైవ్

విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ డ్రైవ్ ప్రారంభించి , 2047 నాటికి అందరికి బీమాను సాధించాలనే ఐఆర్‌డియే లక్ష్యంతో సమలేఖనం చేయబడిన దృష్టితో వివిధ రంగాల్లో బీమా కవరేజిని ప్రోత్సహించడానికి కార్యకలాపాలను ప్రారంభించినట్లు యూనివర్శల్ సోంపో సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మారుతి సుజుకి ఇన్సూరెన్స్ బ్రోకింగ్ భాగస్వామ్యంతో ఏపిలోని ఉచిత వాహనాల చెకప్‌ను అందించే కార్యక్రమం ప్రవేవపెట్టామన్నారు. సురక్షిత రేపటికోసం ఈరోజే బీమా చేయండి అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఊహించని ప్రమాదాలను తగ్గించడంలో బీమా ప్రాముఖ్యతను గురించి అవగాహన పెంచేందుకు ప్రయత్నిస్తుందన్నారు.

అమరావతి వార్త





పొన్నూరులో విశేషాలంకరణలో ఆంజనేయస్వామివారి మూలవిరాట్టు (పొన్నూరు-ప్రభాతవార్త)

# ఈసీ ఆదేశాలకు అనుగుణంగా సక్రమంగా పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపు

అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు పార్లమెంట్, శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలట్ ఓట్లు ఈసిఐ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా లెక్కింపు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం గుంటూరులో

**-అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

రెవెన్యూకళ్యాణ మండపంలో గుంటూరు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపుపై విదులు కేటాయించిన సిబ్బందికి నిర్వహించిన హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. పోస్టల్ బ్యాలట్ ఓట్ల వ్యాలిడేషన్‌కు సంబంధించి ఎన్నికల కమిషన్





తాజాగా జారీ చేసిన మార్గదర్శకాలపై కౌంటింగ్ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపు సక్రమంగా సత్వరమే లెక్కింపు కోసం సహాయక సిబ్బందిని కూడా నియమించటం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలట్ కౌంటింగ్ ఈవిఎం ఓట్లను లెక్కింపు చేసినంత సులభతరం కాదన్నారు. పోస్టల్ బ్యాలట్‌వ్యాలిడేషన్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ క్షుణ్ణంగా ప్రతి అంశంపై వివరంగా నిబంధనలు వివరించటం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ గైడన లైన్స్‌ను దృష్టిలోపెట్టుకుని ఓట్ల లెక్కింపు సక్రమంగా సత్వరమే అయ్యేటట్లు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదికారి పెద్ది రోజా, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఐటి నోడల్ అధికారి రఘు, రిటర్నింగ్ అధికారులు, సహాయక విధులు కేటాయించిన అధికారులు పాల్గొన్నారు.

## కనుల పండువగా శ్రీఅభయాంజనేయస్వామి ఉత్సవాలు

గుంటూరు కల్చరల్, జూన్ 1,ప్రభాతవార్త : స్థానిక ఏటుకూరు రోడ్డులోని శ్రీ సువర్చలా సమేత అభయాంజనేయస్వామి బ్రహోృత్సవాలు మే 28నుంచి జూన్ 1వ తేది వరకు ప్రపంచ శాంతి సకల జనుల శ్రేయసు ్స, లోకకల్యాణార్ధం ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ





రాజకుమార్ శర్మ బృందం ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు, హనుమత్ జయంతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఉదయం మహా పూర్ణాహుతి, ఆభయాంజనేయసా ్వమికి ప్రత్యేక అలంకారంలో విశేష పూజలు జరిగాయి. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, లేళ్ళ అప్పిరెడ్డి, బోనబోయిన శ్రీనివాస యాదవ్, లాల్‌పురం రాము విశేషంగా పాల్గొన ్న భక్తులు అభయాంజనేయ స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలను అందుకున్నారు. 79కిలోల లడ్డూ వేలంపాటలో పరశు యాదవ్ వేలంపాడి లడ్డును



దక్కించుకున్నారు. అనంతరం వేలాది సంఖ్యలో పాల్గొన్న భక్తులకు మహాన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం సువర్చలా సమేత అభయాంజనేయస్వామికి శాంతి కళ్యా ణం



వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు, శ్రీ అభయాంజనేయస్వామి ఉత్సవాలు నిర్విఘ్నంగా సాగటానికి సహకరించిన దాతలకు, భక్తులకు, కార్యవర్గ సభ్యులకు ప్రత్యేకంగా రుత్విక్కులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఐఐఎఫ్‌ఎల్ సమస్తా బాండ్ల ద్వారా రూ.వెయ్యికోట్ల సేకరణ

విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త: ఐఐఎఫ్‌ఎల్ సమస్త ఫైనాన్స్ అనేది బారత దేశంలోనే అతి పెద్ద నాన్‌బ్యాంకింగ్ మైక్రో ఫైనాన్స్ సంస్థ (ఎన్బిఎఫ్సీ-ఎంఎఫ్ఐ) ఇది సురక్షితమైన బాండ్స్ సామాజిక జారీ చేయడం ద్వారా రు.వెయ్యికోట్లు సేకరించనుందని ఐఐఎఫ్‌ఎల్ సమస్త ఫైనాన్స్ ఎండి, సిఇఓ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మూలదన వీద్ధి, వ్యాపార ఎదుగుదల కోసం ఇది ఉపయోగపడుతుందన్నారు. బాండ్స్ 10.50వాతం ఆఫర్ చేస్తున్నాయన్నారు. అధిక సంరక్షణ అందిస్తున్నాయన్నారు. ఈ జారీ సోమవారం జూన్ 3, 2024న మొదలై జూన్ 14కు ముగుస్తుందన్నారు.

## అభయాంజనేయ స్వామికి విశేష పూజలు

గుంటూరు కల్చరల్, జూన్ 1,ప్రభాతవార్త : స్థానిక ఏటుకురురోడ్డులోని శ్రీ సువర్చలా సమేత అభయాంజనేయస్వామి బ్రాహ్మోత్సవాలు మే28నుంచి జూన్ 1వరకు ప్రపంచ శాంతి సకల జనుల శ్రేయసు ్స, లోకకళ్యాణార్ధం ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ రాజకుమార్ శర్మ బృందం



నిర్వహణలో అభయాంజనేయస్వామి 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు, హనుమత్ జయంతి సందర్భంగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా 79కిలోల లడ్డుతో విశేష పూజలు అనంతరం వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో చండి హోమం, బాలపూజ నిర్వహించారు. విశేషంగా పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. సాయంత్రం సుందరకాండ అహోరాత్ర హోమం, లక్ష తమలపాకుల అర్చన జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు రాజకుమార్ శర్మ మాట్లాడుతూ రెండోరోజు మహాపూర్ణాహుతి, 79కిలోల లడూ ్డ వేలంపాట, మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు.

## ఐఎన్ఐఎస్ఎస్ ఎంట్రన్స్‌లో సత్తాచాటిన గుంటూరు వైద్యుడు

గుంటూరు విద్య, జూన్ 1,ప్రభాతవార్త : గుంటూరుకు చెందిన డాక్టర్ అత్తోట అఖిల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ ఎయిమ్స్ సూపర్ స్పెషాలిటీ (ఐఎన్ఐ ఎస్ఎస్) ఎంట్రన్స్ ఎంసిహెచ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో సత్తా చాటి జాతీయస్థాయిలో రెండో ర్యాంక్



సాధించారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో రెండోర్యాంకు కైవశం చేసుకున్న అత్తోట అఖిల్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అఖిల్ తన ఎంబిబిఎస్ ను చినకాకానిలోని ఎన్నారైలో పూర్తిచేశారు. ఎమ్ఎస్ పోస్టు గ్రాడ్యుయేషన్ ఆం ధ్ర మెడికల్ కళాశాల్లో పూర్తిచేశారు. ఆయన పిజీలో గోల్డ్ మెడల్ సాధించి ప్రశంసలు అందుకున్నారు. ఆయన తల్లిదండ్రులు డాక్టర్ అత్తోట సతీష్‌బాబు సర్జన్‌గా, తల్లి అత్తో ట కవిత చర్మవ్యాధుల నిపుణురాలిగా గుంటూరులో ప్రాక్టీస్ చేస్తున్నారు. వీరి కుటుంబంలో మొత్తం 13 మంది వైద్యులు ఉండడం గొప్ప విషయం.. ఈ సందర్భంగా అఖిల్ తండ్రి డాక్టర్ అత్తోట సతీష్‌బాబు ప్రభాతవార్తతో మాట్లాడుతూ అఖిల్ పడిన కష్టానికి ఫలితం దక్కిందని చాలా ఆనందంగా ఉందని తల్లిదండ్రులుగా మేము గర్వపడుతున్నామని తెలిపారు.

## అవగాహన..లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం

గుంటూరు కల్చరల్, జూన్ 1,ప్రభాతవార్త :పొగాకు వినియోగం వల్ల తలెత్తే దుష్పరిణామాలపై పెద్దఎత్తున అవగాహన కల్పించి, ప్రజలు దాన్నుండి బయటపడేలా ప్రభుత్వాలు సమర్థ చర్యలు తీసుకోవాలని అవగాహన ఆరోగ్యసభ బృంద సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్యాభిలాషులు మాట్లాడుతూ అన్నారు. సంస్థ కార్యాలయంలో "ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న పొగాకు" అంశంపై సభ జరిగింది. సభలో హెల్త్ అవేర్‌నెస్ అధ్యక్షుడు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి వంద అర్ధాంతర మరణాల్లో పదింటికి పొగాకు వాడకమే కారణమని ప్రపంచ ఆరోగ్యసంస్థ తేల్చిందనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. మంచి ఆరోగ్య ప్రచారకులు టి.నారపరెడ్డి మాట్లాడుతూ కొంతకాలంగా నోరు, గొంతు, అన్నవాహిక క్యాన్సర్లు ప్రజలుతున్నాయన్నారు. యోగాచార్యులు కొండయ్య మాస్టారు సంస్థ సభ్యులు లక్ష్మి, సదాశివమ్, మల్లేశ్వరరావు, తదితరులు ప్రసంగించారు.

## ఉత్కర్ష్ బ్యాంకు నూతన అవుట్‌లెట్ ప్రారంభం

విజయవాడ, జూన్ 1, ప్రభాతవార్త: ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ తన 900వ అవుట్‌లెట్‌ను రాంచీలోని ఖుంటిలో ప్రారంభించినట్టు డైరెక్టర్ గోవింద్‌సింగ్ తెలిపారు. తమ బ్యాంకు విస్తృత విస్తరణలో భాగంగా బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ అంతటా నూతనంగా ప్రారంభించిన ఏడు కొత్త అవుట్‌లెట్‌లు ఉన్నాయని తెలిపారు. దీంతో బ్యాంకు



ఇపుడు జార్ఖండ్‌లో 81వ బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లను, దేశవ్యాప్తంగా మొత్తం 903 అవుట్‌లెట్‌లను నిర్వహిస్తోందని వివరించారు. డిజిటల్ బ్యాంకింగ్ సామర్థ్యాలు, ఎటిఎం నెట్‌వర్క్ సేవలను అందించటంమే లక్ష్యమని తెలిపారు.

## టిడిపి కూటమి గెలుపు ఖాయం: అశోక్‌బాబు

**-ఎక్సిట్ పోల్స్ ఫలితాలపై టిడిపి కార్యాలయంలో సంబరాలు**

అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి: ఎక్సిట్ పోల్స్‌లో 'కూటమి'కి అనుకూలంగా రావటంతో టిడిపి కేంద్రకార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అశోక్‌బాబు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మెజారిటీ ఎక్సిట్ పోల్స్ ఏజెన్సీలు ఎన్డీఏ కూటమికి అనుకూలంగా వచ్చాయన్నారు. జూన్ 4న వెలువడే



ఫలితాల్లో కూడా కూటమే విజయభేరి మోగించబోతోందని అన్నారు. జనం నాడి ఏంటో ఎక్సిట్ పోల్స్‌లోనే తెలిసిపోయిందని, ఎక్సిట్ పోల్స్ చూసి రాష్ట్రం విడిచి పారిపోవటానికి వైఎస్సార్సీ నేతలు సిద్ధంగా ఉన్నారని అశోక్‌బాబు వ్యాఖ్యానించారు.

# పల్నాడు జిల్లా వార్త



## మంచినీటి పైపుల లీకులు: కలుషితనీరు సరఫరా

చిలకలూరిపేట, జూన్1, ప్రభాతవార్త: పట్టణంలో తాగునీటి నిర్వహణలో అధికారుల వైఫల్యాలు వెక్కిరిస్తున్నాయని, అధికారులు అలసత్వం వీడి పట్టించుకోకపోతే విజయవాడలో జరిగిన పరిస్థితి పునరావృతం అవుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పెదేళ్ల కిందట పట్టణంలో తాగునీరు కలుషితం కావటం వలన పదులసంఖ్యలో ప్రజలు అనారోగ్యం బారిన పడ్డారని గుర్తుచేశారు. పైపుల లీకేజీలతో రహదారులపై ప్రవహిస్తున్న నీరు యంత్రాంగం అలసత్వాన్ని ప్రశ్నిస్తున్నా, రంగు మారి, యంత్రాంగం అసలు రంగు బయటపెడుతున్నా, డ్రైనేజి మురికి కూపాలలోనుంచి తాగునీటి పైపులు తొంగిచూస్తున్నా అధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బాలాజీ ఆరోపించారు. విజయవాడ మోగల్రాజపురంలో కలుషిత నీటి ప్రభావంతో నలుగురు చనిపోయినా, చిలకలూరిపేట అధికారులలో చలనం లేదని, మనదాక వస్తేగాని రంగంలోకి దిగేలాగా కనిపించడంలేదని అన్నారు. పట్టణంలో తాగునీటి పైప్‌లైన్ల కోసం వేసిన పైపులు కాలం చెల్లాయని, దశాబ్దాల క్రితం వేసిన పైపులతో తరచూ లీకులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అమృతపథంక అటకెక్కిందని, సిఎం జగన్ హామీ ఇచ్చినా ఇంతవరకు నిధులు విడుదల చేయలేదని అన్నారు. దీనితో తాగునీటి నిర్వహణ వ్యవస్థ పునరుద్ధరణ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని అన్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన పాలకులు పట్టించుకోకపోవడంవలనే ఇటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. క్లోరినేషన్ ప్రక్రియ సైతం అంతంత మాత్రంగానే సాగుతుందని, మూలజలాన్ని శుద్ధి చేసి ఆలం కలపాలని, తరువాత క్లోరినేషన్ చేయాలన్నారు. ట్యాంక్‌లు శుభ్రం చేసి నీరు వదలాలని, కానీ ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు శుభ్రం చేయడంపై అధికారులు శ్రద్ధ చూపడంలేదని ఆరోపించారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం

చిలకలూరిపేట, జూన్1, ప్రభాతవార్త: మండలంలోని మురికిపూడి గ్రామంలో ఉన్న శ్రీ కందిమళ్ల



శారదాంబ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆత్మకూరి శ్రీనివాసరావు మే31వ తేదిన పదవి విరమణ చేశారు. దీనిని పురస్కరిం చుకొని పట్టణంలోని బాపూజి వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని శ్రీనివాసరావు దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు దంపతులతో పాటు శ్రీనినవాసరావు మిత్రులు బి చిన్నహనుమానాయక్, బంగారు గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు ఆశ్రమ వాసులందరూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

## ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

యడ్లపాడు, జూన్ 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామం సమీపంలోని శ్రీ ప్రసన్నా ంజనేయస్వామి వారికి హనుమజ్జయంతి పురస్కరించుకొని 2వేల మామిడి పండ్లతో సహస్రనామ పూజను శనివారం ఘనంగా నిర్వహించారు. యడ్లపాడు గ్రామంలోని శ్రీ రణవీరాంజనేయ స్వామి, శ్రీ ప్రపత్తిఅంజనేయ స్వామి వారి దేవాలయాలలో అకుపూజలు,






అభిషేకాలను ఘనంగా నిర్వహించారు. వంకాయలపాడు గ్రామంలో వి ప్రేమ్‌కుమార్ అధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారికి మామిడి పండ్లతో పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ గావించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో హనుమజ్జయంతి ఉత్సవాలను అయా దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల వద్ద హరినామ సంకీర్తనలను నిర్వహించారు. అయా గ్రామాలలోని భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దుకాణాల మూసివేత

యడ్లపాడు, జూన్ 1, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శనివారం సాయంత్రం అరుగంటల నుండి దుకాణాలు అన్నీ మూతపడ్డాయి. ఈ నెల 4వ తేది జరుగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శనివారం సాయంత్రం నుండి 144 సెక్షన్ అమలు చేయటంతో పాటు అన్ని దుకాణాలు మూతవేయాలని స్దానిక పోలీసులు మైక్ ప్రచారాల ద్వారా తెలియజేయటం అంతేకాకుండా గ్రామాలలో పోలీసుల పర్యవేక్షణతో ఎక్కడి కక్కడ దుకాణాలను మూసివేసారు. ఈ సందర్భంగా ఎస్సై శామ్యూల్ రాజీవ్‌కుమార్ వివరిస్తూ ఎన్నికల అదేశాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఎవరికి వారు అప్రమత్తతతో ఉండాలని ఎక్కడైనా అవాంచనీయ సంఘటనలకు పూనుకుంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## అక్రమ మద్యం స్వాధీనం




వెల్దుర్తి, జూన్ 1 ప్రభాతవార్త: మాచర్ల సెబ్ అధికారులు శనివారం వెల్దుర్తి మండలం ఉప్పలపాడు వద్ద దాడులు నిర్వహించారు. బస్టాండ్ వద్ద పోతునూరి ఈదయ్య 10 బాటిళ్ల అక్రమ మద్యం కలిగి ఉండడాన్ని గుర్తించి అతడ్ని అదుపులోకి తీసుకున్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు : కలెక్టర్, ఎస్పీ

నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త : ఎన్నికల ఫలితాల అనంతరం శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్, ఎస్పీ మల్లికా గార్గ్‌లు అన్నారు. ప్రజలలో మనోధైర్యాన్ని నింపుతూ అధికారులు, పోలీస్‌శాఖపై నమ్మకాన్ని కలిగిస్తూ 500 మంది సాయుధ బలగాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో అక్రమ మద్యం, మారణాయుధాలు ఎవరైనా కలిగి ఉంటే తక్షణమే అరెస్ట్ చేసి జైలుకు



పంపుతామన్నారు. ఇప్పటికే వాహనాల తనిఖీకి ముమ్మరం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 34 పోలీస్‌స్టేషన్ల పరిధిలో వాహన తనిఖీ జరుగుతుందన్నారు. అంతర్ జిల్లా చెక్‌పోస్ట్, అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులలో భారీ బందోబస్తు ఉందన్నారు. వాహన తనిఖీల సమయంలో మహిళలు, సాధారణ ప్రజలు, సీనియర్ సిటిజెన్స్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. జిల్లాలో 465 బైకులు, ఆరు ఆటోలు, మూడు కార్లు సరైన రికార్డులు చూపకపోవడంతో సీజ్ చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న లాడ్జిలు, హోటల్స్, కళ్యాణ మండపాలు కొత్త వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దని ఇప్పటికే యజమానులకు నోటీసులు ఇచ్చామన్నారు. బాణాసంచా అమ్మకాలకు పూర్తి నిషేధం విధించామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ప్రతి నిమిషం సి.సి.టీవీ కెమేరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్, ఎస్పీ మల్లికా గార్గ్‌లు వివరించారు.

## 'కూటమి' నాయకులు సంయమనం పాటించాలి : కొమ్మాలపాటి



నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల శ్రేణులు, అభిమానులు సంయమనం పాటించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వవద్దన్నారు. పోలీస్‌శాఖకు సహకరించాలన్నారు. ఐదేళ్ళ వైకాపా ప్రభుత్వానికి జూన్ 4వతేదీతో తెర పడుతుందన్నారు. అరాచకానికి అడ్డుకట్ట పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అభివృద్ధి పథంలో రాష్ట్రం నడుస్తుందన్నారు. తెలుగుదేశానికి ఓటు వేసిన అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తామన్నారు. వారి మనోభావాలను పరిగణలోకి తీసుకొని, కార్యకర్తల త్యాగాలను, కష్టాలను దృష్టిలో ఉంచుకొని అందరికీ న్యాయం చేస్తామన్నారు. వైకాపా రెచ్చగొట్టినా ఎక్కడా రెచ్చిపోవద్దని, శాంతిమార్గాన్ని పాటించాలని, అల్లర్లకు దిగవద్దన్నారు. రాబోయే టిడిపి కూటమి ప్రభుత్వంలో అల్లర్లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త : పట్టణ, పరిసర ప్రాంతాల్లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాతూరు ఆంజనేయస్వామి దేవస్థానం, అయ్యప్పస్వామి దేవస్థాన ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో, మల్లమ్మసెంటర్‌లోని విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో, సీతారామస్వామి దేవస్థానంలో, అరండల్‌పేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో, స్టేషన్‌రోడ్డు, వినుకొండ రోడ్డులోని శ్రీనివాస గిరిజనకాలనీలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమత్ జయంతి జరిగింది. ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక అలంకరణలు జరిగాయి. భక్తులు స్వామివారికి మామిడికాయలు, విసినకర్రలు, పానకం, వడపప్పు ప్రసాదంగా అందించారు. ఆయా దేవాలయాలలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. పలువురు ప్రముఖులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెడికల్ షాపులకు మినహాయింపు

నరసరావుపేట, జూన్ 1 ప్రభాతవార్త : పట్టణంలో మెడికల్ షాపులు యధావిధిగా ఉంటాయని పల్నాడు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కె.పి.రంగారావు, అధ్యక్షులు ఎం.వి. వేణుమాధవరావు శనివారం తెలిపారు. 2వతేదీ నుండి 5వ తేదీ వరకు ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో అన్ని షాపులకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. అయితే ఎమర్జెన్సీ సేవలలో భాగంగా జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ అనుమతితో మెడికల్ షాపులను తెరిచి ఉంచడం జరుగుతుందన్నారు. కాగా ఎట్టి పరిస్థితులలోనూ మెడికల్ షాపు ముందు గుమ్మికూడరాదన్నారు. అందుకు షాపుల నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రాత్రి సమయంలో సాధ్యమైనంత త్వరగా షాపులను మూసి వేయాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే షాపులు మూసి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.పి.రంగారావు, ఎం.వి.వేణుమాధవరావు, సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఆంధ్రా సెంట్రల్ జోన్ బాలుర అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలు

నరసరావుపేట టౌన్, జూన్ 1 ప్రభాతవార్త : పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో శనివారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు జరిగాయి. ఆంధ్రా సెంట్రల్ జోన్ అంతర్‌జిల్లాల 19 సంవత్సరాలలోపు పోటీలలో ప్రకాశం - పశ్చిమ గోదావరి జిల్లాల జట్ల మధ్య పోటీలు జరిగాయి. ప్రకాశం జిల్లా జట్టు 50 ఓవర్లలో 302 పరుగులు చేసింది. ఆ జట్టులోని ఆనంద్ 92, గిరిష్ 69, అఖిల్ 51 పరుగులు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా జట్టులోని యశ్వంత్ 4, హర్ష వర్ధన్ 3 వికెట్లు సాధించారు. అనంతరం పశ్చిమగోదావరి జిల్లా జట్టు 195 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. రేవంత్ 90 పరుగులు చేశారు. వివరాలను ఏసిఏ క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావులు వివరాలను తెలియజేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి.

వినుకొండ, జూన్1, ప్రభాతవార్త: హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని గుంటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు





ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మక్కెన చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 144 సెక్షన్ నిషేదాజ్ఞలు: ఎస్ఐ

విజయపురిసౌత్, జూన్ 1 ప్రభాతవార్త: విజయపురిసౌత్‌లో పల్నాడు జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ ఆదేశాల మేరకు మండలంలో ఈ నెల 4వ తేదీన కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలులో ఉంటుందని విజయపురిసౌత్ ఎస్సై ఎం.పట్టాభిరామయ్య



తెలిపారు. సాధారణ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫలితాల రోజు సంబరాలు చేసుకోకూడదని హెచ్చరించారు. అల్లర్లు సృష్టించాలని చూస్తూ కఠిన చర్యలు తప్పవన్నారు. విజయపురిసౌత్, పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుంది కాబట్టి, ప్రజలు గుంపులు గుంపులుగా ఉండటం కానీ, బాణసంచా కాల్చడం కానీ, వీధుల్లో గెలుపు సంబరాలు చేసుకోవడం, రంగులు చల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించడమైందన్నారు. సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే సందేశాలు, వ్యాఖ్యలకు గ్రూప్ అడ్మిన్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు గమనించి పోలీసు వారికి సహకరించాలని ఆయన కోరారు. ప్రజలు ఎవరి ఇళ్లల్లో వాళ్లు ఉండాలని సూచించారు. విజయపురిసౌత్ స్టేషన్ పరిధిలో జూన్ 1వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 5వ తేదీ సాయంత్రం వరకు అన్ని రకాల షాపులు మూసి ఉంచాలన్నారు. నిత్యావసర సరుకులు ముందుగానే తెచ్చి పెట్టుకోవాలన్నారు. అలాగే షాపుల యజమానులను ఉద్దేశించి గ్రామంలో షాపుల దగ్గర ప్రజలు గుంపులుగా ఉండటం వల్ల గొడవలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రకటించిన తేదీల్లో షాపులు మూసి వేసి పోలీసు వారికి సహకరించాలన్నారు. చట్టాన్ని ధిక్కరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరు గెలిచినా, ఓడినా అల్లర్లకు పాల్పడకుండా సంయమనం పాటించాలన్నారు. ఒక్కసారి కేసు నమోదైతే పిల్లలకు ఉద్యోగాలు వచ్చేందుకు ఎన్నో ఆటంకాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు.


## హైమావతి సేవలు ప్రశంసనీయం

కారంపూడి, జూన్ 1 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మండలంలో వేమూరి హైమావతి సేవలు మరువలేనివని ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్‌డీ సత్యప్రసాద్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో హైమావతి పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా మండలంలోని వేపకంపల్లి, చినకొదమగుండ్ల, చినగార్లపాడు గ్రామాల పంచాయతీ కార్యదర్శిగా సేవలు అందించారన్నారు. హైమావతిని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెన్ను వెంకటేష్, కార్యదర్శులు కసిన్యానాయక్, రామరాజు, రవీంద్ర, నాగేటి శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## విద్యాకానుక పేరుతో ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు

కారంపూడి, జూన్ 1 ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు విద్యాకానుక పేరుతో పాఠ్యపుస్తకాలు చేరకున్నాయి. ఈ నెల 12వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. 10 హైస్కూల్స్, 27 ప్రాథమిక, 7 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా ప్రతి ఏటా విద్యాశాఖ అధికారులు పాఠశాలలకు ముందస్తుగా పాఠ్యపుస్తకాలను తరలించేవారు. సార్వత్రిక ఎన్నికలు, ఫలితాల దృష్ట్యా ఆలస్యమైంది. విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యా వనరుల కేంద్రానికి విద్యాశాఖ అధికారులు పాఠ్యపుస్తకాలను పంపడం జరిగింది. పాఠ్యపుస్తకాలను మండల విద్యాశాఖ అధికారులు టి.రవికుమార్, కాంతారావులు పరిశీలించారు. గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు పుస్తకాల పంపిణీకి ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. గోరుముద్ద పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు అవసరమైన పోషకాలు అందించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు వంటల పోటీలు నిర్వహించడం జరిగింది.



## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

కారంపూడి, జూన్ 1 ప్రభాతవార్త: మండలంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా శనివారం నుండి కఠిన ఆంక్షలు విధిస్తున్నటుట్లు తహశీల్దారు బి.జయవర్ధన్‌రెడ్డి తెలిపారు. 2024 సాధారణ ఎన్నికల ఫలితాలు ఈ నెల 4న వెలువడనున్న నేపథ్యంలో 144 సెక్షన్ కఠినంగా అమలు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యాపార సంస్థలు మూసివేయాలని, ప్రజలు గుంపులు గుంపులఉగా ఉండొద్దని తెలిపారు. ఎన్నికల ఫలితాల సమయంలో గ్రామాల్లో విజయోత్సవ కార్యక్రమాలు, బాణాసంచా వంటివి పూర్తిగా నిషిద్ధమన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

కారంపూడి, జూన్ 1 ప్రభాతవార్త: మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కారంపూడిలోని దేవాలయాల వీధిలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం, మిట్టమీద ఆంజనేయస్వామి ఆలయం, పేటసన్నెగండ్ల, వేపకంపల్లి దేవాలయాల్లో ఉన్న దేవాల యం ఒప్పచర్ల గ్రామం లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాల్లో వేడుకలు జరిగా యి. దేవాలయాల్లో



హనుమాన్ చాలీసా, పారాయణ చేశారు. స్వామిని ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. దేవాలయాలకు వచ్చిన భక్తులకు ఆలయాల అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేవిధంగా శ్రద్ధ పెట్టాలి

పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: ఓట్ల లెక్కింపుకు కేటాయించిన సిబ్బంది ఈ నెల 4వ తేదీన జరిగే లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేవిధంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రిటర్నింగ్ అధికారి అనంత లక్ష్మీకుమారి ఆదేశించారు. స్థానిక రిటరి్నంగ్ అధికారి కార్యాలయంలో ఓట్ల లెక్కింపు సిబ్బందికి జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.



నాల్గవ తేదీ సిబ్బంది 5గంటల కల్లా నాగార్జున యూనివర్సిటీలోని కౌంటింగ్ కేంద్రాని రావాలన్నారు. లెక్కింపులో ఎలాంటి పొరపాట్లు, అవకతవకలకు ఆస్కారం లేకుండా పక్కాగా జరిగేవిధంగా సిబ్బంది శ్రద్ధ కనబరచాలన్నారు. లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి అయ్యేవరకు సిబ్బంది కేటాయించిన టేబుల్ వద్దే ఉండాలన్నారు. ఈవిఎం మిషన్లలో ఉన్న సమాచారాన్ని పక్కాగా నోట్ చేయాలన్నారు. పార్టీలకు సంబంధించిన కౌంటింగ్ ఏజంట్లతో సమన్వయం పాటించాలన్నారు. సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, సర్వేయర్ వీరాంజనేయులు, సూపరింటెండెంట్ ఇసుకపల్లి ప్రశాంతి తదితరులున్నారు.

## విజ్ఞాన్స్‌లో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవం

పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగాలు హాజరైన విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రత్యేక పూజలు చేశారు.



ఈ సందర్భంగా డాక్టర్ రత్తయ్య మాటాల్డఉతూ హనుమాన్ జీవిత చరిత్ర నుంచి కమ్యూనికేషన్ స్కిల్ ్స, ఎదుటివారిని మెప్పించే నైపుణ్యం, విధేయత, నమ్మకం, విశ్వసనీయతతో ఎఆలా ఉండాలో నేర్చుకోవచ్చున్నారు. విద్యార్థులందరూ హనుమంతుని లాగా అన్ని తెలిసినా ఇంకా తెలుసుకోవాలనే జిజ్ఞాన, ధర్మరక్షణ కోఎసం శ్రమించే వీరత్వం, ఆపద సమయంలో ప్రదర్శించే ఆత్మవిశ్వాం లాంటివి అలవరచుకోవాలన్నారు. విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆధునిక భావితరానికి చక్కని మార్గదర్శి అయిన హనుమంతుని జీవితాన్ని అధ్యయనం చేసిన వారికే ఆయన గొప్పతనం తెలుస్తుందన్నారు. తొలుత డాక్టర్ రత్తయ్య స్వామివారికి పాలాభిషేకం చేశారు. వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండముదిలో జయంతి వేడుకలు

పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండముది గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారికి భక్తులుహనుమత్ జయంతి సందర్భంగా నారికేళములు, పొంగళ్ళు సమర్పించి భక్తిప్రపత్తులు చాటుకున్నారు.



వైకాపా నాయకుడు అంబటి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ హనుమంతుని గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అత్యంత పరాక్రమవంతుడు, నమ్మిన బంటు ఆంజనేయుడన్నారు. ఆంజనేయులోని సుగుణాలను నేటి యువత ఆచరిస్తే మనిషి ఏ విధంగా మనీషిగా మారవచ్చో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## 144సెక్షన్ పక్కాగా అమలు చేస్తాం

పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా అన్ని చర్యలు తీసుకొంటున్నామని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్ హెచ్చరించారు.ప్రస్తుతం 144సెక్షన్, 30పోలీస్ యాక్ట అమలులో ఉన్నాయన్నారు.



వీటిని పక్కాగా అమలు చేస్తామన్నారు. ఈ నెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా గొడవలు సృష్టించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, నిబంధనలు ఉల్లంఘించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 144 సెక్షన్ ఏమి చెప్తుందంటే ఒక చోట నలుగురు, నలుగురు గుమిగూడి ఉండకూడదని చెప్తుందన్నారు. వీలైనంత వరకు ఇంట్లో ఉండడం మంచిదన్నారు. రోడ్లపై, బజారుల్లో నలుగురుకు మించి కనిపించినా సెక్షన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. 144సెక్షన్ అంటే ఏ విధంగా ఉంటుందో చూపిస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో ఎవరు విజయం సాధించిన ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలన్నారు. బాణా సంచా కాల్చినా కాల్చినవారిపై, విక్రయాలు జరిపినవారిపై కూడా చర్యలు తీసుకొంటామన్నారు. రోడ్ మార్చ్ కార్యక్రమంలో అర్బన్ ఎస్సై రాజ్‌కుమార్, ఎస్సైలు పిఎం సుబాని, ఆంజనేయులు తదితరులున్నారు.

## భావదేవున్ని దర్శించుకున్న డిప్యూటీ కలెక్టర్

పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: పట్టణంలోని అతిపురాతనమైన సాక్షి శ్రీ భావనారాయణస్వామివారిని డిప్యూటీ కలెక్టర్ అనంత లక్ష్మీకుమారి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.



అర్చకస్వామి పరాశరం కిషోర్‌బాబు పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని, ప్రతి ఒక్కరూ రోజులో కొంత సమయాన్ని ఆధ్యాత్మిక చింతనలో గడపాలన్నారు. అతిపురాతనమైన భావనారాయణ స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాన్ని కుసుమాలు మాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, ఇసుకపల్లి ప్రశాంతి, రాఘవేంద్ర దినేష్, చేబ్రోలు సర్వేయర్ వీరాంజనేయులు, ఎస్ఓటి ధర్మారావు తదితరులున్నారు.

## కాపాడమ్మా పోలేరమ్మ తల్లి!!



పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండముది గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారిని శనివారం గ్రామస్థులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయం నిర్మాణం చేసి సంవత్సరం కావడంతో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అమ్మవారికి పొంగళ్ళు నైవేద్యాన్ని సమర్పించారు. నారికేళాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అంబటి కుటుంబ సభ్యులు వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## దాసాంజనేయస్వామివారికి విశేషార్చనలు



పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: టెంపుల్ సిటీగా ప్రసిద్ధిగాంచిన సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువై వున్న శ్రీ దాసాంజనేయస్వామివారికి హనుమజ్జయంతి సందర్భంగా విశేషార్చనలు నిర్వహించారు. తొలుత స్వామి వారికి వివిధ రకాలపండ్ల రసాలు, పాలు తదితరాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక యాగశాలలో హనుమత్ హోమం నిర్వహించారు. అర్చకస్వామి పరాశరం రఘునాథబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భారత్‌గ్యాస్ డీలర్ కొల్లిపర సంతోష్ దంపతులు హోమంలో పాల్గొని మొక్కులు తీర్చు కున్నారు. దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ మండేపూడి పానకాలరావు పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# బాపట్ల జిల్లా వార్త



# ఆంజనేయా....కాపాడయ్యా!!

### దేవాలయానికి పోటెత్తిన భక్తులు-స్వామివారి సేవలో పలువురు విఐపిలు -భక్తులకు కనువిందు చేసిన ప్రత్యేకాలంకరణ

పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: జై హనుమ....జైజై హనుమ....జై శ్రీరామ్...జైజై శ్రీరామ్...అనే భక్తుల నినాదాలతో స్వర్ణపురి పట్టణం మార్మోగిపోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద ఏక శిలా విగ్రహంతో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ వీరాంజనేయుడు స్వర్ణపురిలో కొలువై ఉండడం విశేషం. హనుమజ్జయంతికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకోవడం ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితి. గత మూడు రోజుల నుంచి హనుమజ్జయంతి సందర్భంగా దేవాలయంలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వేకువ జామునుంచే స్వామివారికి వివిధ రకాల అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చారు. హనుమజ్జయంతి సందర్భంగా జరిగిన



అభిషేక కార్యక్రమాన్ని పలు ఛానళ్ళు ప్రత్యక్ష ప్రసారం చేశాయి. 22మంది ఋత్విక్కులు స్వామివారికి సహస్రనామార్చన నిర్వహించారు. నాగవల్లీ పత్రాల(తమలపాకుల)తో పెద్ద ఎత్తున పూజ నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల గజమాలతో పెద్ద ఎత్తున అలంకరించారు. స్వామివారి అలంకరణ చూసేందుకు భక్తులు పెద్దన తరలి వచ్చారు. అర్చకస్వాములు ఫణికుమార్,





కృష్ణమాచార్యులు, రంగబాబు, వేదాన్తం నరసింమమూర్తి తదితరులు పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. కొన్ని సంస్థలు భక్తుల సౌకర్యార్థం పులిహోర, చక్రపొంగలి, దద్ధ్యోధనము తదితరాలను పంపిణీ చేశారు. శనివారం కావడం, హనుమజ్జయంతి రెండు ఒకేరోజు రావడంతోపాటు భానుడు తన ప్రతాపాన్ని చూపించకుండా శాంతించడంతో భక్తుల తాకిడి పెరిగింది. దేవాలయం బయట నుంచి పెద్ద క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులు త్వరగా దర్శనం చేసుకొనే విధంగా అధికారులు చర్యలు తీసుకొన్నారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

### స్వామివారిని దర్శించుకున్న పలువురు విఐపిలు:

అత్యంత మహిమాన్వితమై వెలుగొందుతున్న శ్రీ వీరాంజనేయస్వామివారిని దేవాదాయశాఖ రాష్ట్ర కమిషనర్ ఎస్.సత్యనారాయణ, విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామివారి దేవాలయం కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు, బాపట్ల దేవాదాయశాఖ అధికారి మండేపూడి పానకాలరావు, గుంటూరు సహాయ కమిషనర్ వి.అనుపమ, కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు, పొన్నూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనంత లక్ష్మీకుమారి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

## ఊరువాడా ఉత్సాహంగా హనుమత్ జయంతి వేడుకలు

తెనాలి, జులై 1 ప్రభాతవార్త : హైందవ సంస్కృతి సంప్రదాయాలకు ఆలవాలమైన శ్రీరాముని నమ్మిన బంటుగా భక్తి తత్వంలో అగ్రస్థానంలో నిలిచే హనుమాన్ జయంతి ఉత్సవాలను పట్టణంలోను, నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోను హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమాలకు జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, మండలంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని ఆ ప్రాంత వాసులకు ఆనందాన్ని పంచారు.



పట్టణంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, మారీసుపేటలోని వీరహనుమాన్ ఆలయం, నెహ్రూరోడ్డులోని గోవర్ధనస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, వివిధ కూడళ్ళలోని హనుమాన్ మందిరాల్లో హనుమత్ జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేక పూజలు పంచామృత అభిషేకాలు, చూతఫల అభిషేకాలు, నాగవళి దళార్చన, తులసీ దళార్చన, సిందూరార్చన, నింబఫలార్చన, కదలీ ఫలార్చనలు విశేషంగా నిర్వహించారు. ఆయా మందిరాల్లో ఆలయాల్లో హనుమాన్ చాలీసా సామూహిక పారాయణాల్లో మహిళా భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఆయా ఆలయాల అర్చక స్వాములు పూజా విధులు నిర్వహించగా ధర్మకర్తల



మండలి సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. విశేషంగా పలు చోట్ల అన్నప్రసాద వితరణ చేశారు. గోవర్ధనస్వామి ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. మహతి సంస్థ నిర్వాహకులు వంశీకృష్ణ శిష్య బృందం అన్నమాచార్య కీర్తలను ఆలపించి భక్తులను రంజింపజేశారు.

## చిన్న పరిశ్రమలను ప్రోత్సహిస్తాం

కొల్లూరు, జూన్ 1 ప్రభాతవార్త : కుటీర పరిశ్రమలను చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తూ రుణ సదుపాయాలను అందించేందుకు భారతీయ స్టేట్ బ్యాంక్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని కొల్లూరు బ్రాంచ్ మేనేజర్ రాచకొండ రమేష్ అన్నారు. శనివారం కొల్లూరులో నూతనంగా ప్రారంభించిన శ్రీనివాస పేపర్ ప్లేట్స్ వర్క్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సంస్థకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ సహాయాన్ని అందించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులు కేవలం ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా తమ కాళ్ళపై తాము నిలబడేందుకు కృషి చేయాలన్నారు. చిన్న తరహా మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించి రుణ సదుపాయాన్ని అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు ప్రవేశపెట్టాయని ఆయన పేర్కొన్నారు. ఆ పథకాలను పరిశ్రమలకు సహకారంగా ఉండే విధంగా రుణ సదుపాయాన్ని అందించేందుకు తమ బ్యాంకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే కొల్లూరులో పలు వ్యాపార సంస్థలకు చిన్న సన్న కారు పరిశ్రమలకు రుణ సౌకర్యాన్ని అందజేసినట్లు ఆయన వివరించారు. అర్హతను బట్టి ప్రభుత్వ పథకాల ప్రకారం సబ్సిడీ రుణాలను కూడా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రుణ గ్రహీతలు రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విషయంలో అధికారులకు సహకరించాలన్నారు. తద్వారా వారి వ్యాపార అభివృద్ధికి భవిష్యత్తులో మరిన్ని మెరుగైన రుణ సేవలను అందించేందుకు బ్యాంకుకు అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు నగదు అధికారి పి.దుర్గా మల్లేశ్వరరావు, అప్రైజర్ సి.హెచ్.యుగంధర్, మరియు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపత్తాంజనేయుని కళ్యాణం

పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: మండల పరిధిలోని నండూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ హనుమత్ పీఠంలో హనుమజ్జయంతి సందర్భంగా ప్రపత్తాంజనేయస్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శనివారం ప్రపత్తాంజనేయస్వామివారి పంచ ముఖాలతో భక్తులు దర్శనమిచ్చారు. హనుమత్ పీఠం నిర్వాహకులు వల్లూరు శ్రీనివాసశర్మ నేతృత్వంలో విశేషార్చనలు జరిగాయి. ఆంజనేయుని పుట్టినరోజు సందర్భంగా ఐదు అవతారాలతో ఒకే రూపంలో పంచముఖి ఆంజనేయునిగా భక్తులను అనుగ్రహించారు.



వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు నండూరు గ్రామానికి వచ్చి ప్రపత్తాంజనేయస్వామివారిని దర్శించుకొని, కళ్యాణోత్సవాన్ని కనులార తిలకించారు. భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీనివాసశర్మ నేతృత్వంలో వాలంటీర్లు ఏర్పాట్లు చేశారు.

## ఆంజనేయునికి నరేంద్రకుమార్ విశేషార్చన

పొన్నూరు, జూన్ 1,ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆంజనేయస్వామివారిని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, జ్యోతిర్మయి దంపతులు



దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. హనుమజ్జ యంతి సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. నరేంద్ర కుమార్ దంపతులు స్వామివారికి నూతన వస్త్రాలు సమర్పించి పూజాధికార్య క్రమాలు నిర్వహించారు. ఈ ఏడాదిలో వర్షాలు పుష్కలంగా కురిసి, పాడిపంటలతో రైతుల లోగిళ్ళు కలకళలాడాలని భగవంతున్ని వేడుకొన్నారు.

## ఘనంగా శ్రీహనుమాన్ శోభాయాత్ర

తెనాలి, జులై 1 ప్రభాతవార్త : శ్రీహనుమన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమాన్ శోభాయాత్ర కమిటీ ఆద్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన శ్రీహనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీలో యువతలో జోష్ నింపింది. జై శ్రీరామ్, జై హనుమాన్, పవన సుత హనుమాన్‌కి జై అంటూ కాషాయ జెండాలు కట్టిన ద్విచక్ర వాహనాలపై యువత కేరింతలు కొడుతూ శోభాయాత్రలో



పాల్గొన్నారు. తొలుత సుల్తానాబాద్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారి విగ్రహాని ్న ఉంచి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ విద్యాపీఠం నిర్వాహకులు బాలస్వామిజీ ప్రత్యేక హారతులు ఇచ్చారు. జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆ ప్రాంత వాసులకు హనుమన్ జయంతి శుభాకాంక్షలు తెలిపి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కాషాయ జెండా చూపించి బైక్ ర్యాలీని ప్రారంభించారు. విశేష భజనలతో కొనసాగిన శోభాయాత్ర పట్టణంలోని ఆరు హనుమాన్ ఆలయాలను కలుపుకుంటూ బోసురోడ్డులోని చిట్టి ఆంజనేయ స్వామి ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. శోభాయాత్ర కమిటీ నిర్వాహకులు సభ్యులు బైక్ ర్యాలీని పర్యవేక్షించారు. చిట్టి ఆంజనేయ స్వామి గుడి దగ్గర ప్రసాదాలు పంపిణీ చేశారు. శోభాయాత్రలో పాటిబండ్ల రామకృష్ణ, వీరవల్లి మురళి, కనగాల నాగభూషణం, మద్దాలి శేషాచలం, భాస్కరుని శ్రీనివాసరావు, కాళిదాసు వెంకటేశ్వరరావు, సురేష్, కొల్లా గురునాధ గుప్తా తదితర హిందూ బంధువులు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు వ్యర్థాలతో పంట పొలాల్లో సమస్యలు: రైతుల ఆందోళన

తెనాలి, జులై 1 ప్రభాతవార్త : మేజర్ మున్సిపాలిటీ 40వార్డులతో విస్తరించి ఉన్న తెనాలి పురపాలక సంఘంలో శానిటేషన్ ద్వారా వచ్చే వ్యర్థాలను బుర్రిపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డుకు తరలిస్తూ ఉంటారు. అయితే డంపింగ్ యార్డు నిర్వహణ తీరు లోప భూయిష్టంగా ఉండటంతో చుటూ ్ట ఉన్న ప్రహరీ గోడలు కూలిపోయి వ్యర్థాల ద్వారా ఉత్పన్నమయ్యే జలాలు పక్కనే ఉన్న పంట పొలాల్లోకి వెళ్ళడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





ఈ విషయమై అనేక మార్లు పురపాలక సంఘ అధికారులకు ఫిర్యాదు చేసినా వారి నుండి ఎటువంటి స్పందన లభించడం లేదని, మరలా ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు శనివారం తమ సమస్యను మీడియా ముందు ఎకరువు పెట్టారు. డంపింగ్ యార్డుకు ఒక వైపు బిసి కాలనీ, మరో వైపు పలు అపార్టుమెంట్‌లు ఉండటంతో యార్డులోని వ్యర్థాలు తగలబెట్టిన సమయంలో విష వాయువులు వస్తున్నాయని అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. పొలాల్లోకి వ్యర్థాల ద్వారా వచ్చే కలుషిత జలాలు కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపింగ్ యార్డు నిర్వహణ తీరును సరిదిద్దాలని లేదా ఆ ప్రాంతం నుండి డంపింగ్ యార్డును మరో చోటకి మార్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా వాతారణ కాలుష్యం పెరుగుతుందని మున్సిపల్ చట్టం ప్రకారం ఈ విధానం సరైంది కాదని అధికారులకు తెలిసినా మిన్నకుండిపోవడం సరైన విధానం కాదని రైతులు తమ సమస్యలను ఎకరువుపెట్టారు. ఈ విషయమై అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఆవేదన వ్యక్తం చేసిన రైతుల్లో గడ్డిపాటి నాగసయ్య, గంటా సతీష్, ఆరాధ్యుల సాంబశివరావు, శెట్టిపల్లి శివనాగేశ్వరరావు, వెల్లంకి సాంబయ్య, వేణు, తదితర రైతులున్నారు.

# 'మనమే' స్ట్రాంగ్ ఎమోషనల్ మూవీ

- హీరోయిన్ కృతిశెట్టి

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌ట్రైన్మెంట్ అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ ప్రమోషనల్ కంటెంట్ ట్రైమండస్ రెస్పాన్స్ హ్యూజ్ బస్‌ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కృతి శెట్టి మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.



**'మనమే'లో మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది?**

ఇందులో నాక్యారెక్టర్ పేరు సుభద్ర. ఇప్పటివరకూ నేను చేసిన క్యారెక్టర్స్‌కి డిఫరెంట్‌గా వుంటుంది. నాకు చాలా కొత్తగా వుంటుంది. ఇప్పటి వరకూ క్యూట్, సాఫ్ట్, బబ్లీ క్యారెక్టర్స్ చేశాను. కానీ ఈ క్యారెక్టర్ చాలా స్ట్రిక్ట్‌గా వుంటుంది.

**సుభద్ర పాత్రకు మీకు పోలికలు ఉన్నాయా?**

పర్సనల్‌గా నాకు పెద్ద కోపం రాదు. పెద్దగా అరవను. చాలా కామ్‌గా వుంటాను. సుభద్ర క్యారెక్టర్ నాకు పూర్తిగా కొత్త. టీజర్‌లో బేబీ కనిపిస్తోంది.

**ఇందులో మదర్‌గా కనిపిస్తారా?**

అదీ తెలీదు. మీరు సినిమా చూపినప్పుడు తెలుస్తుంది. సినిమా చూసినప్పుడే నా క్యారెక్టర్ ఏమిటనేది పూర్తిగా తెలుస్తుంది.

**శర్వానంద్‌తో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ ఎలా వుంది?**

శర్వానంద్ వన్‌ఆఫ్‌ది ఫైనెస్ట్ ఫెర్మార్మర్. నిన్న సినిమా చూశాను. ఆయన ప్రతి సీన్‌లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయన ఎక్స్‌పీరియన్స్ కనిపించింది.

**మనమేలో మ్యూజిక్ ఎలా వుంటుంది?**

హేశం అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాటలన్నీ ఆకట్టుకుంటాయి. టప్పా టప్పా మంచి డ్యాన్స్ నంబర్. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా కనెక్ట్ అవుతుంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో పని చేయడం ఎలా అనిపించింది?**

చాలా ఫ్యాషన్ వున్న ప్రొడ్యూసర్స్. లండన్‌లో వున్నప్పుడు చాలా కేర్ తీసుకున్నారు. రొటీన్ భిన్నంగా, కొత్త కంటెంట్‌తో చేసిన సినిమాలకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ వుంటుంది. డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్‌తో రాబోతున్న మా సినిమాపై అందుకే పూర్తి విశ్వాసంతో వున్నా అంటున్నారు.

# కెసిఆర్ లాంచ్ చేసిన జబర్దస్త్ రాకింగ్ రాకేశ్ 'కెసిఆర్'


జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేష్ హీరోగా తెరకెక్కిన కేసీఆర్ (కేశవ చంద్ర రమావత్) సినిమాలోని తెలంగాణ తేజం పాటను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. గోరేటి వెంకన్న అద్భుతంగా రచించిన ఈ పాటను చరణ్ అర్జున్ కంపోజ్ చేశారు. 'పదగతులు స్వరజతులు పల్లవించిన నేల, తేనే తీయని వీణ రాగా తెలంగాణ, ద్విపద దరువు నేల,యక్ష జానపుశాల, పోతనా కవి యోగి, భాగవత స్కందాల, జయ గీతికై మోగేరా, తెలంగాణ జమ్మి కొమ్మై ఊగరా, సింగిడై పొంగిందిరా తెలంగాణ, తంగెడై పూసిందిరా' అంటూ సాగిన లిరిక్స్ పవర్‌ఫుల్, ఇన్స్‌ప్రెషనల్‌గా వున్నాయి. సింగర్ మను, కల్పన, గోరేటివెంకన్న కలిసి ఆలపించిన ఈ పాట అందరి



లో ఉత్తేజాన్ని కలిగిస్తోంది. పాట ఆవిష్కరణ సందర్భంగా సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, యాంకర్ జోర్దార్ సుజాత, సింగర్‌విహ, గీత రచయిత సంజయ్‌మహేష్‌లు, బిఆర్ఎస్ అధినేతకేసీఆర్‌ను గురించి రాకింగ్‌రాకేష్‌ను కేసిఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ దీపకొండ దామోదర్ రావు, ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ మధుసూధన చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘువ తదితరులు.

# నటిగా నా కల నిజమైంది -నటి శర్వారి

బాలీవుడ్‌లో రూపొందుతోన్న అతిపెద్ద ఫ్రాంచైజీల్లో భాగమైన నేటితరం నటిగా బాలీవుడ్ రైజింగ్‌స్టార్ శర్వారి అందరిదృష్టిని ఆకర్షిస్తున్నారు. దినేష్ విజన్స్ హారర్ కామెడీతో పాటు చోప్రా యష్‌రాజ్ ఫిల్మ్ యూనివర్స్ రూపొందిస్తోన్న స్పైయూనివర్స్‌లో భాగమవుతున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియాభట్‌తో ఆమె స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. దినేష్ విజన్ యొక్క హారర్ కామెడీ ఫ్రాంచైజీ ముంజ్యాలో శర్వారి నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 7న రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఇండస్ట్రీలో అతి పెద్ద సినీప్రముఖులతో నేను భాగం అవుతున్నాను. నాకు అవకాశం కలిగించిన మన దర్శకులు, నిర్మాతలకు ధన్యవాదాలు. అయితే ఈ స్థాయికి చేరుకోవడానికి నేను చాలా కష్టపడ్డాను. దినేష్ విజన్ హారర్ కామెడీ యూనివర్స్‌తోపాటు ఆదిత్యచోప్రా యష్‌రాజ్ ఫిల్మ్ రూపొందిస్తోన్న స్పైథ్రిల్లర్‌లో నటించడంతో నటిగా నా కల నేరవేరింది. నేను ఇప్పటి వరకు ఓ సినిమానే చేశారు.అయితే న్యూ టాలెంట్‌ను గుర్తించటంలో ఎప్పుడూ ముందుండే ఇండస్ట్రీ నాకు ఇంత మంచి అవకాశాలను కల్పించటంపై నాకెంతో థ్రిల్లింగ్‌ఉంది. పెద్ద సంస్థలు చేస్తోన్న ఫ్రాంచైజీల్లో పెద్ద సూపర్‌స్టార్ ఉంటారు. ఇలాంటి వాటిలో నేను భాగం కావటం అనేది నేను చేసిన పనికి దొరికిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నాను అన్నారు. దేశంలోని అగ్ర దర్శకులు, నిర్మాతలు శర్వారిని తమ చిత్రాన్ని ఎంపిక చేసుకోవటం అనేది ఆమెలోని నైపుణ్యాన్ని గుర్తించిన దానికి నిదర్శనంగా చెప్పొచ్చు. శర్వారి నేటి తరానికి చెందిన స్టార్స్‌లో బెస్ట్‌గా ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. ముంజ్యా చిత్రంతో యుష్‌రాజ్ ఫిల్మ్ చేస్తోన్న స్పైయూనివర్స్ చిత్రంతో పాటు మరో మాస్టర్ ఫిల్మ్ మేకర్స్ నిఖిల్ అద్వానీ సైతం ఆయన తెరకెక్కించబోతున్న వేద చిత్రంలోనూ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శర్వారి స్పందిస్తూ నటనలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన మన నటీనటులంటే నాకెంతో ఇష్టం, గౌరవం.



## గెహ్నా సిప్పీ న్యూలుక్



# యేవమ్ చిత్రం నుంచి ర్యాంప్ సాంగ్

దర్శకుడు ప్రకాష్‌దంతులూరి. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'యేవమ్' చాందినిచౌదరి, వశిష్టసింహా, భరత్‌రాజ్, ఆశురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్‌గోపరాజు నిర్మాతలు, ఇప్పటి వరకు ఈ చిత్రానికి సంబంధించి విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఏది మంచి, ఏది కాదు అనే ర్యాప్ సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు, నటుడు తరుణ్‌భాస్కర్ విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ మహిళ సాధికారికతను చాటి చెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంతో మినింగ్‌ఫుల్, కొత్తగా వుంటుంది. ఈ చిత్రంలో ప్రతి




పాత్రకు ఒక మార్క్‌వుంటుంది. కొత్త కంటెంట్‌తో పాటు ఎంతో డిఫరెంట్ నేరేషన్‌తో ఈ సినిమా వుంటుంది. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది' అన్నారు. చాందిని చౌదరి, వశిష్టసింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజురమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ ఎస్‌వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తనశేషు, నీలేష్‌మందలపు, అందిస్తున్నారు. సుజనా ఆడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజుపెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# 'దేవకీ నందన వాసుదేవ' నుంచి జై బోలో కృష్ణ సాంగ్ రిలీజ్

మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, సూపర్‌స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా సెకెండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ' మేకర్స్ సెకండ్ సింగిల్ జై బోలో కృష్ణపాటతో ముందు కొచ్చారు. డివైన్ వైబ్స్ గల ఈ పాటని సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా విడుదల చేశారు. టైటిల్ సూచించినట్లు జై బోలో కృష్ణ జన్మాష్టమి స్పెషల్‌సాంగ్. ఇందులో హీరో తన బ్యాచ్‌తో కలిసి పండుగ సెలబ్రేట్ చేసుకోవడం అలరించింది. భీమ్స్ సిసిరోలియో ఎనర్జిటిక్ బీట్‌లలో ఆకట్టుకునే ఫుట్- ట్యాపింగ్ నంబర్‌ను స్కోర్ చేశాడు. రఘురామ్ అద్వకేట్ రాసిన లిరిక్స్ హీరో క్యారెక్టర్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. స్వరాగ్ కీర్తన్ సూపర్బ్ సింగింగ్ తో పాటకు ఎక్స్‌ట్రా ఎనర్జీ అందించాడు. యుష్‌మాస్టర్ కొరియో గ్రఫీ చేసాడు. అశోక్ గల్లా డ్యాన్స్ కూల్ అండ్ ఎలిగెంట్‌గా వుంది. విజువల్స్ వైబ్రెంట్, గ్రాండ్‌గా వున్నాయి. ఇది సినిమా ఆల్బమ్‌లోని మరో చార్ట్‌బస్టర్ సాంగ్‌కానుంది. గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం స్పిరిచువల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఫ్యామిలీ, యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్, హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం.1గా ఎన్ఆర్ఐ (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. రూరల్ ఎల్లోర్‌లో పాటు ప్రసాద్ మూరెళ్ల ఈ చిత్రానికి డీవోపీగా పనిచేస్తున్నారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో చాలా గ్రాండ్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

నటీనటులు: అశోక్‌గల్లా, వారణాసి మానస.
కథ: ప్రశాంత్‌వర్మ, దర్శకత్వం: అర్జున్ జంధ్యాల,
నిర్మాత: సోమినేని బాలకృష్ణ, బ్యానర్: లలితాంబిక ప్రొడక్షన్స్, సమర్పణ: నల్లపనేనియామిని, సంగీతం: భీమ్స్ సిసిరోలియో.



# శరవేగంగా 'హరి హర వీరమల్లు'

పవన్‌స్టార్ పవన్‌కళ్యాణ్ కెరీర్‌లో తొలిసారిగా హిస్టారికల్ ఎపిక్ వారియన్ మూవీ అయిన 'హరిహర వీరమల్లు'లో ఒక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ, 'హరి హర వీరమల్లు' చిత్రం యొక్క మిగిలిన షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను క్రిష్ జాగర్లమూడి పర్యవేక్షణలో పూర్తి చేయబోతున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి కథగా రూపొందుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం కోసం, నిర్మాతలు ప్రత్యేకంగా చార్మినార్, ఎర్రకోట సహా మచిలీపట్నం ఓడరేవు వంటి భారీసెట్‌లు అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. ఈ సినిమా చేస్తున్నట్లు అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రమే కాదు యావత్ సినీ ప్రేమికులు సైతం చాలా ఆసక్తికరంగా ఎప్పుడెప్పుడు ఈసినిమా థియేటర్లలో వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో సినిమా యూనిట్ నుంచి ఒక కీలక అప్డేట్ వచ్చింది. భారతదేశంలో అత్యంత డిమాండ్ ఉన్న ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మనోజ్‌పరమహంస ఈ సినిమాకి సంబంధించిన సినిమాటోగ్రఫీ బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించే పనిలో పడ్డారు. అందులో భాగంగానే నిర్మాత ఏం రత్నం, దర్శకుడు జ్యోతి కృష్ణ పాటు ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌మోహన్‌లతో మనోజ్‌పరమహంస చర్చిస్తున్న ఒక ఫోటోని చిత్ర యూనిట్ అధికారికంగా విడుదల చేసింది. అంతే కాదు సినిమాకి సంబంధించిన షూటింగ్ త్వరతగతిన పూర్తి చేసేందుకు కొత్త లొకేషన్ల కోసం రెక్కీ కూడా పూర్తి చేస్తోంది. సమాంతరంగా మరోకపక్క ఇప్పటి వరకు షూట్ చేసిన సినిమాకి సంబంధించి వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి హరి హర వీరమల్లు పార్ట్-1 'స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'ని విడుదల చేయడానికి టీమ్ సిద్ధమవుతోంది. హరిహర వీరమల్లు టీజర్ విడుదలైన తర్వాత సినిమా మీద అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఎప్పుడెప్పుడు సినిమా విడుదలవుతుందా, ఎప్పుడెప్పుడు ఈ విజువల్ వండర్‌ని వెండితెరపై చూస్తామా అని ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో పవన్‌కళ్యాణ్ పాటు అందాల నటి నిధిఅగర్వల్, బాబీడియోల్, సునీల్, నోరాఫతేహి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. జ్ఞానశేఖర్ వి.ఎస్.మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు.



# 'బేవార్స్ గాడు' రెండో షెడ్యూల్ పూర్తి

శ్రీ శోభా క్రియేషన్స్ పతాకంపై హర్షవర్ధన్, నిహారిక హీరో హీరోయిన్లుగా జి వి అంజనీ ప్రసాద్ స్వీయ దర్శకత్వంలో యూత్‌ఫుల్ ఎంటర్టైనర్ చిత్రం 'బేవార్స్ గాడు' ఇటీవల ఈ చిత్ర విశేషాలను తెలియజేయడానికి తెలంగాణ ఫిలింఛాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా టి.ఎఫ్ సిసి ఛైర్మన్ డా: ప్రతాని రామకృష్ణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు జి వి అంజనీ ప్రసాద్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులనే ప్రత్యక్ష దైవాలుగా భావించాలి అనే కథ అంశంతో 'బేవార్స్ గాడు' చిత్రం చేయడం జరిగింది. చివరి షెడ్యూల్ జూన్ 9 నుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాలో



చిత్రీకరణ పూర్తి అవుతుందని, కీలక పాత్రలో సుమన్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో నాలుగు పాటలు, నాలుగు ఫైట్లు ఉన్నాయన్నారు. ఆర్‌కెగౌడ్ మాట్లాడుతూ, హీరో హర్షవర్ధన్ హీరోయిన్ నిహారిక కొత్తవారైనా చాలా బాగా చేశారు. చిన్న నాలుగు పాటలు, నాలుగు ఫైట్లు ఉన్నాయన్నారు. ఆర్ కె గౌడ్ మాట్లాడుతూ, హీరో హర్షవర్ధన్ హీరోయిన్ నిహారిక కొత్తవారైనా చాలా బాగా చేశారు. చిన్న సినిమాలలో ఒక మంచి పెద్ద సినిమా అవుతుందని నమ్మకం ఉంది. ఈ చిత్రంలో డాక్టర్ శ్రీధర్ ముఖ్యపాత్ర పోషించడం జరిగింది. వారికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, ఈ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఇంకా ఆకులు రాజు సునీత రెడ్డి సుద్దాల చంద్రయ్య సీతామహాలక్ష్మి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా జవహర్‌లాల్ రాజు సంగీతం రాము.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'గం..గం..గణేశా'

ఆనంద్ దేవర కొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'గం.. గం..గణేశా'. ఆనందర్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్‌సారిక హీరోయిన్స్‌గా కనిపించారు. ఈ సినిమాను హై -లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించారు. ఉదయ్‌శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఈ రోజు థియేటర్స్‌లోకి వచ్చిన 'గం..గం..గణేశా' సినిమా అన్ని ఏరియాల నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ నేపథ్యంలో మూవీ టీమ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని మాట్లాడుతూ, మా 'గం..గం. గణేశా' సినిమాను ప్రేక్షకుల మధ్యలో కూర్చుని చూశాము. మంచి రెస్పాన్స్ వస్తోంది. కామెడీ సీన్స్‌కు ఊగిపోతూ నవ్వుతున్నారు. ఫ్యామిలీస్‌తో మీడియా మిత్రులు వచ్చి సినిమా చూశారు. మా దర్శకులు ఉదయ్ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాను రూపొందించారు. అన్ని మేజర్ క్యారెక్టర్స్‌కు ఆడియెన్స్ కనెక్ట్ అవుతున్నారు. డైరెక్టర్ ఉదయ్ శెట్టి మాట్లాడుతూ, 'గం..గం.. గణేశా' సినిమాకు థియేటర్స్‌లో క్లాప్స్, విజిల్స్ వినిపిస్తున్నాయి. ప్రేక్షకుల స్పందన చూస్తుంటే హ్యాపీగా ఉంది. ఇది పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సినిమా ఇంటర్వెల్ ట్విస్ట్, చెక్‌పోస్ట్ సీన్, క్లైమాక్‌లో రివీల్ అయ్యే ట్విస్టులు మంచి రెస్పాన్స్ వస్తోంది. నిర్మాతవంశీ కారుమంచి మాట్లాడుతూ, 'గం..గం..గణేశా' సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనే రెస్పాన్స్ వస్తోంది. రివ్యూస్ కూడా చాలా పాజిటివ్‌గా ఉన్నాయి. వెన్నెల కిషోర్ ఆర్గాన్ దేవిడ్, ఇమ్మాన్యుయేల్ చేసిన శంకర్ క్యారెక్టర్ ఆడియెన్స్‌కు బాగా రీచ్ అయ్యింది. యాక్టర్‌కృష్ణచైతన్య మాట్లాడుతూ, 'గం..గం..గణేశా'తో మా ఉదయ్ ఫస్ట్ మూవీస్ హిట్ ఇచ్చారు. ఈ సినిమాలో ఆనంద్‌తో స్క్రీన్‌షేర్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఆయన పర్ఫార్మెన్స్ అదిరిపోయింది. మా చిత్రానికి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అన్నారు. జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, మేము మూవీ స్టార్ట్ చేసేటప్పుడు ఆనంద్ అన్న నేను అనుకున్నాం. ఈ సినిమాకు కామెడీ వర్కవుట్ అయి ఫ్యామిలీస్ వస్తే మనం సక్సెస్ కొట్టినట్లే అని ఈ రోజు మాట నిజమైంది. హీరో ఆనందర్ దేవరకొండ మాట్లాడుతూ, 'గం..గం..గణేశా' సినిమాకు మీరు ఇస్తున్న రెస్పాన్స్, సపోర్ట్‌కు థ్యాంక్స్.



02-6pg5.qxd:02-6pg5.qxd 01/01/01 6:28 AM Page 1



# ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో పాల్గొంటాం

## భేటీ అనంతరం ఇండియా కూటమి నేతల నిర్ణయం, కౌంటింగ్ కేంద్రాల్లో జాగ్రత్తలపై చర్చలు

**న్యూఢిల్లీ, జూన్ 1:** ఎన్నికలనంతరం పోలింగ్ సరళిని సమీక్షించుకునేందుకు ఇండియా కూటమి నేతలందరూ సమావేశం అయ్యారు. ఇద్దరు ముగ్గురుమినహా కూటమి నేతలందరూ ఈ సమావేశంలో పాల్గొని కౌంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎక్కువ చర్చించారు. ఓట్లలెక్కింపులో పార్టీపరంగా ఏర్పాట్లు ఫారమ్ 17సి, ఈవిఎంల పరంగా కూటమి పార్టీలనాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, శక్తివంచలేకుండా మనం పోరాడామనిప్రజలు మద్దతిచ్చారనే ధీమాతో ఉన్నట్లు నేతలు పలువురు పేర్కొన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే నివాసంలోజ రిగిన ఈ భేటీలో అస్వస్థతకు గురయినప్పటికీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ హాజరయ్యారు. రాహుల్, ప్రియాంకలు కూడా పాల్గొన్న ఈ సమావేశంలో కూటమి నేతలు ఒకరిద్దరుమినహా అందరూ హాజరయ్యారు. శక్తివంచనలేకుండా పోరాటం



చేసామని, ప్రజలు మాకు మద్దతిచ్చారనే భావిస్తున్నట్లుఖర్గే పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తమ కూటమికి 295కిపైగా సీట్లు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తచేస్తూ సమావేశం తర్వాత సోషల్‌మీడియాలో ట్వీట్‌చేసారు. అలాగే కూటమిపై అనవసర ఊహాగానాలకు తావు లేకుండా ఎగ్జిట్‌పోల్స్‌పై జరిగే చర్చల్లోకూడా పాల్గొనాలని కూటమి భేటీలో నిర్ణయించారు. తమ ప్రత్యర్థులు అనవసరంగా కించపరిచే వ్యాఖ్యలకు తావీయకూడదన్న లక్ష్యంతోనే కూటమి నేతలు భాగస్వామ్య పార్టీలు కూడి ఎగ్జిట్‌పోల్ చర్చల్లో పాల్గొనాలని నిర్ణయించారు. సమావేశానికి కాంగ్రెస్ కార్యదర్శి కెసివేణుగోపాల్, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్; ఎస్పీ అధినేత అఖిలేష్‌యాదవ్, ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్, అనిల్‌దేశాయ్, సిపిఎంనుంచి సీతారామ్ ఏచూరి, ఆప్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, పంజాబ్‌సీఎం భగవంత్‌మాన్, సంజయ్‌సింగ్; రాఘవ్‌చడ్డా, కల్పానాసోరెన్; చంపై సోరెన్, టిఆర్‌బాలు, ఫరూక్ అబ్దుల్లా, డి.రాజా, ముకేష్ సహాని తదితరులు పాల్గొన్నారు. చివరిదశ ఎన్నికలు ఉన్నందున తాను హాజరుకావడంలేదని పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సమాచారం ఇచ్చారు. అలాగే తమిళనాడు సీఎం డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్‌కూడా ముందుగా ఏర్పాటయిన కార్యక్రమాల కారణంగా రాలేకపోతున్నట్లు తెలిపారు. పార్టీనాయకులు టిఆర్‌బాలు వచ్చారు. వ్యక్తిగత కారణాలపై పిడిపి చీఫ్ మెహబూబా ముఫ్తీకూడా ఈ భేటీలో పాల్గొనలేదు.



## భారీగా డ్రగ్స్ పట్టివేత

**గాంధీనగర్, జూన్ 1:**గుజరాత్ రాష్ట్రంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. అహ్మదాబాద్‌లో విదేశాల నుంచి వచ్చిన వారి నుంచి సుమారు రూ.కోటికి పైగా విలువైన డ్రగ్స్ కస్టమ్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్‌తోపాటు కస్టమ్స్,ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో అమెరికా, కెనడా, థాయ్‌లాండ్ నుంచి వచ్చిన వారివద్ద నుంచి 1.15కోట్ల విలువైన హైబ్రిడ్, సింథటిక్ గంజాయి పొట్లాలను అధికారులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని చిన్నారుల ఆట బొమ్మలు, చాక్లెట్లు, లంచ్‌బాక్స్‌లు, క్యాండీ విటమిన్‌లలో దాచి అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన ఓ విదేశీయుడిని అదుపులోకి తీసున్నట్లు అధికారులు వెల్లడించారు.

## రెండు బస్సులు ఢీ: ముగ్గురు మృతి, 40 మందికి గాయాలు

**మోదాసా(గుజరాత్), జూన్ 1:** ప్రభుత్వ రవాణా సర్వీసుల్లోని బస్సు ఒకటి మోటారుబైక్‌ను ఢీకొని తర్వాత వెంటనే మరో ప్రైవేటు బస్సుకు ఢీకొనడంతో కనీసంముగ్గురుచనిపోగా మరో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గుజరాత్‌లోని ఆర్వాల్లి జిల్లాలో శనివారం ఈప్రమాదం జరిగింది. శనివారం ఉదయం 11 గంటలకు సకారియా గ్రామం వద్ద రాష్ట్ర హైవేపై ఈప్రమాదం జరిగింది. ట్రాన్స్‌పోర్టుబస్సు ముందుగా ఒక మోటార్ బైక్‌ను ఢీకొట్టింది. బస్సు డ్రైవర్‌కు స్టీరింగ్ కంట్రోలు తప్పిందని అందుకే ఈప్రమాదం జరిగిందని చెపుతున్నారు. దీనితో బస్సు రోడ్డుమీద ఉన్న డివైడర్‌ను ఢీకొని అటుగా వస్తున్న లగ్జరీ బస్సును ఢీకొట్టింది. వదోదర



నుంచి సాప్లీకి ప్రయాణికులతో వెళుతున్న బస్సు ఒడిశాలోని పూరి జగన్నాథుని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో శాప్లీకి వెళుతోంది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులుచనిపోగా 40 మందికిపైగాప్రయాణీకులు గాయాలపాలయ్యారని ఎస్ఐ అజయ్‌సింగ్ రాథోడ్ చెప్పారు. మోటారు బైక్‌పైవస్తున్న ఇద్దరు బస్సులో ఒక ప్రయాణీకుడు చనిపోయారు. రెండు బస్సులనుంచి గాయాలపాలయిన వారిని సమీపంలో ఉన్న హిమత్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. సబర్‌కాంతజిల్లాలోని ఇతర ఆసుసపత్రులకు కూడా క్షతగాత్రులను తరలించారు. ప్రస్తుతం మోదాసాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరికొంత మందికి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాథోడ్ తెలిపారు.

## నేడు మళ్లీ జైలుకు కేజ్రీవాల్, బెయిల్‌పై 5న కోర్టు నిర్ణయం

**న్యూఢిల్లీ, జూన్1:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో బెయిల్ విషయంలో ఆప్ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట దక్కలేదు. ఆయన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు జూన్ 5న నిర్ణయం తీసుకోనుంది. ఆ రోజు తీర్పు వెలువరించనుంది. దీంతో కేజ్రీవాల్ రేపు జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. నేటితో ఆ బెయిల్ గడువు ముగిసింది. ఈ నేపథ్యంలోనే బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. దానిపై ఈ రోజు విచారణ జరిగింది. విచారణ సమయంలో కేజ్రీవాల్‌కు ఇడి బెయిల్ వ్యతిరేకించింది. ఆయన వాస్తవాలను తొక్కిపెట్టి, తన ఆరోగ్యంతో సహా పలు విషయాల్లో తప్పుడు



ప్రకటనలు చేశారని దర్యాప్తు సంస్థలు తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఆరోగ్య కారణాలతో బెయిల్ ఇవ్వాలని సిఎం తరఫు న్యాయవాది కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును జూన్ 5కు వాయిదా వేసింది.

# సల్మాన్‌పై లారెన్స్ బిష్ణోయ్ ట్రిగ్గర్.. పాక్ నుంచి ఎకె 47 తుపాకులు!

**ముంబయి, జూన్1:**ఈ యేడాది ఏప్రిల్‌లో బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద కాల్పుల ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇది ట్రైలర్ మాత్రమే. ముందుంది అసలు సినిమా అంటూ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌సోదరుడు అన్మోల్ పోస్టు పెట్టాడు. తాజా పరిణామాలు చూస్తుంటే ఆ వార్నింగ్ నిజమేననిపిస్తోంది. గత కొంతకాలంగా సల్మాన్‌ను టార్గెట్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్ పక్కా ప్లాన్‌తో నటుడి హత్యకు కుట్రలు పన్నుతున్నట్లు తెలిసింది. ఇందుకోసం పాక్ నుంచి ఆయుధాలను తెప్పించింది కూడా. మరోవైపు అతడి కదలికలను ఎప్పటికప్పుడు చేరవేసేందుకు 15, 20 మంది నిత్యం రెక్కీ నిర్వహిస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. బాంద్రాలో నటుడి ఇంటి వద్ద కాల్పుల కేసులో దర్యాప్తు చేపట్టిన ముంబయి పోలీసులకు మరో హత్య కుట్ర గురించి తెలిసింది. సల్మాన్ కారుపై ఎకె47



తుపాకులతో దాడి చేసేందుకు బిష్ణోయ్‌గ్యాంగ్ ప్లాన్ చేసినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఇందుకోసం ఈ గ్యాంగ్ పాకిస్తాన్‌కు చెందిన ఓ ఆయుధాల సప్లయిర్ నుంచి తుపాకులు కొనుగోలు చేసినట్లు పోలీస్ వర్గాల సమాచారం. ఎకె 47, ఎం16,ఎకె 92 తుపాకులు, హై కాలిబర్ ఆయుధాలను తెప్పించినట్లు తెలుస్తోంది. వీటితో సల్మాన్‌ఖాన్ కారును చుట్టుముట్టి కాల్పులు జరపడం లేదా పన్వేల్‌లోని ఆయన ఫామ్‌హౌస్‌లోకి దూసుకెళ్లి భీభత్సం సృష్టించాలని నిందితులు పథకం రచించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నారు. ఈ కుట్రకు సంబంధించి తాజాగా బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన నలుగురు వ్యక్తులను నవీ ముంబయి పోలీసులు అరెస్టు చేశారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్, అతడి సోదరుడు అన్మోల్, మరో గ్యాంగ్‌స్టర్ గోల్డీబ్రార్ సహా 17 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి పన్వేల్‌లోని నటుడి ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లో బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన 15,20 మంది రెక్కీ నిర్వహిస్తున్నట్లు సమాచారం. రాజస్థాన్‌లో కృష్ణజింకలను వేటాడి చంపిన కేసులో సల్మాన్‌ఖాన్ పేరు బయటకు వచ్చిన నాటి నుంచి బిష్ణోయ్ గ్యాంగ్ నటుడిని టార్గెట్ చేసింది. ఇటీవలి కాలంలో తమ ప్రణాళికలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. కెనడా కేంద్రంగా ఈ కుట్రలు జరుగుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## పరువునష్టం కేసులో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లకు బెయిల్



**బెంగళూరు, జూన్1:** ప్రజాప్రతినిధుల కోర్టులో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్‌లకు ఊరట లభించింది. బిజెపి ప్రధాన కార్యదర్శి కేశవప్రసాద్ దాఖలు చేసిన పరువు నష్టం కేసుకు సంబంధించి వీళ్లిద్దరికి ప్రత్యేక ఎంపి, ఎమ్మెల్యే కోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. కాగా గత బిజెపి ప్రభుత్వం అన్ని పనుల్లో 40 శాతం కమిషన్ వసూలు చేసిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేపర్లలో ప్రకటనలు ఇచ్చింది. 40 శాతం కమిషన్ ప్రభుత్వం పేర్కొంటూ పూర్తి పేజీ ప్రకటన ప్రచురించింది. వివిధపనుల కోసం గత సర్కార్ అవినీతిరేటు కార్డులు నిర్ణయించిందంటూ ఆరోపిస్తూ పోస్టర్లను కూడా ముద్రించింది. అయితే అప్పటి ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సహా తమ పార్టీ నేతలపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారని బిజెపి ఆరోపించింది. ఈ మేరకు సిద్ధరామయ్య, శివకుమార్‌తోపాటు రాహుల్‌గాంధీలపై బిజెపి ఎమ్మెల్సీ, ప్రధాన కార్యదర్శి కేశవ్‌ప్రసాద్ కోర్టులో పరువునష్టం దావా వేశారు. ఈ కేసుపై నేడు విచారణ సందర్భంగా సిద్ధరామయ్య, శివకుమార్ 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యారు. అనంతరం సిద్ధరామయ్య, శివకుమార్‌లకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.

# లైంగిక దౌర్జన్యం కేసు.. పరారీలో ప్రజ్వల్ రేవణ్ణ తల్లి!

**బెంగళూరు, జూన్1:** దేశవ్యాప్తంగా కలకలం రేపిన హాసన అశ్లీల వీడియో, కిడ్నాప్ కేసుల్లో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మహిళలపై లైంగిక దౌర్జన్యం, బ్లాక్‌మెయిల్ ఆరోపణలతో హాసన ఎంపి ప్రజ్వల్ రేవన్నను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో ప్రజ్వల్ తల్లి భవానీ రేవన్న పైనా ఆరోపణలు వచ్చాయి. దీంతో విచారించేందుకు పోలీసులు ఇంటికి వెళ్లగా ఆమె అందుబాటులో లేరు. ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. రేవన్న ఇంటి పనిమనిషి కిడ్నాప్ ఘటనలో భర్త రేవన్నతో పాటు భవానీకి కూడా సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో విచారించేందుకు సిట్ అధికారులు ఆమెకు నోటీసులు పంపారు. శనివారం ఇంటికి వచ్చి



ప్రశ్నిస్తామని అందులో పేర్కొన్నారు. నేడు ఆమెను అరెస్టు చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపించాయి. ఈ క్రమంలోనే నేటి ఉదయం సిట్ అధికారులు హోళెనరసి పురలోని ఆమె నివాసానికి వెళ్లగా భవానీ అక్కడ కనిపించలేదు. ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో ఆమె ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా న్యాయస్థానం తిరస్కరించింది. కర్ణాటక హాసనలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన మరుసటి రోజే ఈ అశ్లీల వీడియోల వ్యవహారం బయటికొచ్చింది. అప్పటికే ప్రజ్వల్ రేవణ్ణ విదేశాలకు వెళ్లిపోయారు. ఆయన తండ్రి రేవన్నపైనా ఆరోపణలు రావడంతో పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ వివాదం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపడంతో ప్రజ్వల్ లొంగిపోవాలని ఆయన తాత, మాజీ ప్రధాని దేవెగౌడ సహా కుటుంబసభ్యులు హెచ్చరించారు. ఈ క్రమంలోనే బెంగుళూరు చేరిన హాసన ఎంపిని అధికారులు ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా ఈ నెల 6 వరకు సిట్ కస్టడీకి అప్పగించారు.

## పిఒకె విదేశీ భూభాగం.. హైకోర్టులో అంగీకరించిన పాకిస్థాన్ ప్రభుత్వం




**న్యూఢిల్లీ /ఇస్లామాబాద్, జూన్ 1:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె) విదేశీ భూభాగమని పాకిస్థాన్ అంగీకరించింది. ఆ దేశంలోని హైకోర్టుకు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. పిఒకెకు చెందిన కవి, జర్నలిస్ట్ అహ్మద్ ఫర్హాద్ షా కిడ్నాప్ కేసులో కోర్టుకు ఈ మేరకు తెలిపింది. అహ్మద్ ఫర్హాద్ షా పలు నిరసనల్లో పాల్గొన్నారు. పిఒకెపై పాకిస్థాన్ ప్రభుత్వం పెత్తనం, ఆ దేశ ఆర్మీ మోహరింపునకు వ్యతిరేకంగా పలు ఉద్యమాల్లో ఆయన గళమెత్తారు. ఈ నేపథ్యంలో ఆయనపై కేసులు కావడంతో మే 15న ఇంటి ధీర్కోట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ తన భర్తను కిడ్నాప్ చేసిందని అహ్మద్ హర్హాద్ షా భార్య ఆరోపించారు. ఇస్లామాబాద్ హైకోర్టును ఆమె ఆశ్రయించారు. దీంతో ఫర్హాద్‌షాను కోర్టులో ప్రవేశపెట్టాలని న్యాయమూర్తి మోహ్సిన్ అక్తర్ కయానీ ఆదేశించారు. మరోవైపు పాకిస్థాన్ అదనపు అటార్నీ జనరల్ శుక్రవారం ప్రభుత్వం తరఫున కోర్టులో వాదించారు. పిఒకెలోని పోలీసు కస్టడీలో ఫర్హాద్ ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. సొంత రాజ్యాంగం, సొంత కోర్టులున్న పిఒకె విదేశీ భూభాగమని చెప్పారు. దీనిపై పాకిస్థాన్‌కు ఎలాంటి అధికార పరిధి లేదని ఆయన అన్నారు. పిఒకెలో పాకిస్థాన్ కోర్టుల తీర్పులను విదేశీ కోర్టుల తీర్పులుగా పరిగణిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో అహ్మద్ ఫర్హాద్ షాను ఇస్లామాబాద్ హైకోర్టు ముందు హాజరుపరచలేమని కోర్టుకు వెల్లడించారు. కాగా, పాకిస్థాన్ అదనపు అటార్నీ జనరల్ వాదనలపై ఇస్లామాబాద్ హైకోర్టు న్యాయమూర్తి మోహ్సిన్ అక్తర్ కయానీ మండిపడ్డారు. పిఒకె విదేశీ భూభాగమైతే పాకిస్థాన్ సైన్యం, పాకిస్థానీ రేంజర్లు ఆ భూమిలోకి ఎలా ప్రవేశించారని ఆయన ప్రశ్నించారు. పాకిస్థాన్ గూఢచార సంస్థలు పిఒకె ప్రజలను బలవంతంగా అపహరించే పద్ధతిని కొనసాగిస్తున్నాయని న్యాయమూర్తి కయానీ విమర్శించినట్లు పాక్ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. అయితే పిఒకె తమ అంతర్భాగమని ఎప్పటి నుంచో భారత్ చెబుతోంది.

# 'పోల్' పదనిసలు



పశ్చిమబెంగాల్‌లోని చివరి విడత పోలింగ్ సందర్భంగా సందేశ్‌ఖాళీ నార్త్ 24పరగణాస్ జిల్లాలో జరిగిన ఘర్షణలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం, సౌత్ 24 పరగణాస్‌జిల్లాలోని కుల్‌తాళి వద్ద పోలింగ్ సామాగ్రిని చెరువులో వేసిన దృశ్యం

## ఓటేసిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ!

**కొల్‌కత్తా,జూన్1:**పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లోక్‌సభ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోల్‌కత్తాలోని ఓపోలింగ్ బూత్‌లో ఆమె ఓటు వేశారు. ఓటు వేయడానికి ముందు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఉన్న జవానుతో మమత ముచ్చటించారు. అనంతరం పోలింగ్ బూత్‌కు వెళ్లి ఆమె ఓటువేశారు. ఆ తర్వాత బయటికి వచ్చి ప్రజలకు విక్టరీ సింబల్ చూపించారు. లోక్‌సభ ఏడవ, చివరి విడత పోలింగ్‌లో భాగంగా ఇవాళ పశ్చిమ బెంగాల్‌లోని 9లోక్‌సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.



## బిజెపికి 200 సీట్లు కూడా రావు!



**కొల్‌కతా, జూన్ 1:** ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 -200 సీట్లు కూడా రావని అలనాటి బాలీవుడ్ నటుడు, అసన్‌సోల్ నియోజకవర్గం తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి శత్రుఘ్నసిన్హా జోష్యం చెప్పారు. ఈసారి గెలుపు ఇండియా కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈలోక్‌సభ ఎన్నికల్లో మోడీకి న్యాయానికి మధ్యపోరు జరుగుతోందన్నారు. ప్రధాని మోడీ గడిచిన రెండు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారని, కానీ వాటిలో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని శత్రుఘ్నసిన్హా విమర్శించారు. దాంతో మోడీ క్రెడిబిలిటీని కోల్పోయారని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 200 కంటే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశమే లేదని వ్యాఖ్యానించారు.

## ఝార్ఖండ్‌లో 92 ఏళ్లలో తొలిసారి ఓటు వేసిన వృద్ధుడు!

**రాంచీ, జూన్1:** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది. కానీ తనకు 92 ఏళ్లు వచ్చే వరకు అసలు పోలింగ్ కేంద్రం వైపు చూడని ఓ వ్యక్తి ఎట్టకేలకు జీవితంలో తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనే ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌కు చెందిన ఖలీల్ అన్సారీ. దృష్టిలోపంతో బాధపడుతున్న ఆయన రాజ్‌మహల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి మండ్రోలోని పదో నెంబరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఈ యేడాది ఏప్రిల్‌లో మండ్రో పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఖలీల్ అన్సారీ తనకు ఓటు లేదని, ఇప్పటివరకు అసలు ఓటే వేయలేదని తెలిపారు. దీంతో వెంటనే ఆయన పేరును ఓటరు జాబితాలో చేర్చాలని జార్ఖండ్ ఎన్నికల ముఖ్య అధికారి రవికుమార్ ఆదేశించారు. ఈ క్రమంలోనే జిల్లా అధికారులు అన్సారీ వివరాలు నమోదు చేసుకున్నారు. మొట్టమొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని ఓటేసిన అనంతరం అన్సారీ తెలిపారు. ఇదిలా ఉండగా జార్ఖండ్‌లో మొత్తం 14 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. చివరిదశలో భాగంగా శనివారం మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోలింగ్ కొసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు మూడుచోట్ల కలిపి 46.80 శాతం ఓటింగ్ నమోదైంది.



## ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పోలింగ్ స్టేషన్‌లో ఓటింగ్




**సిమ్లా, జూన్1:** ప్రజాస్వామ్య పండుగగా అభివర్ణించే సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరును భాగస్వామిని చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కృషి చేస్తోంది. అందుకోసం మారుమూల గ్రామాల నుంచి అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో కూడా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచుతోంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పోలింగ్ స్టేషన్ లోనూ నేడు ఓటింగ్ జరుగుతోంది. ఈ పోలింగ్ బూత్ హిమాచల్‌ప్రదేశ్‌లో ఉంది. హిమాలయ కొండల్లో సుమారు 15,256 అడుగుల ఎత్తులో ఉన్న చిన్న గ్రామం తాషిగంగ్. ఇది భారత్, చైనా వాస్తవాధీనరేఖ సమీపంలో ఉంది. ఇక్కడి పోలింగ్ స్టేషన్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనదిగా గుర్తింపు పొందింది. మండి నియోజకవర్గం, స్పితి లోయ ప్రాంతం ప్రజలు ఇక్కడ ఓటు వేస్తున్నారు. నేటి ఉదయం హిమాలయాల్లోని ఒడిదొడుకులను దాటుకుని పోలింగ్ సిబ్బంది ఈ ప్రాంతానికి చేరుకున్నారు. పోలింగ్ బూత్‌ను అందంగా ముస్తాబుచేసి ఓటర్లకు స్వాగతం అని రాసి ఉన్న ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో నాలుగోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. మండి నియోజకవర్గం నుంచి బిజెపి తరఫున బాలీవుడ్ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నుంచి విక్రమాదిత్య సింగ్ బరిలోకి దిగిన విషయం తెలిసిందే.

## పుట్టెడు దుఃఖంలోనూ.. 'ఓట్ల బాధ్యత మరవలేదు!



**పాట్నా, జూన్ 1:** ఇంటికి పెద్దదిక్కు కన్ను మూసినా.. ఓటు హక్కును మరువలేదు. బీహార్‌లోని ఓ కుటుంబం ఓటు బాధ్యతను నిర్వర్తించాకే అంత్యక్రియలు నిర్వహించింది. ఓటు అంటే బాధ్యత. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వర్తించాలని పుట్టెడు దుఃఖంలో ఉన్న ఓ కుటుంబం నిరూపించింది. ఇంటి పెద్ద కన్ను మూసినా.. ఓటు వేశాకే అంత్యక్రియలకు సిద్ధమైంది. బాధ్యతను మరవని ఆ కుటుంబం ఎంతోమంది ఆదర్శంగా నిలిచింది. అసలేం జరిగిందంటే. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బీహార్‌లో నేడు పోలింగ్ కొనసాగుతోంది.ఈ క్రమంలోనే జెహనాబాద్ నియోజకవర్గంలోని దేవ్‌కురి గ్రామంలో ఓ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఒకవైపు ఎన్నికల పండగ జరుగుతుండగా మరోవైపు మిథిలేశ్ యాదవ్ తల్లి (80ఏళ్లు) ప్రాణాలు కోల్పోయింది. ఇంటి పెద్దను కోల్పోయి దుఃఖంలోఉన్న ఆ కుటుంబ తమ బాధ్యతను మరవలేదు. దీంతో కుటుంబసభ్యులంతా ఒక నిర్ణయానికి వచ్చారు. ఓటు హక్కును వినియోగించు కున్నాకే ఆమె అంత్యక్రియుల నిర్వహించాలనుకున్నారు. వారు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మందికి ప్రజాస్వామ్య ప్రాధాన్యాన్ని తెలియజేసిందనటంలో అతిశయోక్తి లేదు. కాగా..చివరి విడతలో భాగంగా 57లోక్‌సభ స్థానాలకు పోలింగ్ కొనసాగింది. బీహార్‌లోని ఎనిమిది స్థానాలకు శనివారం ఓటింగ్ పూర్తయింది.

2-6p6exHMNWJQE.qxd:2-6p6exHMNWJQE.qxd 01/01/01 7:43 AM Page 1



# రాష్ట్రంలో 160కిపైగా అసెంబ్లీ, 22కిపైగా పార్లమెంటు స్థానాలు గెలుచుకుంటాం

## - మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత పేర్ని నాని



**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తమ అంచనాలకు అనుగుణంగా 160కిపైగా అసెంబ్లీ, 22కిపైగా పార్లమెంటు స్థానాలు లభిస్తాయని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) స్పష్టం చేసారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ మేజార్టీ ఎగ్జిట్ పోల్స్ తమ విజయాన్ని స్పష్టం చేసాయన్నారు. కొన్ని సంస్థల అంచనాలు హస్యాస్పదంగా ఉన్నాయన్నారు. తమ పార్టీ అధికారాన్ని కంపర్ట బుల్ మేజార్టీతో గెలుస్తుందన్నారు. ప్రజలు సీఎం జగన్‌ను విశ్వసించారన్నారు. అందుకే ఆయనకు తిరిగి అధికారాన్ని అందిస్తున్నారన్నారు. సీఎం జగన్ అయిదేళ్ళ ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేసారన్నారు. అందుకే జనం ఆయనకు అండగా ఉన్నారన్నారు. ఆయన కుడా పనితీరు నచ్చితేనే ఓటు వేయమని అడిగారన్నారు. ఆయన ఎక్కడా ఏ విషయంలో రాజీ పడలేదన్నారు. కచ్చితంగా సీఎం జగన్ ఈ నెల 9న రెండవ సారి ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ప్రజలు కులాలు, మతాలు రెచ్చగొట్టినా తమకు అండగా నిలిచారన్నారు. చంద్రబాబు ఆరు పాయింట్లు అంటూ మేనిఫెస్టోలో ప్రకటించినా, అవన్నీ వదిలేసి చివరికి ల్యాండ్ టైటిల్ యాక్ట్ అంటూ, జగన్ అధికారంలోకి వస్తే మీ భూములు తీసుకుంటాడంటూ విష్ప్రచారాన్ని చేసి భంగపడ్డారన్నారు. ల్యాండ్ టైటిలింగ్‌కు ఆ పార్టీ నేత పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో జై కొట్టారన్నారు. భూములు రిజిస్ట్రేషన్లు జరగని పరిస్థితి ఉంటే నందమూరు బాలకృష్ణ, పవన్ కల్యాణ్ భూములు కొన్నారన్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి!

## పంచనామాకోసం పూడ్చిన శవం వెలికితీత

**వరదయ్యపాలెం(నారాయణవనం), జూన్ 1 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా సత్యవేదు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం గోపాలపురం కాలనీకి చెందిన సుమయా(20) అనుమానస్పదంగా మృతి చెందింది. ఆమె మృతదేహానికి దహనక్రియలు చేసినప్పటికి బంధువుల అనుమానంతో పూడ్చి శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం చేశారు. సత్యవేదు సిఐ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్మశాన వాటికలోనే పూడ్చిన మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా చేశారు. ఈ సందర్భంగా సిఐ మీడియాతో మాట్లాడుతూ సుమయా మృతిపై అనుమానం రావడంతోనే శవపంచనామా చేసినట్టు చెప్పారు. శవ పంచనామాలో నిజం బయట పడుతుందన్నారు. ఆమె భర్త ఫాసిల్‌ను అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే ఆమెకు రెండు సంవత్సరాల కుమారై, మరో చిన్నారి ఉన్నారు. సుమయా మృతిపై గ్రామస్తులు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. శవ పంచనామాలో వచ్చే రిపోర్టు మేరకు స్పందిస్తామని సిఐ తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి భక్త జనులు

## సెలవులతో ఆలయం కిట కిట



స్వామి దర్శనం కోసం నిరీక్షిస్తున్న జనం

**శ్రీకాళహస్తి,జూన్ 1 ప్రభాతవార్త** వేసవి సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడుతుంది. సాధారణంగానే శని, ఆది, సోమవారాల్లో ఆలయంలో రద్దీ అధికంగా ఉంటుంది. ఇక వేసవి సెలవులు కావటంతో మండుటెండలను సైతం లెక్క చేయక భక్తులు సునామిలా కదలి వచ్చారు. శనివారం ఒక్కసారిగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ ఎస్వి నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సుదర్శనం కోసం సిబ్బంది పరుగులు తీయించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఈ నేపధ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న 'దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# సైనిక్ స్కూలు ప్రవేశ పరీక్షలో ఆలిండియా ర్యాంక్ సాధించిన అనుమంచిపల్లి విద్యార్థి కార్తికేయ రోహన్



**జగ్గయ్యపేట, జూన్ 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని అనుమంచి పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి, బాలమేధావి ఆర్ కార్తికేయ రోహన్ (11) 6వ తరగతిలో ప్రవేశం కోసం జనవరి 28న నిర్వహించిన అఖిల భారత సైనిక్ స్కూలు ప్రవేశ పరీక్షల్లో 300ల మార్కులకు గాను 265 మార్కులు సాధించి ప్రతిష్టాత్మకమైన విజయనగరం జిల్లాలోని కోరుకొండ సైనిక్ స్కూల్లో సీటు సంపాదించాడు. బాలుడి తలిదండ్రులు గాయత్రి-అనిల్ బ్యాంక్ ఉద్యోగులు. 12న స్కూలులో విద్యార్థి చేరనున్నట్లు వారు తెలిపారు.

# జయంతిపురం గ్రామంలో తెలంగాణ మద్యం సీసాలు పట్టివేత

**జగ్గయ్యపేట, జూన్ 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురం గ్రామంలో 1572 తెలంగాణా మద్యం సీసాలు సెబ్ యంత్రాంగం సీజ్‌చేసింది. శనివారం తెల్లవారుఝామున గం.3ల సమయంలో తెలంగాణాలోని మేళ్ళచెరువు గ్రామం నుండి నందిగామ మండలం పెద్దవరం గ్రామానికి మహీంద్ర రెనాల్ట్ వ్యాన్‌లో తరలి స్తున్న 303 లీటర్ల తెలంగాణా మద్యం సీసాలను జగ్గయ్యపేట సెబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ మణికంఠరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పట్టు కున్నారు. ఈనెల 4వ తేదీన ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ప్రభుత్వం మద్యం దుకాణాలకు సెలవు ప్రకటించటంతో లాభాలు గడించాలని పెద్ద ఎత్తున మద్యం సీసాలను తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని మణికంఠరెడ్డి తెలిపారు. నిందితులు పెద్దవరం గ్రామానికి చెందిన సింగంశెట్టి శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశామని, చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన దూలం నరేంద్రరెడ్డి ఎలియాస్ గోపిరెడ్డి పరారీలో ఉన్నాడని అన్నారు.




వ్యాన్‌లో తరలిస్తున్న మద్యాన్ని సీజ్‌చేసిన సెబ్ సిబ్బంది

# 'అగ్నిబాణ్' విజయంతో స్టార్టప్‌లకు ఇస్రో సహకారం

## ఇప్పటికే విఎస్ఎస్‌సి కేంద్రంగా పలు పరిశోధనలు

## త్వరలోనే శ్రీహరికోట నుంచి వివిధ కంపెనీల స్టార్టప్ రాకెట్ల ప్రయోగాలు




స్టార్టప్‌ల కోసం రూపొందించిన ఫ్లైట్ టెర్మినేషన్ సిస్టం

**శ్రీహరికోట (తడ), జూన్ 1 ప్రభాతవార్త:** ఇటీవల అగ్నిబాణ్ ప్రయోగం విజయవంతం కావడంతో భారత అంతరిక్ష రిశోధన సంస్థ మరిన్ని ప్రైవేట్ స్టార్టప్‌లకు సంపూర్ణ సహకారం అందిస్తోంది. అగ్నికుల్ కాస్మోస్ వారి అగ్నిబాణ్ రాకెట్‌కు ముందే స్కైరూట్ వారి విక్రమ్-ఎస్ రాకెట్‌ను కూడా ఇస్రో సహకారంతో ప్రయోగించారు. మరిన్ని స్టార్టప్‌లు ముందుకు రావడంతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ లోఎర్త్ ఆర్బిటల్ ప్రయోగాలకు ఊతమిస్తోంది. భూమికి దగ్గర ఎత్తులో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం కోసం ప్రైవేటు స్టార్టప్‌ల మినీ రాకెట్ల అవసరాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇస్టాక్, ఇస్రో సంయుక్తంగా టెలిమెట్రి అండ్ ట్రాకింగ్ సిస్టంలో కొన్ని పరిశోధనలు చేశారు. త్రివేండ్రంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో 15 నిమిషాల పాటు అగ్నిలెట్ సెమీ క్రయోజనిక్ ఇంజన్‌కు సంబంధించిన హాట్ టెస్ట్ నిర్వహించారు. విఎస్ఎస్‌సి కేంద్రంగా ఫ్లైట్ టెర్మినేషన్ సిస్టం అభివృద్ధిపరిచే క్రమంలో మరికొన్ని పరిశోధనలు చేశారు. ఇస్రో వారు శ్రీహరికోటలో ప్రైవేటు స్టార్టప్‌కు ఏకంగా రాకెట్ ప్రయోగ వేదిక నిర్మించుకోవడం కోసం మిషన్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన కారణంగా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు మరిన్ని జరుగుతాయని, రాకెట్లు ఎక్కువ సంఖ్యలో నింగికి ఎగురుతాయని పలువురు ఆశిస్తున్నారు.

# నవగ్రహాలను మించిన శక్తిమంతుడు గురువు

## ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ

### హనుమంతుని అనుగ్రహంతో సాధించలేనిది లేదు

### కన్నుల పండువగా శ్రీహనుమజ్జయంతి ఉత్సవం



హనుమజ్జయంతి వేడుకలో ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి దంపతులు, ఆనంద శంకర, వెంకట హర్షిత

**జగ్గయ్యపేట, జూన్ 1, ప్రభాతవార్త :** భారతీయతకు నిలువెత్తు నిదర్శనం భక్తి అవుతుందని, నవగ్రహాల ప్రభావాన్ని మించిన శక్తివంతుడే గురువని, హనుమంతుని ఆరాధన ద్వారా సాధించలేనిది లేదని ప్రముఖ తాత్వికులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత గెంటేల వెంకటరమణ ప్రవచించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలోని శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో శనివారం శ్రీహనుమజ్జయం తోత్సవం శోభాయమానం అయ్యింది. వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతుల పర్యవేక్షణలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీహనుమజ్జయంతోత్సవం కన్నుల పండువగా జరిగింది. శాస్త్రోక్తంగా నిర్వర్తించిన శ్రీసీతారామ పట్టాభిషేక మహోత్సవాన్ని వేలాదిగా పాల్గొన్న భక్తులు తిలకించారు. శ్రీగురుధామ్‌లోని కైలాసగిరిపై ఏర్పాటుచేసిన వేదికపై వేద పండితులు పరివేష్టితులై హనుమత్ సహస్రనామార్చన, మహాపూర్ణాహుతి, మహదాశీర్వాదం, ఋత్విక్ సన్మానం కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటరమణ అనుగ్రహభాషణచేస్తూ భగవంతుని దర్శనం కావాలని ప్రతిఒక్క భక్తుడు కోరుకుంటారని, అందుకు దైవం మానవరూపంలో వచ్చి కోరిక తీరుస్తారన్నారు. అయితే భగవంతుడిని గుర్తించే శక్తి సంపాదించుకోవాలని, భగవంతుడు గురువుగా వచ్చి హితబోధ చేస్తారన్నారు.

# గోదావరి డెల్టాకు సాగునీరు విడుదల!



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 1, ప్రభాతవార్త :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల డెల్టాల భూముల ఖరీఫ్ సాగుకు శనివారం నీరు విడుదల చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి మాతకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత గోదావరి డెల్టాకు సాగునీరు విడుదల చేశారు. ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీరు ఆర్. సతీష్‌కుమార్, ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖరీఫ్-2024 వరి సాగుకు తూర్పు, మధ్యమ, పశ్చిమ డెల్టాల మూడు ప్రధాన పంట కాలువలకు సాగునీరు విడుదల చేశారు. తూర్పు డెల్టా కాల్వ ద్వారా సామర్లకోట కెనాల్‌కు అక్కడ నుండి మండపేట ప్రధాన కాల్వకు నీళ్ల విడుదల చేస్తారు. రైతులు సకాలంలో నాట్లు వేసుకుని, ముంపు బారిన పడకుండా పంటలు చేతికి అందేలా చూసుకునేందుకు ఖరీఫ్ సాగుకు సాగునీరు ముందుగానే విడుదల చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు అన్నీ అందుబాటులో ఉంచారు. మండపేట నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు వ్యవసాయ పనులకు సంసిద్ధ మౌతున్నారు. వాతావరణం అనుకూలించి నైరుతి రుతుపవనాలు వస్తే నాట్లు వేయనున్నారు. ఆకుమడులు ఇప్పటికే కొన్ని చోట్ల సిద్ధం చేశారు. రైతులకు అవసరమైన సూచనలు వ్యవసాయశాఖ అధికారులు చేస్తున్నారు.

# ఇంద్రకీలాద్రిలో ఘనంగా హనుమత్‌జయంతి



**ఇంద్రకీలాద్రి, జూన్ 1, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయానికి అనుబంధంగా కొనసాగుతున్న శ్రీమద్విరాట్ కోదండ రామాంజనేయ స్వామివార్ల దేవస్థానంలో శనివారం హనుమత్‌జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ స్వామివార్కి 1100 మామిడి పండ్లతో చూత ఫల సహస్ర నామార్చన, మన్యుసూక్తాది హోమాలు నిర్వహించి అనంతరం హనుమత్‌జయంతి వేడుకలకు పూర్ణాహుతి జరిపి స్వస్తి పలికారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. అలాగే శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలోని క్షేత్రపాలక హనుమ ఆలయంలో హనుమత్‌జయంతిని నిర్వహించారు. పూజలనంతరం పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కొలనుకొండలోని దుర్గమ్మ ఆలయానికి దత్తత దేవాలయమైన రామాలయంలో హనుమజయంతి ఉత్సవాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఇక పూర్ణానందంపేట ఏలూరు లాకూలు వద్ద వేంచేసియున్న శ్రీ కోదండ రామస్వామి ఆంజనేయ స్వామివార్ల దేవస్తానంలో వేడుకగా హనుమజ్జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అర్చకస్వాములు గోపీకృష్ణమాచార్యులు, నారాయణ, బాబు లు శ్రీ స్వామివార్లకు అభిషేకం, తమలపాకు పూజలు నిర్వహించిన అనంతరం వడమాలలు, తమలపాకు దండలు, దివ్య పుష్పాలంకరణ గావించారు. పూజలు నిర్వహిస్తున్న సమయంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తజనం హనుమాన్‌చాలీసా పఠిస్తూ శ్రీ స్వామివారి వైభవాన్ని చాటారు. పూజల అనంతరం భక్తులకు తీర్ధప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు వేముల హజరత్తయ్య గుప్తా, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

**- 3న హుండీల లెక్కింపు:** దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను ఈనెల 3న నిర్వహిస్తున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**- అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మను ఆరాధిస్తూ జరిగే ధర్మపథంలో భాగంగా శనివారం దుర్గమ్మ ఆలయంలో వరంగల్‌కు చెందిన నాట్యాచారిణి సిరిమల్ల చంద్రస్మిత నేతృత్వంలో శిష్యబృందం గణనాయకాయ, కులుకగనడవరే, దేవిస్తుతి, కృష్ణశబ్దం, ఒకపరి ఒకపరి వయ్యారమే, కామాక్షి స్తుతి, అఖిలాండేశ్వరి వంటి కీర్తనలకనుగుణంగా నృత్యాభినయం అందించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

# అధికారం అడ్డుపెట్టుకుని పేదల భూములు కొట్టేసేందుకు కుట్ర

## - కీలకపాత్రధారిగా 'పెద్ద' సారే - మీడియా సమావేశంలో టిడిపి నేత వర్ల రామయ్య



**అమరావతి, జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దాదాపుగా రూ. 2వేల కోట్లు విలువ చేసే పేదల భూములను పెద్దసారుగా చెప్పబడుతున్న సిఎస్, ఆయన కుమారుడు, వారి బినామీలు కొట్టేసేందుకు యత్నిస్తున్నారని, దాన్ని ప్రశ్నించిన జనసేన నేత మూర్తి యాదవ్‌ను బెదిరిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు.. భూ దందా ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్‌రెడ్డి సిఎస్‌గా కొనసాగితే, 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేదని అన్నారు. భూ దందాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఎస్‌పై రాష్ట్రగవర్నర్ వెంటనే విచారణకు ఆదేశించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ సిఎస్ పదవి నుంచి జవహర్‌రెడ్డిని తప్పించాలని, భూ దందాపై వెంటనే సుమోటో కేసు నమోదు చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. శనివారం ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

**విశాఖలో భూదందాపై ప్రశ్నల వర్షం... త్రిలోక్ అనే వ్యక్తి ఎవరు?** ఈ త్రిలోక్ అనే వ్యక్తి ఎవరు? విశాఖ కలెక్టర్ మల్లికార్జున, విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిలకు ఇతను ఎలా తెలుసు? అని వర్ల రామయ్య ప్రశ్నించారు. తెలిస్తే ఎలా తెలుసో చెప్పాలన్నారు. తెలిస్తే ఎవరు పరిచయం చేశారు? పెద్దసారేనా, వారి తనయుడా? పేదల భూములను కొట్టేయటానికి పంపారా? పేదల భూములను అప్పనంగా అతి తక్కువ ధరకే ఎలా కొట్టేశారు అని అన్నారు. అక్రమంగా పేదల భూములను ఎలా రిజిస్ట్రేషనప్ చేయించుకున్న తీరే వీర భూదందాకు ఉదాహరణ అని అన్నారు.

**సిఎస్‌పై గవర్నర్ విచారణ జరపాలి:** అధికారులపై ఆరోపణలు వస్తే పాలనా యంత్రాంగం , ఎసిబి ఊరుకుంటుందా? అని నిలదీశారు. వెంటనే విచారణకు ఆదేశించి నిర్దోషిత్వాన్ని నిరూపించుకోమని చెబుతారని, ఇపుడు చేతులు అన్ని సిఎస్‌వైపు చూపిస్తున్నాయని అన్నారు. వెంటనే గవర్నర్ సిఎస్‌పై విచారణకు ఆదేశించాలని కోరారు. సిఎస్ పదవి నుంచి జవహర్‌రెడ్డిని పక్కనపెట్టాలన్నారు. భూదందాపై ఎసిబి చీఫ్ వెంటనే సుమోటో కేసు నమోదు చేయాలన్నారు. ఏసిబిలో నిజాయితీగల అధికారికి ఆ కేసును అప్పగించాలన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఎస్ అధికారంలో ఉంటే ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేదని, కౌంటింగ్‌కు సంబంధించిన ఏ ఒక్క ప్రకటన సిఎస్ చేయటానికి వీలులేకుండా చూడాలన్నారు. వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుని, సిఎస్‌ను పదవి నుంచి తొలగించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేలా చూడాలన్నారు. విశాఖ భూదందాపై సిబిఐతో విచారణ చేపట్టాలి: 8 పట్టాలు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బిసీల భూముల దగ్గరకు వెళ్లి సిఎస్ చూసి వస్తారని, తర్వాత త్రిలోక్ ముఠా గద్దలాగా అక్కడ వాలి పేదలను భ్రమ పెట్టి భూములను కొట్టేస్తున్నారని అన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని కోరాల్సిన అధికారి ఇలా చేయటం సరైనదేనా? అని అన్నారు.

# అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో విజయం మాదే: సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అసెంబ్లీ, ఎంపీ ఫలితాలు ఒకే విధంగా ఉంటాయని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఏపీలో తిరిగి సీఎం జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్న తమ నమ్మకాన్ని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్స్ అన్ని తమ పార్టీ విజయాన్ని ఖాయం చేసాయన్నారు. కొన్ని చిన్నచితక సంస్థలు కూటమికి అనుకూల రీతిలో ఇచ్చాయన్నారు. అత్యధిక సంస్థలు తమకు అనుకూలరీతిలో ఇచ్చాయన్నారు. మహిళల్లో 90శాతం వరకు తమ పార్టీకి ఓటు వేసారన్నారు. సంక్షేమ పథకాల లబ్దిదారులు 80శాతం వరకు వేసారన్నారు. ఇది గ్రాస్‌రూట్ స్థాయి నుంచి తాము చేసిన అంతర్గత సర్వేలో స్పష్టమైందన్నారు. సీఎం జగన్ అన్ని అంశాలను క్రోడీకరించిన తరువాతనే తాము ఎన్ని స్థానాలు గెలుస్తామో పోలింగ్ అనంతరం వెల్లడించారన్నారు. తమ పార్టీ ప్రచారం పాజిటీవ్‌గా జరిగిందన్నారు. సీఎం జగన్ నేను మీకు మంచి చేసాననుకుంటే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్ధించారన్నారు. ఆయన మంచి చేసారు కాబట్టే ప్రజలు అండగా నిలిచారన్నారు. సీఎం జగన్ ఎన్నికల ప్రచారాన్ని హుందాగా నిర్వహించారన్నారు. రాజకీయ ప్రత్యర్దులపై చేసిన విమర్శల్లోను ఆయన పరిధి దాటలేదన్నారు. అందుకు భిన్నంగా పవన్ కల్యాణ్, చంద్రబాబు వ్యవహరించారన్నారు. ప్రజాబలం, మన స్థయిర్యం సీఎం జగన్‌కు అండగా నిలిచాయన్నారు. ఆయన భారతంలో అర్జునుడి మాదిరిగా విజయం సాధిస్తారన్నారు. కొన్ని జాతీయ సంస్థల్లో అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఘనవిజయాన్ని చూపిస్తూ ఎంపీ స్థానాలకు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని అంచనా వేసాయన్నారు. ఎంపీ స్థానాలు తాము గెలుస్తామన్నారు. కూటమికి అనుకూల రీతిలో అంచనాలు చెప్పిన సర్వే సంస్థలు కేవలం కొన్ని మీడియాలపై ఆధారపడ్డాయన్నారు.

# తెలంగాణలో రాయితీ లేని సన్నాలు.. నిలిచిన రూ.1,000 సబ్సిడీ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణలో సన్నరకం వరి ధాన్యం కొనుగోళ్లలో రూ.500ల చొప్పున బోనస్ ఇస్తామని రాష్ట్ర సర్కార్ ప్రకటించడంతో రైతాంగం రకం సాగుపై దృష్టి సారించింది. అయితే సన్న రకాల వరి సాగు భారంగా పరిణమించడంతో పాటు, ఇదే సమయంలో దొడ్డు రకాలకు పెట్టుబడి తక్కువ కావడాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. మరోపక్క రాష్ట్రంలో సన్న రకం వరి వంగడాల సాగుకు వ్యవసాయ శాఖ ఎటువంటి ప్రోత్సాహాన్ని ఇవ్వడం లేదు. సన్న రకాలకు విత్తన రాయితీని వర్తింప చేయక పోవడం, అధిక ధరలకు ప్రైవేటు సంస్థలు అమ్మడం, చీడ పీడలు, తెగుళ్ల అధికంగా వ్యాపించడం వంటి వాటితో రైతులు సన్నాల పట్ల అంతగా ఆసక్తి కనపరచడం లేదు.

దీనికి తగినట్లుగా గత రెండేళ్ల క్రితం సన్నరకం వరి ధాన్యాం కొనుగోలు చేయడంలో పౌరసరఫరాలు, మార్కెటింగ్ అధికారులు ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ల తాగించడంతో విసుగెత్తిన రైతులు సన్నాలు సాగు చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో రైతులు దొడ్డు రకం వరినే సాగు అధికంగా సాగు చేస్తున్నారు.

2-6P7exHMNWJQE.qxd:2-6P7exHMNWJQE.qxd 01/01/01 7:15 AM Page 1



# ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణానికి కాంగ్రెస్ కట్టుబాటు

## పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ




**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని గత పదేళ్లుగా కొనసాగిన గడీల పాలనను బద్ధలు కొట్టి ప్రజలు స్వేచ్ఛను, స్వాతంత్ర్యాలను పొందారని తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏఐసిసి కార్యదర్శి దీపాదాస్ మున్షీ అన్నారు. శనివారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవ శకటాన్ని లాంఛనంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్‌లో కలిసి దీపాదాస్ మున్షీ ప్రారంభించారు. తెలంగాణలో గత పదేళ్లు అభివృద్ధి లేకుండా కుంటుపడిందని ఆవేదన చెందారు. తెలంగాణలో ప్రజాపాలనతో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ప్రజల వద్దకు తీసుకొస్తామని తెలిపారు. గత పదేళ్లుగా రాష్ట్ర వనరులు కొంతమందికి మాత్రమే దక్కాయని ఇక ప్రజలందరికి సమన్యాయం చేయడానికి సమగ్ర కులగణన చేసి వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి బాటలు వేయాలని సోనియాగంధీ, రాహుల్‌గాంధీ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రజల పట్ల సోనియాగాంధీకి ఉన్న మమకారం వల్లే తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పాటైందని తెలిపారు. తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమైంది ఆమె సంకల్పం వల్లే అని అన్నారు.

**గాంధీభవన్‌లో ఉదయం జాతీయజెండా ఆవిష్కరణ**

గాంధీభవన్‌లో ఉదయం 8:30 జాతీయజెండాను ఆదివారం ఎగురవేస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సీనియర్ నాయకులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, పెద్దఎత్తున హాజరుకావాలని అన్నారు. గాంధీభవన్‌లో తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు.

# ఫోన్ ట్యాపింగ్ రాష్ట్రానికే మచ్చ

## అవినీతికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లెం వేయాలి

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**


మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ తెలంగాణ రాష్ట్రానికి మచ్చ లాంటిదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాడ మాట్లాడుతూ రాష్ట్రంలో గత పదేళ్ళ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగాయని జరిగిన అన్యాయాలకు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లెం వేయడంతోపాటు రాష్ట్ర ప్రజల ఉద్యమ ఆకాంక్ష లను నెరవేర్చాలన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు సంపాదించిందని ఆరోపించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తరహాలో ప్రజా దర్బార్ నిర్వహించి, ఉద్యమ నినాదాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న టెట్-2024 పరీక్షలు

## మొదటిసారి ఆన్‌లైన్‌లో నిర్వహించిన విద్యాశాఖ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలు నేటి(ఆదివారం)తో ముగియనున్నారు. ఈ నెల 20 నుంచి టెట్- 2024 పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. 20 నుంచి 24 వరకు పేపర్-2 పరీక్షలు జరగగా.. రాష్ట్రంలో మే 27న నల్గొండ- వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో 25, 26, 27 తేదిల్లో టెట్ పరీక్షలకు విశ్రాంతినిచ్చారు. 28 నుంచి తిరిగి టెట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.. మే 29తో పేపర్-2 పరీక్షలు ముగిశాయి. మే 30 (గురువారం) నుంచి పేపర్-1 పరీక్షలు ప్రారంభమయ్యాయి. నేటి(ఆదివారం)తో పేపర్-1 పరీక్షలు ముగియనున్నాయి. రాష్ట్రంలో 10 రోజులపాటు టెట్-2024 పరీక్ష లను నిర్వహించారు. మొదటిసారి టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్‌పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. టెట్-2024కి 2,86,386 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# సోనియా చలవతోనే తెలంగాణ ఆవిర్భావం

## హాజరుకాకపోయినా ఆమె ఆశీస్సులు ఉంటాయి

**మాజీ ఎంపి, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** సోనియా గాంధీ చలువతోనే తెలంగాణ స్వప్నం సాకరమైందని పార్లమెంట్‌లో ఆంధ్ర ఎంపిపిలు అడ్డుపడినా గట్టిగా తెలంగాణ ఎంపిలు కొట్లాడినారని మాజీ ఎంపి పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు.

శనివారం గాంధీభవన్‌లో మీడియా సమావేశం మాట్లాడుతూ 1969లో తెలంగాణ ఉద్యమం ఖమ్మంలో పవార్ ప్లాంట్‌లో ప్రారంభమైందని ఆయన తెలిపారు. లేక్‌వ్యూ గెస్ట్‌హౌజ్‌లో సోనియాగాంధీకి 42 మంది ఎమ్మెల్యేల సంతకాలతో వినతి పత్రం అందజేసి ఆంధ్రపెద్దతనంలో ఉండలేం అని చెప్పారు. ఆరు గ్యారెంటీలను సోనియాగాంధీ ప్రకటించినతప్పక అమలు చేస్తుందని ఆయన తెలిపారు. సోనియాగాంధీ అనారోగ్య కారణాలతో హారుకాకపోయినా ఆమె ఆశీస్సులు తెలంగాణపై ఉంటాయని అన్నారు. తెలంగాణ సంస్కృతిక సంప్రదాయాలు కళారూపాలు వంటకాలు ఉత్సవాలలో పెట్టాలని ఆయన సూచించారు.

# రాచరిక ఆనవాళ్లున్న జిల్లాల పేర్లను మార్చండి

## కొన్ని పట్టణాలవి కూడా మార్చాలి

**బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**


శనివారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ లోగోలో రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని, లోగోను మారిస్తే కొన్ని పట్టణాల పేర్లు కూడా మార్చాలని బిజెపి శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణాలు, జిల్లాల్లో పేర్లలో కూడా రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని వాటిని మార్చాలన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదిలాబాద్- ఎదులాపురంగా, నిజామబాద్- ఇందూర్‌గా, జహీరాబాద్-పెద్దెక్కిలిగా, కరీంనగర్- ఎలగందలగా, సికిందరా బాద్- లష్కర్/ ఉల్వులుగా, మహబూబ్‌నగర్- పాలమూరుగా, మహబూబా బాద్-మానుకోటగా పేర్లు ఇంకా స్థానికులు వాడుతున్నారన్నారు. వాటిని కాంగ్రెస్ సర్కార్ అధికారికంగా పునరుద్ధరణ చేయాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక పునరు జ్జీవవానికి బాటలు వేయాలన్నారు. ఇక రాచరికపు గుర్తులను రాష్ట్ర చిహ్నంలోనే కాకుండా అసలు రాచరికపు ఆనవాళ్లను ప్రత్యేకించి తెలంగాణ హిందువుల రక్త మాంసాలతో, ఆడబిడ్డల మానాభిమానాలతో ఆటలాడుకుని క్రూరంగా హింసించి, నిరంకుశ పాలన సాగించిన ముస్లిం పాలకుల గుర్తులన, ఆనవాళ్లను తెలంగాణ నుంచి లేకుండా చేయాలనేది బిజెపి డిమాండ్ అన్నారు. మరి ముస్లిం ఓట్ల కోసం పాకులాడే రేవంత్‌రెడికి ముస్లిం పాలకుల గుర్తు అయినా చార్మినార్‌ను తొలగించే దమ్ము, ధైర్యం ఉందా అంటూ ప్రశ్నించారు.

నిజంగా రాచరికపు గుర్తులను తొలగించాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి ఉంటే తెలంగాణ నుంచి దుగ్రక్రమణ దారులైన ముస్లిం పాలకుల ఆనవాళ్లు లేకుండా చేయాలని, ప్రజల ఆదరణ పొందిన కాకతీయుల వంటి హిందూ పాలకుల గుర్తులను తొలగించడం సరికాదన్నారు. ఇక ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన మహేశ్వర్‌రెడ్డి, ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లతో అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ, యువకులను ఉద్యమ అమరవీరుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు వారి తల్లికిగానీ, తండ్రికిగానీ, భార్యకుగానీ ప్రతినెల రూ.25వేలు గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీలను అమలు చేయాలన్నారు.

ఇక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోనియాగాంధీని ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన బిజెపి నేతలను విస్మరించడం సరికాదన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణకు సోనియాగాంధీని బలి దేవతగా మారారని ఆరోపించిన ఆనాటి టిడిపి నేత, నేటి ముఖ్యమంత్రి ఇప్పుడు బలిదేవతకు భక్తుడిగా మారాడని ఎద్దేవా చేశారు. బిజెపి పాత్రను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విస్మరించిన, తెలంగాణ ప్రజలకు తెలుసు బిజెపి నేతలు ఎంత మంది సహకరించారో అన్నారు. దివంగత నేత సుష్మాస్వరాజ్‌ను తెలంగాణ చిన్నమ్మగా తెలంగాణ ప్రజలు కొనియాడారు అన్నారు.

# రేపు పాలిసెట్-2024 ఫలితాలు

## విడుదల చేయనున్న విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 పరీక్ష ఫలితాలను రేపు(సోమవారం) విడుదల చేయనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు మాసబ్ ట్యాంక్‌లోని ఎస్వీ భవన్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయను న్నారు. పాలీసెట్-2024 మే 24న ప్రశాంతంగా జరిగింది. పరీక్షకి 89.23 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షకి 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 51,618 మంది ఉన్నారు.

**20 నుంచి కౌన్సెలింగ్**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలిసెట్)-2024 కౌన్సెలింగ్‌ను జూన్ 20 నుంచి ప్రారంభించనున్నారు. జూన్ 22 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనుండగా.. అదే రోజు నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 20 నుంచి విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు జూన్ 30 నుంచి జులై 4 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.

# రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా ఉండాలి

**రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి**

**ములుగు, జూన్ 1, ప్రభాతవార్త:** వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండడంతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆనందంగా ఉండాలని శ్రీ అభయాంజనేయస్వామిని కోరినట్లు రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి తెలిపారు. ములుగు మండలం మామిడ్యాల గ్రామ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలు, హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆలయ ప్రధాన అర్చకులు తీగుల్ల బాలకృష్ణశర్మ ఆధ్వర్యంలో వేదపండితులచే రేణుకాచౌదరి ఆమె భర్త శ్రీధర్‌చౌదరి, కూతురు, అల్లుడు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆంజనేయ స్వామికి పంచామృ తాలతో అభిషేకం, చందనం సమ ర్పించి హోమం, పూర్ణాహుతి చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాటా డుతూ తన వ్యవసాయ క్షేత్రంలో హనుమాన్ దేవాలయం నిర్మించే అవకాశం తమకు కలగడం, ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున ప్రత్యేక పూజలు నిర్వహిం చడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొనగా వారికి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి

# రేపు లాసెట్, పిజి లాసెట్-2024 పరీక్షలు

## 50,684 మంది దరఖాస్తు

**ఎపి, తెలంగాణలో పరీక్షా కేంద్రాలు**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్- 2024తో పాటు పీజీ లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీలాసెట్-2024కి సంబంధించిన పరీక్షలు రేపు(సోమవారం) నిర్వహించనున్నట్టు లాసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను ఇప్పటికే విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. మొత్తం 50,684 దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. లాసెట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 28న జారీ చేయగా.. మార్చి 1 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుం రూ. 2000తో ఈ మే నెల 23 వరకు స్వీకరించారు. లాసెట్-2024 పరీక్షకి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడంతో.. ఈసారి రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. విద్యార్థుల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో రేపు(జూన్3న) రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మరో సెషన్‌ను మధ్యాహ్నం 12,30 గంటల 2 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం 36,079 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 68 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నారు. తెలంగాణలో 64 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. ఏపీలో 4 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించ నున్నారు. పీజీలాసెట్‌తోపాటు.. 5 సంవత్స రాల లాకోర్సులో ప్రవేశాల కోసం పరీక్షను మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షను నిర్వహించ నున్నారు. 5 సంవత్సరాల లా కోర్సుకి 10,197 మంది దరఖాస్తు చేసుకోగా.. పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం 4408 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షలను 50 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. తెలంగాణలో 46 కేంద్రాలుండగా.. ఏపీలో 4 కేంద్రాలున్నాయి.

# మూసివేసిన పాఠశాలల్ని తెరిచి టీచర్లను నియమించాలి

## సిఎంకు టిఆర్‌టిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూసిన ప్రతిపాఠశాల తెరవాలని, ప్రతి గ్రామపంచాయతీ, తండాలో ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలన్న ప్రభుత్వ ఉద్దేశం నెరవేరాలంటే .. బడిబాట ప్రారంభించేకంటే ముందే ఆయా పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయున్ని లేదంటే.. విద్యా వాలంటీర్‌ను అయినా నియమించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్(టీఆర్‌టీఎఫ్) ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి పాఠశాలలోనూ.. పాఠశాల ప్రారంభానికి ముందే స్కావెంజర్‌ను నియమించాలని కోరారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ 50 శాతం నిధులను జూన్ మాసంలోనే పాఠశాలలకి కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చేయాలి

## ప్రొ. గాలి వినోద్‌కుమార్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా కొనసాగిస్తూనే దేశానికి రెండో రాజధానిగా చేయాలని సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటి కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని చెప్పారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి హైదరాబాద్ నగరాన్ని రెండో రాజధానిగా చేస్తే లక్షలాది ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వస్తాయని, ప్రపంచంలో గొప్ప నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. విభజన హామీలను పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విస్మరించిందన్నారు.

# గ్రూప్-1 పరీక్షలు నెల రోజులు వాయిదా వేయాలి

## లేదంటే నిరుద్యోగుల్లో తిరుగుబాటు: ఎంపి ఆర్.కృష్ణయ్య


నిరుద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలను నాలుగు వారాలపాటు వాయిదా వేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, జి.అనంతయ్య, నిరుద్యోగ అభ్యర్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ 13 యేళ్ల తరువాత గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని, నిరుద్యోగ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధం కావడానికి సమయం సరిపోదన్నారు. 9న హెచ్‌ఎ ఎల్, ఐబి పరీక్షలు కూడా ఉన్నందున పరీక్షలు నెల రోజులు వాయిదా వేయాలని కోరుతున్నారని, లేదని ప్రభుత్వం బలవంతంగా పరీక్షలు నిర్వహించాలని ప్రయ త్నిస్తే నిరుద్యోగులలో తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని ఆయన హెచ్చరించారు. సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆమరణ నిరాహారదీక్ష చేపడతానని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జి.అనంతయ్య, నాయకుడు శివకుమార్, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కాలేజీలకు ఇంటర్‌బోర్డు రెడ్‌కార్పెట్

## గుర్తింపులేని కాలేజీలపై చర్యలేవి? : ఎఐవైఎఫ్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గుర్తింపులేని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది. గుర్తింపులేకుండా కొనసాగిస్తున్న కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ కొండాపూర్‌లోని ఒక గుర్తింపులేని కాలేజీ ముందు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లాఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధరేంద్ర నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం డీఐఈవోకి వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. గుర్తింపులేని కార్పొరేట్ కాలేజీలపై ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపులేని కాలేజీలను సీజ్ చేయకుండా కేవలం నోటీసులు జారీ చేసి ఇంటర్ బోర్డు అధికారులు చేతులు దులుపు కుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణ పునర్నిర్మాణానికి మనమంతా కృషి చేయాలి

## ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం

**రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు**


ప్రొఫెసర్ హరగోపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (అత్తాపూర్) జూన్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ పునర్నిర్మాణానికి మనమందరం కృషి చేయాలని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యా లయం విశ్రాంత అధ్యాపకుడు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు పిలుపుని చ్చారు. పిజెటిఎస్ఎయు తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సం ఘం(టిఎఎస్ఎ) బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ వ్యవ సాయ కళాశాల ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

గత దశాబ్దం విషాదంగా మిగిలిపోయిందన్నారు. ప్రభుత్వాలు నిరంతరం ప్రజలతో చర్చలు సాగిస్తుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల్లో అధికశాతం సన్న, చిన్నకారు రైతులేనని వారి అభ్యున్నతిలో వ్యవసాయ విశ్వవిద్యాల యానిది కీలకపాత్రని ఆయన పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. వ్యవసాయ పరంగా తెలంగాణ అభివృద్ధి జరగడానికి అవకాశాలు ఎన్నో ఉన్నా గత ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయలేదని అన్నారు.

పిజెటిఎస్ ఎయు రిజిస్ట్రార్ డాక్టర్, రఘురామిరెడ్డి మాట్లా డుతూ.. తెలంగాణ పునర్నిర్మాణానికి మన అందరం మన బాధ్యతలను నిర్వర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని పురోగతి దిశగా నడిపించనప్పుడే అమరవీరుల త్యాగాలకి అసలైన ఫలితం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులను ఉద్యమ కాలంలో చురుకుగా పనిచేసిన పూర్వ అధ్యాపకులను, పాత్రికేయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధనేతన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదు జిల్లాల నిరుద్యోగులే వారి టార్గెట్

## ఉద్యోగాల పేరిట నమ్మించి రూ. 6 కోట్లతో పరారైన దంపతులు


పరారీలో ఉన్న షెకావత్ సంతోష్

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** ఐదు జిల్లాల నిరుద్యోగులనే టార్గెట్‌గా చేసుకుని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని వారిని నమ్మించి దంపతులు పరారైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా పిట్లం మండలానికి చెందిన షెకావత్ సంతోష్, సుగుణ భార్యభర్తలు. బతుకుదెరువు కోసం వలసవచ్చి కొంపల్లి మున్సిపల్ జయభేరిపార్క్ బాలాజీ అపార్ట్‌మెంట్ లో మూడేళ్లగా నివాసం ఉంటున్నారు. పేట్ బషీరాబాద్‌లో రాధ చికెన్ సెంటర్‌ను ప్రారంభించి బల్కంపేటకు చెందిన ప్రవీణ్ ద్వారా అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ తీసుకున్నాడు. ఇండియన్ ఎయిర ఫోర్స్ అకాడమీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నానని పరిచయం పెంచుకున్నాడు. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించాడు. ప్రవీణ్ బంధువు నవీన్‌గౌడ్‌ను నమ్మించి నిరుద్యోగులకు ఫేక్ హాల్‌టికెట్స్‌తో ఎయిర్ ఫోర్స్ అకాడమీ సమీపంలో కారులో పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణ పొందినట్లుగా సర్టిఫికెట్స్‌ని ఇచ్చాడు. ఇలా ఒక్కొక్కరి నుంచి ఆరు లక్షల నుండి పది లక్షల చొప్పున మొత్తం 54 మంది వద్ద తీసుకున్నాడు. ఇదంతా నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్, సిద్దిపేట జిల్లాల పరిధిలోని నిరుద్యో గులను నమ్మించి రూ.4 నుండి 6 కోట్లతో ఉడాయించాడు. ఫేక్ కాల్‌లెటర్స్, సర్టిఫికెట్‌తో బేగంపేటలోని ఎయిర్ ఫోర్స్ అకాడమీకి చేరుకోగా స్పందిం చిన అధికారులు షెకావత్ సంతోష్ గుట్టురట్టు చేశారు. తాము మోస పోయామని గ్రహించిన కొందరు నిరుద్యోగులు శనివారం సంతోష్ ఇంటికి వెళ్లి చూడగా తాళం వేసి ఉంది. ఓ పది మంది నిరుద్యోగుల పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

2-6pg10.qxd:2-6pg10.qxd 01/01/01 6:50 AM Page 1



# వరల్డ్ కప్‌లో యువ ఆటగాళ్ల హవా



**న్యూఢిల్లీ:** ఐసిసి టి-20 వరల్డ్ కప్-2024 మరికొద్ది గంటల్లో ప్రారంభమవుతోంది. ఈ టోర్నీలో యంగ్ ప్లేయర్ల హవా కనిపించనుంది. ఈ ప్రపంచ కప్‌లో పాల్గొనే ఆయా దేశాల్లోని పలువురు యువ ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి ఉండనుంది. ఈ విధంగానే ఇప్పటి వరకూ జరిగిన టి20 వరల్డ్ కప్ 8 ఎడిషన్లలో పలువురు యువ ప్లేయర్లు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. అటువంటి వారిలో ఇప్పటి స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, బాబర్ అజామ్, కర్లోస్ బ్రాత్ వంటి వారు ఉన్నారు. ఇలా ప్రతీ ఎడిషన్లలో ఆయా దేశాల జట్ల నుండి పాల్గొనే యంగ్ ఆటగాళ్లు ప్రపంచానికి పరిచయం కావడంతో ఇప్పుడు అందరి చూపు వారిపైనే ఉంది. అటువంటి వారిలో టీమిండియాకు చెందిన యశస్వీ జైస్వాల్ ఒకడు. ఈ 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ తన కెరీర్‌లో తొలి టి20 ప్రపంచ కప్ కోసం భారత్ జట్టు తరపున ఆడనున్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేసే అవకాశం దాదాపు జైస్వాల్‌కే దక్కే అవకాశం ఉంది. గత ఏడాది ఐపిఎల్‌లో రాణించిన జైశ్వాల్‌కు టీమిండియా తరపున అరంగేట్రం చేసే ఛాన్స్ వచ్చింది. దీంతో అంతర్జాతీయ టి20ల్లో 16 ఇన్నింగ్స్‌లో 502 పరుగులు చేశాడు.

కాగా ఐపిఎల్-2024లోనూ 435 పరుగులతో అదరగొట్టిన ఈ యువ ప్లేయర్ ప్రపంచ కప్‌లోనూ రాణిస్తే భారత్‌కు మంచి ఆరంభాలు దక్కుతాని క్రీడాభిమానుల అభిప్రాయం. ఇక 25 ఏండ్ల ఇంగ్లండ్ ఆల్ రౌండర్ విల్ జాక్స్ ఒక్కసారి క్రీజులో కుదురు కుంటే విధ్వంసం సృష్టించగలడు. ఇటీవల ముగిసిన ఐపిఎల్ 2024లో గుజరాత్‌తో మ్యాచ్‌లో సాధించిన సెంచరీయే అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు ప్రాతినిధ్యం వహించిన జాక్స్ ఈ మ్యాచ్‌లో 50 నుండి 100 పరుగుల మార్క్ అందుకోవడానికి కేవలం 10 బంతులు మాత్రమే తీసుకున్నాడు. దీంతో ఒక్కసారిగా జాక్స్ పైనే అందరి దృష్టి పడింది. ఈ వరల్డ్ కప్‌లోనూ ఇంగ్లండ్ ఈ యంగ్ ఆల్ రౌండర్

## ఈ ప్లేయర్లపైనే స్పెషల్ ఫోకస్

మీదే ఆశలు పెట్టుకుంది. అలాగే మరో దక్షిణాఫ్రికా యంగ్ ప్లేయర్ స్టబ్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో పెద్దగా ఇంపాక్ట్ చూపలేదు. అయితే తాజాగా ముగిసిన ఐపిఎల్‌లో మాత్రం స్టబ్స్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు మిడిలార్డర్‌లో బలంగా నిలిచాడు. 13 ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేసి తన సత్తా ఏంటో చూపించాడు. దీంతో దక్షిణాఫ్రికా ఈ యువ ప్లేయర్‌ను ప్రపంచ కప్‌కు ఎంపికచేసింది. ఇక ఐపిఎల్ ఫామ్ కొనసాగిస్త సఫారీలకు ఛేజింగ్‌లో కీలక ప్లేయర్‌గా మారే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా యూత్ ప్లేయర్ గ్రీన్ ఇప్పటి వరకూ అంతర్జాతీయంగా టి20లో పెద్దగా రాణించ లేదు. కానీ ఐపిఎల్-2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడిన గ్రీన్ 255 పరుగులు చేసి అందరి దృష్టి ఆకర్షించాడు. దూకుడైన బ్యాటింగ్‌తో పాటు, బౌలింగ్ చేయగల సత్తా, నైపుణ్యం ఉండటం గ్రీన్‌కు కలిసొచ్చే అంశం. ఈ కారణంగానే గ్రీన్ ఆస్ట్రేలియా జట్టుకు ప్రపంచ కప్ టోర్నీకి ఎంపికయ్యాడు. ఒక వేళ తుది జట్టులోస్థానం దక్కితే పవర్ ప్లేలో గ్రీన్ ఇంపాక్ట్ చూపించే ఛాన్స్ ఉంది.



# దక్షిణాఫ్రికాతో టీమిండియా ఢీ

## సిరీస్ మ్యాచ్‌లకై భారత్ మహిళా జట్టు ఎంపిక

### ఈ నెల 16 నుండి జులై 9 వరకూ బెంగళూరు, చెన్నైలో మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో ఆల్ ఫార్మాట్ సిరీస్ మ్యాచ్‌ల కోసం భారత్ మహిళా జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఎంపిక చేసింది. ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభమై జూలై 9వ తేదీతో ముగియనున్నాయి. వన్ డే మూడు సిరీస్‌లు జూన్ 16, 19, 23 తేదీల్లో బెంగుళూరులోను, 28న చెన్నైలో ఒకే టెస్ట్ మ్యాచ్, జూలై 5, 7, 9 తేదీల్లో టీ 20 మూడు సిరీస్‌ల మ్యాచ్‌లు చెన్నైలో జరగనున్నాయి. ఈ మేరకు జట్టు వివరాలను ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ మూడు ఫార్మాట్లలో టీమ్ ఇండియాకు నాయకత్వం వహిస్తుంది. స్మృతి మంధాన డిప్యూటీగా ఉంటుంది. జెమియా రోడ్రిగ్స్, ఫాస్ట్ బౌలర్ పూజా వస్త్రాకర్ టీమ్ ఇండియా మూడు స్క్వాడ్‌లలో భాగంగా ఉన్నారు. అయితే వీరిద్దరి ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ దక్షిణాఫ్రికా పర్యటన మూడు మ్యాచ్‌ల వన్ డే ఇంటర్నేషనల్ సిరీస్‌తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత రెండు జట్ల మధ్య ఒక టెస్ట్ మ్యాచ్ కూడా జరుగుతుంది. వన్డే సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లు 2022-2025 ఐసిసి మహిళల ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఉన్నాయి. ఆతిథ్య భారత్‌తో పాటు, ఛాంపియన్‌షిప్‌లోని టాప్ 5 జట్లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మహిళా క్రికెట్ ప్రపంచ కప్-2025కు నేరుగా అర్హత సాధిస్తాయి. ఈ పర్యటన మూడు మ్యాచ్‌ల టి 20తో సిరీస్‌తో ముగుస్తుంది. వన్డే సిరీస్‌కు ముందు జూన్ 13న బెంగుళూరులో బోర్డ్ ప్రెసిడెంట్స్ ఎలెవన్‌తో విజిటింగ్ టీమ్ వార్మప్ మ్యాచ్ ఆడనుంది. బెంగుళూరు వేదికగా వన్డే సిరీస్ జరగనుంది. అదే సమయంలో చెన్నైలో ఏకైక టెస్టు, టీ 20 సిరీస్‌లు జరగనున్నాయి.

**మూడు వన్డేల సిరీస్ జట్టు:** భారత్ మహిళా జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలి వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (కీపర్), ఉమా ఛెత్రి (కీపర్), దయాళన్ హేమలత, రాధా యాదవ్, ఆశా శోభన, శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతిరెడ్డి, ప్రియా పునియా.

**ఏకైక టెస్ట్ జట్టు:** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైఎస్ కెప్టెన్), షఫాలీ వర్మ, శుభా సతీష్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, ఉమా ఛెత్రి (కీపర్లు), దీప్తీ శర్మ, స్నేహ్ రాణా, సైకా ఇసాక్, రాజేశ్వరి గైక్వాడ్, పూజా వస్త్రాకర్, అరుంధతిరెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, మేఘనా సింగ్; ప్రియా పునియా.

**మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జట్టు:** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దయాళన్ హేమలత, ఉమాఛెత్రి, రిచాఘోషక్ష, జెమీయారోడ్రిగ్స్, సజ్నాసజీవన్, దీప్తిశర్మ, శ్రేయాంక పాటిల్, రాధాయాదవ్, అమంజోత్, ఆశాశోభన, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతిరెడ్డి.

# ఒలింపిక్స్‌కు భారత్ బాక్సర్ నిశాంత్



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక విశ్వ క్రీడలకు భారత బాక్సర్ నిశాంత్ దేవ్ అర్హత సంపాదించాడు. ఈ మెగా ఈవెంట్‌కు ఆఖరి అర్హత టోర్నీ అయిన వరల్డ్ ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో నిశాంత్ పురుషుల 71 కేజీల విభాగంలో సెమీ ఫైనల్స్ చేరడ ద్వారా బెర్త్ దక్కించుకున్నాడు.

బ్యాంకాక్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో అతను 5-0తో మాల్డోవాకు చెందిన వాసిల్ సెంటరీపై ఏకపక్ష విజయం సాధించాడు. కాగా మహిళల 60 కేజీల క్వార్టర్స్‌లో అంకుశిత 2-3తో స్వీడన్‌కు చెందిన అగ్నెస్ చేతిలోను, స్లోవేకియాకు చెందిన జెస్సికా చేతిలో 4-1తో అరుంధతి ఓడి ఒలింపిక్స్‌కు దూరమయ్యారు. అలాగే 57 కేజీల క్వార్టర్స్‌లో సచిన్ సివాచ్ 4-1తో ఫ్రాన్స్‌కు చెందిన శామ్యూల్ కిస్తోహారీపై గెలిచి సెమీస్ చేరాడు. ఈ వెయిట్ కేటగిరిలో మూడు బెర్త్‌లు మాత్రమే ఉండటంతో సచిన్ ఫైనల్ చేరాలి. లేదంటే బాక్స్ ఆఫ్ బౌట్‌లో గెలిస్తే పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తాడు. పురుషుల 92 కేజీల విభాగం ప్రి కార్వర్టర్ ఫైనల్లో భారత్ బాక్సర్ సంజీత్ 0-5తో అజర్‌బైజాన్‌కు చెందిన అల్ఫోన్సో చేతిలో పరాజయం చెందాడు.

# వరల్డ్ సెమీస్‌లో భారత్ మహిళా జోడి ఓటమి



**న్యూఢిల్లీ:** సంచలన పర్వానికి బ్రేక్ పడింది. ప్రతిష్టాత్మక సింగపూర్ వరల్డ్ ఓపెన్ బ్యాట్‌మెంటన్‌లో సంచలనాలు సృష్టించి సెమీస్‌కు వచ్చిన భారత్ మహిళా జోడీకి చుక్కెదురైంది. సింగపూర్ ఓపెన్ మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ ప్రస్థానం ముగిసింది. సంచలన విజయాలతో దూసుకెళుతున్న ఈ భారత్ ద్వయానికి సెమీ ఫైనల్లో ఎదురుదెబ్బ తగిలింది. ఫైనల్ బెర్తు కోసం శనివారం సింగపూర్‌లో జరిగిన పోరులో త్రిసా, గాయత్రీ జంట అనూహ్యంగా ఓటమి పాలైంది. ఆద్యాంతం హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో జపాన్ జోకీ నమి మత్సుయమ, చిహరు షిదా ధాటికి భారత్ జోడీ నిలువ లేకపోయింది. తొలి సెట్‌లో త్రిసా, గాయత్రిలు గట్టిగానే ప్రతిఘటించినా రెండో సెట్‌లో తేలిపోయారు. దాంతో 21-25, 11-21తో మ్యాచ్ చేజారిపోయింది. ఫలితంగా బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్‌లో తొలి టైటిల్ గెలవాలనుకున్న త్రిసా, గాయత్రీల కల చెదిరింది.

# నార్వే చెస్‌లో వైశాలి విజయం



**న్యూఢిల్లీ:** నార్వే చెస్ మహిళల విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ వైశాలి తన జోరు కొనసాగిస్తోంది. నాలుగో రౌండ్ గేమ్‌లో వైశాలి 54ఎత్తుల్లో స్వీడన్‌కు చెందిన పియా క్రామ్లింగ్‌పై గెలుపు సాధించింది. ఆరుగురు గ్రాండ్ మాస్టర్ల మధ్య డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్దతిలో జరుగుతున్న ఈ టోర్నీలో నాలుగో రౌండ్‌తర్వాత వైశాలి 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక భారత్ నవంబర్ వన్ కోనేరు హంపి 55 ఎత్తుల్లో ఉక్రెయిన్‌కు చెందిన అనా ముజిచుక్ చేతిలో ఓడిపోయింది. ఇదే టోర్నీ పురుషులవిభాగంలో వైశాలి తమ్ముడు, యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద నాలుగోరౌండ్‌లో 65ఎత్తుల్లో అమెరికాకుచెందిన షికారు నకమురచేతిలో పరాజయం చెందాడు.

# ‘ఆటో’ సేల్స్‌లో టాటా హైస్పీడ్ గేర్!


**ముంబై,జూన్ 1:** ఆటోమొబైల్ అమ్మకాల్లో టాటామోటార్స్ ఈ సారి తన అమ్మకాలను పెంచుకోగలిగింది. టాటా దేశీయ అమ్మకాలు రెండుశాతం పెరిగి 75,173యూనిట్లకు పెరిగాయి. మొత్తం ఎగుమతులు, దేశీయంగా చూస్తే 76,766యూనిట్లు అమ్మకాలుజరిపింది. కమర్షియల్ వాహనాలు 29,691 యూనిట్లు విక్రయిస్తే దేశీయంగా కమర్షియల్ వాహనాలు 28,476 యూనిట్లకు పెరిగాయి. ప్యాసింజర్ వాహనాలు 47,075కిచేరితే దేశీయంగా ప్యాసింజర్ వాహనాలు 46,697కి చేరుకున్నాయి. కియా మోటార్స్ అమ్మకాలు 3.9శాతం పెరిగాయి. స్థానిక విక్రయాలు 3.9శాతంపెరిగి 19,500 యూనిట్లుగా ఉన్నాయి. ఎగుమతులు 2304 యూనిట్లు జరిగాయి. మేనెలలో మొత్తం కియా కెపాసిటీ 21,804గా ఉంది. ఇక మారుతి సుజుకి విక్రయాలను ఎగుమతులు ప్రభావితం చేసాయి. మొత్తం 1.74 లక్షలయూనిట్లు అమ్మకాలు జరిగాయి. దేశీయంగా 1.57 లక్షల యూనిట్లు కాగా ఎగుమతులు 34 శాతం తగ్గాయి. 17,367 యూనిట్లు ఎగుమతి చేసింది.



ఇక టివిఎస్‌మోటార్ పరంగా చూస్తే 12శాతం పెరిగి 3,69,914 యూనిట్లు జరిగాయి. టూవీలర్ విక్రయాలు 13శాతం పెరిగి 3,59,590 యూనిట్లకు చేరాయి. ఎగుమతులు కూడా 88,450 యూనిట్లకు చేరాయి. త్రీవీలర్ అమ్మకాలు 89.75శాతం క్షీణించాయి. 10,342 యూనిట్లు మాత్రమే విక్రయించింది. ఇక హుండై మోటార్స్ స్థానికంగా 49,151 యూనిట్లు విక్రయిస్తే ఎగుమతులు 14,400 యూనిట్ల వరకూ జరిగాయి. ఇక మహీంద్ర వాహనాలు 71,682 యూనిట్లు జరిగి 17శాతం వృద్ధిని నమోదుచేసింది. టయోటా కిర్లోస్కర్ ఇండియా 24శాతం పెరిగి 25,273 యూనిట్లు జరిగినట్లు ప్రకటించింది. అలాగే ఎస్కార్ట్స్ క్యాబా విక్రయాలు ట్రాక్టర్ల పరంగా చూస్తే 6.1శాతం క్షీణించాయి. 8612 యూనిట్లు మాత్రమే జరిగాయి. మొత్తం అమ్మకాలు 8612వరకూ జరిగినట్లు తేలింది. ఎగుమతులు కూడా 17.9 శాతం క్షీణించాయి.

# ఎఫ్‌డిలకు ఇదే రైట్ టైం..

**ముంబై, జూన్ 1:** ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకునే వారికి ఇదే రైట్ టైం. సాధారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు వచ్చే సరికి అన్ని చోట్ల ఒకే రకమైన వడ్డీ రేటు ఉండదు. బ్యాంకులను బట్టి, కాల వ్యవధులను బట్టి మారుతుంటుంది. ఒకవేళ ఆర్‌బిఐ ఈ యేడాదిలోనే రెపోరేటును తగ్గిస్తే, బ్యాంకులు కూడా వెంటనే తమ బ్యాంకుల్లో టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేట్లనుతగ్గిస్తాయి. ప్రస్తుతం ఎఫ్‌డిలపై బ్యాంకులు అధిక వడ్డీరేట్లను అందిస్తున్న నేపథ్యంలో దానిని సద్వినియోగం చేసుకోవడం మంచిది. మీరు ఒకవేళ ఇప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకున్నా, ముందు అన్ని బ్యాంకుల్లో వడ్డీరేట్లను సరిచూసుకోవాల్సి ఉంటుంది. మీరు డిపాజిట్ చేయాలను కుంటున్న మొత్తం, కాల వ్యవధి ఆధారంగా బ్యాంకును ఎంచుకోవాలి. మీరు ఒక సంవత్సరానికి ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టాలనే ప్లాన్ చేస్తున్నట్లయితే ఈ వార్త ఉపకరిస్తుంది. దీనిలో ఒక యేడాది కాలానికి అధిక వడ్డీని అందించే టాప్ బ్యాంకులను పరిశీలిద్దాం. దేశంలోని అతిపెద్ద బ్యాంకు అయిన ఎస్‌బిఐలో సాధారణ పౌరులకు ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సంవత్సరానికి 6.8శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.3శాతం వడ్డీరేటు అందిస్తోంది. ఇవి మే 15, 2024 నుంచి అమల్లోకి వచ్చాయి. అతిపెద్ద ప్రైవేట్ రుణదాత అయిన హెచ్‌డిఎఫ్‌సి సాధారణ పౌరులకు తన ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వార్షిక వడ్డీ రేటును 6.6శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.1శాతం వడ్డీరేటును అందిస్తోంది. ఈ యేడాది ఫిబ్రవరి 9 నుంచి అమల్లోకి వచ్చాయి. ఐసిఐసిఐ బ్యాంకు ఈ ప్రైవేట్ బ్యాంకు ఒకసంవత్సరం ఎఫ్‌డిపై 6.7శాతం, సీనియర్ సిటిజన్లకు 7.2శాతం అందిస్తోంది.కోటక్ మహీంద్రా బ్యాంకు ఈబ్యాంకు సాధారణ పౌరులకు ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 7.1 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.6శాతం అందిస్తోంది. తాజా ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు ఫిబ్రవరి 27, 2024 నుంచి అమల్లోకి వచ్చాయి. బ్యాంకు ఆఫ్ బరోడా ఈ రుణదాత సాధారణ పౌరులకు ఒక సంవత్సర కాలవ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.85శాతం, సీనియన్ సిటిజన్‌లకు 7.35 శాతం వడ్డీరేటు అందిస్తోంది.



# స్టాక్ సూచీలపై ఎన్నికల ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పండుగ ముగితంపు దశకు వచ్చేసింది. శనివారంతో చివరి దశ పోలింగ్ పూర్తయింది. ఆరు వారాల పాటు సాగిన జాతీయ ఎన్నికల కౌంటింగ్ జూన్ 4న జరగనుంది. ఫలితాలపై ప్రజలతో పాటు ప్రధానంగా స్టాక్ మార్కెట్లు అత్యంత ఆసక్తిగా చూస్తున్నాయి. ఇప్పటికే ముగిసిన పోలింగ్ దశలతో ఇన్వెస్టర్లు, రాజకీయ విశ్లేషకులు ఫలితాలపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ఓటింగ్ శాతం జరగడం ముఖ్యంగా ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపికి సవాలుగా మారాయి. గత 2019 ఎన్నికల్లో మొత్తం 543 స్థానాలకు గానూ బిజెపి, దాని మిత్రపక్షాలు 352 సీట్లను దక్కించుకున్నాయి. బిజెపి ఒంటరిగానే 303సీట్లను సాధించింది. అయితే 2019 కంటే బలమైన మెజారిటీని బిజెపి గెలవగలిగితే మౌలిక సదుపాయాలపై ఖర్చు కొనసాగడం, తయారీ రంగానికి ప్రోత్సాహకం వంటి వృద్ధి ఆధారిత ఆర్థిక విధానాల అంచనాలతో ఈక్విటీ మార్కెట్లు ర్యాలీ కానున్నాయని మార్కెట్లు నిపుణులు వెల్లడించారు. బిజెపి గెలిస్తే సెన్సెక్స్, నిఫ్టీ 4-5 శాతం మేర ర్యాలీ చేస్తాయని, ఫారెక్స్ కన్సల్టెన్సీ అసెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఐఎఫ్‌ఎ గ్లోబల్ ఫౌండర్ వెల్లడించింది. ప్రధాని మోడీని మార్కెట్ సానుకూలంగా చూస్తోంది. తద్వారా రాజకీయ స్థిరత్వం కొనసాగుతుందని, విధానపరమైన నిర్ణయాలు కొనసాగుతాయని సీనియర్ ఇన్వెస్టర్ ఒకరు వెల్లడించారు. అంచనాలను కాదని, ప్రస్తుతం ఉన్న ప్రచారానికి భిన్నంగా ఎన్డీఎ ఓటమి పాలై కాంగ్రెస్ నేతృత్వం లోని ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ఫలితాలు వస్తే మార్కెట్లలో అమ్మకాలకు అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్లు ఇప్పటి వరకు ప్రస్తుత ప్రభుత్వ కొనసాగింపునే ఆశిస్తున్నాయి. కాబట్టి మరో పార్టీ గెలిస్తే ప్రతికూలతను ఎదుర్కొనవచ్చని కూడా తెలిపారు.



# వాణిజ్యం

# దిగివచ్చిన ఎటిఎఫ్ ధర

**ముంబై, జూన్ 1:** జూన్ నెలలో చాలా రకాల వస్తువుల ధరలు తగ్గాయి. అన్నింటిలో మొదటిది ఎల్‌పిజి సిలిండర్ల ధర తగ్గడం, రెండోది విమాన ఇంధనంధర కూడా తగ్గడం. ప్రభుత్వ చమురు, గ్యాస్ కంపెనీలు ఇచ్చిన సమాచారం ప్రకారం, జూన్ 1 నుంచి విమాన ఇంధనం అంటే ఎటిఎఫ్ ధరలు కిలోలీటర్‌కు 6,673.87 రూపాయలు తగ్గాయి. ఇండియన్ ఆయిల్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం జూన్ నుంచి ఢిల్లీలో ఎటిఎఫ్ కిలోలీటర్‌కు 94,969.01 రూపాయలకు చౌకగా మారింది. అంతకుముందు మే 1న కిలోలీటర్‌కు రూ.749.25 చొప్పున ఎటిఎఫ్ రేట్లు పెంచారు. ఆ తర్వాత ఢిల్లీలోని ఎటిఎఫ్ ధర కిలోలీటర్‌కు రూ.1,01,642.88కి పెరిగింది. తాజా మార్పు తర్వాత ముంబైలో ఎటిఎఫ్ ఇప్పుడు కిలోలీటర్‌కు రూ.88,834.27కు చేరింది. నాలుగు మెట్రో నగరాలు పరిశీలిస్తే, ప్రస్తుతం ముంబైలో మాత్రమే విమాన ఇంధనం చౌకగా అందుబాటులో ఉంది. అదేవిధంగా కోల్‌కతాలో ఎటిఎఫ్ ధరలు కిలోలీటర్‌కు రూ,1,03,715కి తగ్గాయి. చెన్నైలో కిలోలీటర్‌కు 98,557.14రూపాయలుగాఉంది. ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు ప్రతి నెల ప్రారంభంలో విమాన ఇంధన ధరలను సమీక్షిస్తాయి. కంపెనీలు మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రకారం విమాన ఇంధనం అంటే ఎటిఎఫ్ ధరను తగ్గించాలని లేదా పెంచాలని నిర్ణయించుకుంటాయి. అంతకుముందు గత నెల ఒకటో తేదీన, ఎటిఎఫ్ ధరలో స్వల్ప పెరుగుదల కనిపించింది. విమానయాన సంస్థల అతిపెద్ద వ్యయం ఇంధనంపైనే. ఎటిఎఫ్ రేట్ల మార్పుల ప్రత్యక్ష ప్రభావం విమానయాన ఛార్జీలపై కనిపిస్తుంది.



# తగ్గిన ఎల్‌పిజి సిలిండర్ ధర..

**న్యూఢిల్లీ, జూన్ 1:** లోక్‌సభ ఎన్నికల చివరి దశకు ముందు ఎల్‌పిజి విని యోగదారులకు పెద్ద ఊరట లభించింది. ఎల్‌పిజి సిలిండర్ల ధరలను ప్రభుత్వ చమురు, గ్యాస్ మార్కెటింగ్ కంపెనీలు వరుసగా మూడో సారి తగ్గించాయి. ఈవిధం గా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఎల్‌పిజి సిలిండర్ల ధర మూడురెట్లు తగ్గింది. ప్రభుత్వ చమురు కంపెనీలు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, శనివారం నుంచి దేశంలోని వివిధ నగరాల్లో ఎల్‌పిజి సిలిండర్ల ధర సుమారు రూ.70 తగ్గింది. అయితే ఈ తగ్గింపు ప్రయోజనం 19 కిలోల వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్లకు మాత్రమే, గృహావసరాలకు వినియోగించే ఎల్‌పిజి సిలిండర్ల ధరల్లో ఈ సారి కూడా ఎలాంటి మార్పు లేదు. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.69.50 తగ్గి రూ.1676కి చేరుకుంది. అంతకు ముందు ఏప్రిల్ నెలలో ధర రూ.19 తగ్గి రూ.1,745.50 కి వచ్చింది. కోల్‌కతాలో కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్లు రూ.1,787గాఉంది. ముంబై ప్రజలు ఇప్పుడు ఈ పెద్ద సిలిండర్ కోసం రూ.1,629 చెల్లించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు చివరిదశలో ఉన్న తరుణంలో 19కిలోల వాణిజ్య సిలిండర్ల ధరలో ఈ తగ్గించారు. మే1నుంచి వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధర రూ.19 తగ్గింది. ఏప్రిల్‌కుముందు వరుసగా మూడు నెలల పాటు వాణిజ్య సిలిండర్ల ధరలు పెరిగాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళా దినోత్సవం సందర్భంగా గృహవినియోగ ఎల్‌పిజి సిలిండర్ల ధరలను రూ.100 తగ్గిస్తున్నట్లు మార్చిలో ప్రకటించారు. 2025 మార్చి 31 వరకు పిఎం ఉజ్వల పథకం లబ్ధిదారులకు రూ.300 సిబ్సిడీని అంద చేస్తున్నట్లు మంత్రివర్గం ప్రకటించింది. అప్పటి నుంచి 14 కిలోల సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పులేదు. అంటే దాదాపు 3 నెలలుగా గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదు.



# 55% పెరిగిన అదానీ లాభాలు..

**ముంబై, జూన్ 1:** మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ 55శాతం లాభాలను నమోదుచేసింది. 2023-24లో అదానీ గ్రూప్ తన లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువను హిండెన్‌బర్గ్ దెబ్బ తీసింది. ఆ తర్వాత మళ్లీ పుంజుకుంది. ఎక్స్ఛేంజ్ డేటా, విశ్లేషకుల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రూప్ లిస్టెడ్ కంపెనీల నికర లాభం రూ.19,833 కోట్ల నుంచి రూ.30,767 కోట్లకు చేరుకుంది. లాభవృద్ధికి 5 సంవత్సరాల కార్గ 54శాతంగా ఉంది. ఎబిటా ఆదాయంలో 6శాతం పడిపోయినప్పటికీ 40శాతం పెరిగి రూ.66,244 కోట్లకు చేరుకుంది. ‘మొత్తం గ్రూప్ ఎబిటా 2024లో సంవత్సరానికి 40శాతం పెరిగింది. గ్రూప్ కంపెనీలలో ప్రమోటర్లు పెరిగిన వాటా, గ్రూప్ ఎంక్యాప్ పుంజుకుందని ఒక నోట్‌లో తెలిపారు. ‘గ్రూప్ తిరిగి విస్తరణలో ఉంది. వచ్చే దశాబ్దంలో యుఎస్‌డి 90 బిలియన్ల కాపెక్స్‌ను దృష్టిలో ఉంచుకుంది’ అని బ్రోకరేజ్ తెలిపింది. గ్రూప్ స్థాయిలో నికర రుణం 2024లో రూ.2.2 లక్షల కోట్లకు వ్యతిరేకంగా రూ.2.3 లక్షల కోట్ల వద్ద స్థిరంగా ఉంది. 2024లో అదానీ పోర్ట్స్, అదానీ పవర్ నికర రుణంలో పడిపోయాయి. కంపెనీలు చేపట్టిన కొత్త కాపెక్స్ ప్రాజెక్ట్‌ల నేపథ్యంలో అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ గ్రీన్‌లకు పరపతి పెరిగింది. అదానీ పోర్ట్స్ గోపాల్‌పూర్ ఓడరేవును స్వాధీనం చేసుకుంది. అదానీపవర్ 1.6 జిడబ్ల్యూ గొద్ద పవర్ ప్లాంట్‌ను ప్రారంభించింది. అదానీ గ్రూప్ 2.8జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14